ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM, SRIKAKULAM
6-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 247, పేజీలు : 12 వెల : 6.50


**మణిపూర్‌లో మళ్లీ హింస: ఇళ్లు దగ్ధం చేసిన దుండగులు** 9లో

**సిక్కింలో తగ్గని వరదలు: 100మందికి పైగా అదృశ్యం**

## సాహిత్య నోబెల్ విజేత
### నార్వే రచయిత జాన్ ఫోస్సే



**స్టాక్‌హోం, అక్టోబరు 5:** ప్రపంచంలోనే ప్రతిష్ఠాత్మంగా భావించే నోబెల్ పురస్కారాల ప్రకటన కొనసాగుతోంది. తాజాగా సాహిత్యం కేటగిరిలో 2023 సంవత్సరానికి నోబెల్ బహుమతిని గురువారం ప్రకటించారు. నార్వేకు చెందిన రచయిత జాన్ ఫోస్సేను ఈ యేడాది సాహిత్య నోబెల్ అవార్డు వరించింది. ఇప్పటికే రసాయన శాస్త్రం, భౌతిక, వైద్య రంగాల్లో నోబెల్ అవార్డులను ప్రకటించారు. తాజాగా సాహిత్యంలో నోబెల్ ప్రకటించారు. శాంతి కేటగిరిలో నోబెల్ ప్రకటించాల్సి ఉంది. రచయిత జాన్ ఫోస్సే రాసిన వినూత్ననాటకాలు, గద్యాలు మాటల్లో చెప్పలేని ఎన్నో అంశాలకు గళంగా మారాయని స్వీడిష్ అకాడమీ తెలిపింది. జాన్ ఒలావ్ ≫2

# పెండింగ్ నిధులివ్వండి

**కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సిఎం జగన్**

**సంక్షేమ కార్యక్రమాలకు సహకరించాలని వినతి**

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి విభజన చట్టాన్ని అనుసరించి ఇంకా పెండింగ్‌లో ఉన్న నిధులు మంజూరు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం జగన్ విజ్ఞప్తి చేసారు.గురువారం ఢిల్లీలో రెండు రోజుల పర్యటన నిమిత్తం సీఎం జగన్ తాడేపల్లి నుంచి ఉదయం 10గంటలకు బయలు దేరి,10.30గంటలకు విజయవాడ(గన్నవరం) విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ నుంచి మధ్యాహ్నానికి ఢిల్లీ చేరుకున్న సీఎం జగన్‌కు పార్టీ ఎంపీలు,ఇతర నాయకుల నుంచి ఘనస్వాగతం లభించింది.అక్కడ నుంచి ఆయన జనపథ్‌లోని తన నివాసగృహానికి చేరుకున్నారు. నిర్దేశిత షెడ్యూల్‌ను అనుసరించి ఆయన సాయంత్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలుసుకోవాల్సిం ది.రేపు వామపక్ష ఉగ్రవాదానికి వ్యతిరేకంగా హోంశాఖ నిర్వహించే ముఖ్యమంత్రుల సదస్సులో ఆయన పాల్గొంటారు.ముందుగా నిర్ణయించినట్లే తన ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం జగన్ ఈ రోజు సాయంత్రం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను




గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు జ్ఞాపికను అందచేస్తున్న సిఎం జగన్

కలుసుకున్నారు.ఆమెతో సుమారు గంటపాటు పలు అంశాలు చర్చించారు. రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు కేటాయించాలని కోరారు.కీలకంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. ప్రాజెక్టు ఇప్పటికి రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి నిధులు సుమారు రూ.రెండువేల కోట్లు రీఎంబర్స్‌మెంట్ ఇవ్వాలని సీఎం జగన్ ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేసారు.రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని,ఇందుకు కేంద్రం నుంచి నిధులను ఇచ్చి సహకరించాలని కోరారు. తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు సంబం ధించి నిధులను సద్వినియోగం చేస్తుందన్నారు.రాష్ట్రం ఈ విద్యా సంవత్సరం నుంచి అయిదు వైద్య కళాశాలల్లో తరగతులు ప్రారంభించామని తెలిపారు. ఈ విషయంలో కేంద్రం నుంచి అవసరమైన నిధుల విషయంలో సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.మరో మూడు వైద్యకళాశాలల నిర్మాణం పూర్తయినందున వాటిలో తరగతుల ప్రారంభానికి సహకరించాలని కోరారు. వచ్చే విద్యాసంవత్సరంలో ఇవి అందు ≫2

## చంద్రబాబు రిమాండ్ 19 దాకా పొడిగింపు

### బెయిలు పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నిందితునిగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రిమాండ్‌ను మరో రెండు వారాలపాటు విజయవాడ ఏసీబీ కోర్టు గురువారం పొడిగించింది. ఈ కేసులో చంద్రబాబు ఇప్పటికే 20రోజులపైగా రిమాండ్‌లో ఉంటున్నారు. వాస్తవానికి విజయవాడ ఏసీబీ కోర్టు పూర్వపు ఉత్తర్వులను అనుసరించి ఆయన బెయిల్ గడువు నేడు ముగియవలసి ఉంది.ఈ క్రమంలో చంద్రబాబు రిమాండ్‌ను పొడిగించాలని ఏసీబీ కోర్టులో సీఐడీ మెమో దాఖలు చేసింది.దీనిని పరగణనలోకి తీసుకున్న ఏసీబీ కోర్టు జ్యూడిషియల్ కస్టడీని ఈ నెల 19కి వరకు పొడిగించింది.రిమాండ్ పొడిగింపుకు ముందు చంద్రబాబును రాజమండ్రి జైలు అధికారులు వర్చువల్‌గా ఏసీబీ కోర్టు న్యాయవాది ఎదుట ప్రవేశపెట్టారు.ఆయనకు రిమాండ్‌లో లభిస్తున్న ఇతరంశాలపై న్యాయవాది వివరంగా అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.తనకు జైలులో సదుపాయాలు సక్రమంగానే ఉన్నాయని,ఈ కేసులో తాను నిర్దోషినని,రాజకీయ కక్షలతో ఇరికించారని బాబు న్యాయమూర్తికి మరో పర్యాయంతో తెలిపినట్లు సమాచారం.కేసులో అభియోగాల విచారణ క్రమంలోనే ఆయనను రిమాండ్‌లో ఉంచినట్లు, బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరుగుతున్నట్లు న్యాయమూర్తి ఆయనకు వివరించినట్లు సమాచారం. ఈ పరిణామాలకు ముందు చంద్రబాబు బెయిల్ పిటిషన్,సీఐడీ కస్టడీకి అనుమతి పిటిషన్లపై ఏసీబి కోర్టులో వాదోపవాదాలు జరిగాయి.చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయ వాది ప్రమోద్‌కుమార్ దూబే ≫2






ఫైబర్‌నెట్ కేసు: బాబు ముందస్తు

## బెయిల్‌పై తీర్పు రిజర్వ్

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఫైబర్‌నెట్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. గురువారం చంద్రబాబుకు బెయిల్ మంజూరు అంశంపై వాద,ప్రతివాదనలు జరిగాయి. చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు సిద్దార్ధ లూథ్రా, సిద్దార్ధ అగర్వాల్ హైకోర్టులో వాదనలు వినిపించారు.రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ శ్రీరామ్ వాదనల వినిపించారు..ప్రభుత్వ విధాన నిర్ణయాలకు బాబును బాధ్యుడిని చేయడం సరికాదని చంద్రబాబు తరపు న్యాయవాదులు వాదించారు. రాజకీయ కక్షతో మాత్రమే కేసు నమోదు చేసారని కోర్టుకు వివరించారు.రెండేళ్ళ కితం కేసు పెట్టి చంద్రబాబుకు నోటీసులు ఇవ్వలేదని, హఠాత్తుగా ఆయన పేరును చేర్చారని న్యాయస్థానం దృష్టికి తీసుకొ ≫2

## జగన్ పాపాలు 'సీమ'కు శాపాలు

### సర్కారు వైఫల్యం వల్లనే కృష్ణానదీ జలాల కేటాయింపులపై పునఃసమీక్ష: లోకేష్

**అమరావతి, అక్టోబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి చేస్తున్న పాపాలు రాయలసీమకు శాపాలుగా మారుతున్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ చేస్తున్న నేరాలు, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకి ఉరివేస్తున్నాయని వ్యాఖ్యానించారు. అక్రమాస్తుల కేసుల మాఫీ కోసం రాష్ట్రానికి 'ప్రత్యేకహోదా' వదులుకున్నారని అన్నారు. రుషికొండ గుండు కొట్టిన కేసు తప్పించుకునేందుకు విశాఖ రైల్వేజోన్‌కి నీళ్లొదిలారన్నారు. బాబాయ్‌ని చంపించేసిన కేసులో తమ్ముడిని రక్షించుకునేందుకు ఏకంగా ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేశారన్నారు.. రాయలసీమ బిడ్డనంటూ కేన్సర్ గడ్డలా పీడిస్తున్నారని అన్నారు. జగన్ సర్కారు దారుణ వైఫల్యం వల్లే కృష్ణాజలాల కేటాయింపులపై పున:సమీక్ష జరుగుతోందని అన్నారు. ప్రజలారా జగన్‌కు ఇచ్చిన ఒక్క చాన్స్‌తో ఏమేమి కోల్పోయారో గుర్తించాలని, రాయలసీమ సాగు, మంచినీటి అవసరాలు తీర్చేకృష్ణా జలాల్లో న్యాయబద్ధమైన వాటా కోల్పోతే రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం ఉందన్నారు.

**జగన్ సైకోయిజం ఆయన కార్యకర్తలకూ అంటుకుంది: నారాయణపై దాడి అమానుషం :** జగన్‌రెడ్డి సైకోయిజం వైకాపా కార్యకర్తలకూ అంటుకుం



దని, రాజ్యాంగ వ్యవస్థల విధ్వంసానికి పాల్పడుతూ ప్రశ్నించే ప్రతిపక్షనేతల్నే కాకుండా ప్రజల్ని కూడా హింసిస్తూ సైకో జగన్ తన శాడిజం చూపిస్తున్నారని టిడిపి ≫2



## ప్రభుత్వ చీఫ్‌విప్‌గా గ్రంధి శ్రీనివాస్

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై గత ఎన్నికలో ఘనవిజయం సాధించిన గ్రంధి శ్రీనివాస్‌కు ఎట్టకేలకు సీఎం జగన్ కీలక పదవిని ఇచ్చారు.ఆయనకు శాసనసభలో ప్రభుత్వచీఫ్ పదవి లభించింది.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఆ మేరకు గురువారం కీలక ఉత్తర్వులు జారీ చేసారు.2019లో పవన్ కల్యాణ్‌పై గ్రంధి శ్రీనివాస్ అనుహ్య విజయం సాధించారు.త్రిముఖ పోటీని తట్టుకుని పవన్‌పై విజయం సాధించారు.ఇటీవల పవన్ భీమవరం వారాహియాత్రలో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా తిప్పికొట్టారు.చేతనైతే తనపై మళ్ళీ పోటీ చేసి, గెలిచితీరాలని చాలెంజ్ చేసారు. సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితంగా ఉండే శ్రీనివాస్‌కు రాష్ట్రమంత్రివర్గంలో స్థానం లభిస్తుందని అందరు భావించారు. ఎన్నికల సమయంలో గ్రంధిని మంత్రివర్గంలో చేర్చుకుంటానని సీఎం జగన్ స్వయంగా తెలిపారు.అయితే కారణాంతరాల వలన అది సాధ్యం కాన్పటికి గ్రంధి పార్టీ పట్ల,సీఎం జగన్ పట్ల అతి విదేయతతో ముందుకు సాగుతున్నారు. ఆ క్రమంలో గ్రంధికి ప్రభుత వ్విప్ పదవి లభించింది.శాసన మండలిలో ప్రభుత్వ విప్‌లుగా లేళ్ళ అప్పిరెడ్డి,మెరిగ మురళీధర ,పాలవలస విక్రాంత్‌ను ప్రభుత్వవిప్‌గా నియమించారు.

టిడిపి-జనసేన కూటమికి

## భయపడుతున్న అధికార పార్టీ

**ముదినేపల్లి బహిరంగసభలో పవన్**



**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికార పార్టీ తెలుగుదేశం- జనసేన కూటమికి భయపడుతుందని జెఎస్పీ వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్ అన్నారు.వారాహి యాత్రలో భాగంగా ఆయన ముదినేపల్లిలో జరిగిన బహిరంగ సభలో గురువారం మాట్లాడుతూ రాష్ట్రంలో 175కి 175 సీట్లు సాధిస్తామని జగన్‌రెడ్డి పార్టీ చెబుతుందన్నారు.మరి టీడీపీతో తమ పార్టీ పొత్తు పెట్టుకుంటే ఎందుకు జంకుతుందన్నారు.మొత్తం సీట్లు మీకు వస్తే మా గురించిన ఆలోచన మీకేందుకు అన్నారు.ఎన్డీయే కూటమిలో తాముంటే మీకెందుకు,ఉండకపోతే మీకెందుకు అన్నారు.సీఎం జగన్ అద్భుతంగా పరిపాలిస్తే,వచ్చే ఎన్నికల్లో గెలవాలికదా అన్నారు. మీరు మా పొత్తును చూసి భయపడుతున్నారంటే,మాకు బలం ఉందని అంగీకరించినట్లు కదా అంటూ అధికార పార్టీ నేతలను ఉద్దేశించి మాట్లాడారు.రాష్ట్రంలో అభివృద్ధి అంటూ జరుగలేదన్నారు.రోడ్లు వేయలేని దుస్థితిలో ఏపీ ప్రభుత్వం ఉందన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేని ముఖ్యమంత్రి జగన్‌కు ఓట్లు వేయాలా? అన్నారు.వైకాంగ్రెస్ పార్టీకి ఇంకా అయిదునెలల సమయమే ఉందన్నారు.ఎన్నికలు వచ్చే నాటికి ఆ పార్టీ జనంలో బలహీనపడుతుందన్నారు.వైకాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు, తమకు సలహాలు ఇస్తున్నారన్నారు.2009లో వైఎస్ రాజశేఖరరెడ్డిని ఎదుర్కొని నిలబడినవాడినన్నారు.ఓడిపోయినా హైదారాబాద్‌లోనే ఉన్నా ఎక్కడికి పారిపోలేదన్నారు.జగన్ పరిస్థితి ఓటమికి ముందు హిట్లర్ పరిస్థితిలా ఉం దన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు 175 కాదు, 15 సీట్లు కుడా రావన్నారు. ఏపీలో పరిస్థితులు దారుణంగా ఉన్నా,తానేప్పుడు ప్రధానికి వైఎస్ జగన్ ఇబ్బంది పడుతున్నారని చెప్పలేదన్నారు.నా నేల కోసం నేను పోరాడుతాను,అంతేకాని దేహీ అని ఎవ్వర్ని అడగనన్నారు.ఓట్లు కొనడానికి నా దగ్గర డబ్బులు లేవని పునరుద్ఘాటించారు.తమ సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మద్యం ధరలు తగ్గిస్తామన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ రహిత ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.మద్యం మొత్తం నిషేదిస్తామని అబద్దపు మాటలు చెప్పనన్నారు.మహిళలు ముందుకొచ్చి అడిగినచోట మద్యం నిషేదిస్తామన్నారు.సర్పంచిలు మద్య నిషేదం కోరితే అదనపు నిధులిస్తామన్నారు.వారసత్వపు రాజకీయాలతో తనకేం ఇబ్బంది లేదన్నారు. అదే వారసత్వంతో పంచాయితీలు పెద ≫2

## హైకోర్టులో బుద్దా వెంకన్నకు ఊరట



**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టులో టీడీపీ మాజీ మాజీ ఎంఎల్‌సీ బుద్దా వెంకన్నకు ఊరట లభించింది.ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ,కొడాలి నానిపై అనుచిత వ్యాఖ్యలు చేసారంటూ పేర్ని నాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణాజిల్లా ఆత్కూరు పోలీసులు కేసు నమోదు చేసారు.ఈ కేసులో తనను అక్రమంగా అరెస్ట్ చేసే ప్రయత్నం జరుగుతుం దని బుద్దా వెంకన్న హైకోర్టును ఆశ్రయిం చారు.తనపై నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలంటూ బుద్దా వెంకన్న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం వెంకన్నను అరెస్ట్ చేయకుండా 41ఏ నోటీసు ఇవ్వాలని పోలీసులను ఆదేశించింది.బుద్దా వెంకన్న మాజీ మంత్రి కొడాలినాని,ఎమ్మెల్యేలపై చేసిన ఆరోపణలుతీవ్రవివాదస్పదంగా మారాయి. ఈ క్రమంలో ఆయనపై కొందరు చేసిన ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేసారు.తనపై అక్రమంగా రాజకీయకక్షతో కేసు నమోదు చేసారని బుద్దావెంకన్న మీడియాఎదుట వాదించారు.

భార్య, పిల్లలను కాల్చి చంపి

## హెడ్‌కానిస్టేబుల్ ఆత్మహత్య

**కడపలో కలకలం రేపిన ఘటన, వివాహేతర సంబంధమే కారణం!**

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ, ఉప ముఖ్యమంత్రి, మేయర్**

**అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం : జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్**

**కడప క్రైం, అక్టోబరు 5, ప్రభాతవార్త:** వివాహేతర సంబంధం, ఆర్థికపరమైన ఇబ్బందులు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలుకడప నగరంలోని ఓ హెడ్‌కానిస్టేబుల్ కుటుంబాన్ని బలి తీసుకున్నాయి. రెండో భార్యకు ఆస్తి చెందాలనే కారణంతో అగ్రిమెంట్లు, డాక్యుమెంట్లు రాయించిన హెడ్‌కానిస్టేబుల్ తన మొదటి భార్య, ఇరువురు పిల్లలను బుధవారం అర్ధరాత్రి తుపాకీతో కాల్చి చంపాడు. ఆపై తాను అదే తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకోవడం సంచలనం కలిగించింది.



మీడియాతో మాట్లాడుతున్న ఎస్పి సిద్ధార్థ్ కౌశల్

రెండో భార్య ఒత్తిళ్ల కారణంగానే కానిస్టేబుల్ ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. కడప నగరంలో సంచలనం రేకెత్తించిన ఈ హృదయ విదారక హత్యలు, ఆత్మహత్యలపరంపరకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. కడప జిల్లా పులివెందుల ప్రాంతానికి చెందిన వెంకటేశ్వర్లు 1993లో కానిస్టేబుల్‌గా పోలీసుశాఖలో విధుల్లో చేరాడు. కడప జిల్లాలోని సిద్దవటం, చిన్నచౌకు, టుటౌన్‌లో పని చేశారు. రెండు సంవత్సరాలుగా టుటౌన్‌లో



భార్య మాధవితో వెంకటేశ్వర్లు(ఫైల్)

హెడ్ కానిస్టేబుల్ (రైటర్‌గా) పని చేస్తున్నాడు. కడపలోని స్థానిక కోఆపరేటీవ్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య మాధవి, కుమార్తెలు లిఖిన్య, అభిఘ్న ఉన్నారు. పెద్దకుమార్తె తిరుపతిలో మెడిసిన్ చదువుతుండగా 2వ కుమార్తె స్థానికంగా ఓ స్కూల్లో పదో తరగతి చదువుతోంది. అయితే వెంకటేశ్వర్లు భార్యకు తెలియకుండా స్థానిక రాజారెడ్డివీధిలో రమాదేవి అనే మహిళను 2వ వివాహం చేసుకున్నట్లు సమాచారం. బుధవారంరాత్రి 10.30 గంటల సమయంలో విధులు నిర్వహించుకొని ఇంటికి వచ్చాడు. తిరిగి 12గంటల ప్రాంతంలో పోలీసు స్టేషన్‌కువెళ్లి సర్వీసు రివాల్వర్ తీసుకొని ఇల్లు చేరాడు. పోలీసు స్టేషన్‌లో తుపాకులు, ఇతర ఆయుధాలకు కస్టోడియన్‌గా ఉండడంతో ఆయన దగ్గరే ఆ గదికి చెందిన తాళాలు పెట్టుకునేవాడు. ఆ కారణంచేతనే నేరుగా ఆయుధాల గదిలోకి వెళ్లి తుపాకీ తీసుకొని అర్ధరాత్రి ఇల్లు చేరుకున్న వెంకటేశ్వర్లు ఆ సమయంలో నిద్రమత్తులో ఉన్న భార్య మాధవి, ఇద్దరు కుమార్తెలను తుపాకీతో నుదుటిపై మూడు రౌండ్లు ≫2



సెంట్రల్ పవర్ ఇంజినీరింగ్ సర్వీసు అధికారులు గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్మును కులుసుకొన్న దృశ్యం

# చంద్రబాబు రిమాండ్ 19 దాకా పొడిగింపు

≫ వాదనలు వినిపించారు.సీఐడీ తరపున ఏఏజీ పొన్నవేలు సుధాకర్‌రెడ్డి వాదనలు విన్పించారు.ఈ కేసులో నేరారోపణను ఎదుర్కొంటున్న చంద్రబాబు తరపు సుప్రీం కోర్టు న్యాయవాది ప్రమోద్ కుమార్ దూబే వాదిస్తూ స్కిల్ స్కామ్ కేసంతా ఆధారాలు లేనిదన్నారు.సీఐడీ సరైన ఆధారాలు లేకుండా.ముందస్తు నోటీసులు ఇవ్వకుండా చంద్రబాబును అరెస్ట్ చేసిందన్నారు,ఈ కేసులో ఎటువంటి తప్పిదాలు లేవన్నారు.చంద్రబాబుకు బెయిల్ ఇవ్వాలని వాధించారు.చంద్రబాబుకి బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని సీఐడీ తరపున ఏఏజీ పొన్నవోలు వాదిం చారు.ఈ కేసులో రూ.341కోట్లు వరకు అవినీతి జరిగిందని,ఆ మొత్తంలో కొంత టీడీపీ ఖాతాకు జమ అయినట్లు పొన్నవోలు ఏసీబీ న్యాయమూర్తికి వివరించారు.ఎట్టి పరిస్థితుల్లో బాబుకు సీఐడీ పూర్తి విచారణ చేసేంతవరకు బెయిల్ ఇవ్వకూడదని పొన్నవోలు వాదించారు. సీఐడీ ఆరోపణలన్ని కట్టుకథలు లాంటివని,దేనికి రుజువు ఉండదని,రెండు రోజుల సీఐడీ కస్టడీ చంద్రబాబు అన్ని ప్రశ్నలకు సూటిగా బదులిచ్చారని సుప్రీం కోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే వాదించారు.ఈ కేసుపై పూర్తి వాద నలను శుక్రవారం వింటామంటూ ఏసీబీ న్యాయమూర్తి విచారణను ఈ నెల 6వ తేదీకి అంటే రేపటికి వాయిదా వేసారు.

# భయపడుతున్న అధికార పార్టీ

≫ తామంటే ఒప్పుకోనని పవన్ కల్యాణ్ తెలిపారు. కుల్రదు వీకరణ పత్రం కావాలంటే లంచం, బాధితులు పోలీసు స్టేషన్‌కు వెళ్తే, న్యాయం జరగని పరిస్థితి ఉందన్నారు.పోలీసులను పనిచేయనివ్వడం లేదన్నారు.ఏ పోలీసులను ఇబ్బంది పెడుతు న్నారో,అదే పోలీసులతో మక్కెలు విరగొట్టిస్తాం అన్నారు.కొల్లేరు ప్రజలకు తెలుగుదేశం పార్టీ– జనసేన ప్రభుత్వంలో న్యాయం చేస్తామన్నారు. ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్దులకు ఇప్పటి వరకు సర్టిఫికెట్లు ఇవ్వలేదన్నారు.భవిష్యత్తులో మన ఆస్తుల దస్తావేజులు మన దగ్గర ఉండ వన్నారు. అవి జగన్ దగ్గర ఉంటాయన్నారు.మా ఆస్తి పత్రాలతో మీకేంటి సంబంధం అని అడి గారు.10 గ్రామాలకు వైకాంగ్రెస్ పార్టీ గ్రామాలని పేర్లు పెడతారటన్నారు. రాష్ట్రంలో అసలు వై కాంగ్రెస్‌పార్టీలేకుండా చేస్తామన్నారు.భవిష్యత్తులో అధికారం మారిన రోజున మిమ్మల్ని కొల్లేరు చుట్టూ తిప్పుతున్నామన్నారు.ఎ.నాకు డబ్బుమీద వ్యామోహం లేదు.లోకం పచ్చగా కనబడినట్లు కనబడుతుంది.రెండు దశాబ్దాలు రాజకీయాల్లో పనిచేస్తానన్నారు.ఈ ప్రాసెస్‌లో సీఎం పదవి వచ్చినా స్వీకరిస్తాను,అలా అని పదవుల కోసం వెంపర్లాడన్నారు.జగన్ ఇప్పుడు ఓటమి భయంతో ఉన్నారన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే పొత్తులు కోరుతున్నానన్నారు.జనం తన వెంట ఉంటారనే భ్రమల్లో జగన్ ఉన్నారన్నారు సీఎం జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే తమ పార్టీ లక్ష్యమని జెఎస్పీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.ఇందుకోసం పలు పార్టీలతో పొత్తులు పెట్టుకుంటామన్నారు.ఇందులో భాగంగానే బలమున్న తెలుగుదేశంతో కలిసి ముందుకు నడవాలని భావించామన్నారు.వైకాంగ్రెస్ దాష్టీకాన్ని బలీయంగా ఎదుర్కొంటామన్నారు.ఫ్యూడలిస్టిక్ సిద్దాంతాలతో రాష్ట్రాన్ని వైకాంగ్రెస్ పార్టీ నలిపేస్తోందన్నారు.ఎన్నికల్లో మనకు జగన్ ప్రత్యర్థి అని గుర్తుపెట్టుకోవాలన్నారు.ఆయన పార్టీ రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసింది. రాష్ట్రంలో గుండాయిజాన్ని పెంచి పోషించిందన్నారు.రైతులు,నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.వైకాంగ్రెస్‌పార్టీనేనన్నారు. నిరుద్యోగులను మోసగించిన వైకాంగ్రెస్‌ను ప్రత్యర్థిగా భావించాన్నారు.వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం ఇకపై ఉండదన్నారు.ముదినేపల్లి ఎంఎల్ఏ తన కొడుకు ద్వారా పోలీసులఅండతో పంచాయతీలు, దందాలు చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో దుర్మార్గపు.అరాచక పాలన అంతమవ్వడంతో ఖాయమన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న హెడ్‌కానిస్టేబుల్

≫ కాల్చి చంపినట్లు తెలుస్తోంది. అనంతరం తాను కూడా పాయింట్ బ్లాక్‌లో కాల్చుకొని ఆత్మహత్య చేసుకు న్నాడు. గురువారం ఉదయం పని మనిషి ఇంటికి వెళ్లి చూడగా వారు విగతజీవులుగా పడి ఉన్నారు. దీంతో ఆమె పోలీసులకు తెలిపింది. కడప డీఎస్పీ షరీఫ్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌కు సమాచారమందించారు. ఘటనా స్థలం వద్ద డిఎస్‌పి తుపాకీతో పాటు పలు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. 2 బుల్లెట్లు కూడా సీజ్ చేశారు. నాలుగు రౌండ్లు కాల్పులు జరిగినట్లు డీఎస్పీ తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు షేర్ మార్కెట్‌లో పెట్టుబడుల కారణంగా ఆర్థికంగా నష్టపోయినట్లు తెలుస్తోంది. వెంకటేశ్వర్లు రెండవ భార్య రమాదేవి తనకు పరిచయం ఉన్న వారితో రూ.20లక్షల మేరకు వెంకటేశ్వర్లుకు అప్పులు ఇప్పించినట్లు సమాచారం. అప్పులు ఇచ్చిన వారి ఒత్తిల్లు, రమాదేవి ఒత్తిళ్ల వల్ల వెంకటేశ్వర్లు ఈ అఘాయిత్యానికి వచ్చినట్లు పోలీసులు ఒనిర్ధారణకు వచ్చారు. మృతదేహాలను శవ పరీక్ష నిమిత్తం రిమ్స్‌కు తరలించారు.

**అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం - ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్:** హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తన భార్య, పిల్లలను హతమార్చి తాను కూడా ఆత్మహత్య చేసుకున్న ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. ఘటనా స్థలంలో లభించిన సర్వీసు తుపాకీతో పాటు ఇంట్లోని కొన్ని డాక్యుమెంట్లు, కేసులకు సంబంధించిన కీలక ఆధారాలు సేకరించినట్లు ఎస్పీ తెలిపారు. వెంకటేశ్వర్లు 2వ భార్యగా భావిస్తున్న రమాదేవి, ఆమె కుమారున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. హత్య, ఆత్మహత్యలపై ఎన్నో అనుమానాలు హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తన భార్య పిల్లలను చంపి ఆపై తాను కూడా కాల్చుకొని చనిపోయిన ఘటనకు సంబంధించి పలు అనుమానాలు ఉన్నాయి. సంఘటనా స్థలంలో దొరికిన ఆధారాలు పరిశీలిస్తే వెంకటేశ్వర్లు రాసిన డాక్యుమెంట్లలో తన భార్య, పిల్లలు చనిపోయారని, వారి మరణానంతరం తమకు సంబంధించిన బ్యాంకు ఖాతాలో డబ్బులు, ఇతర ఆస్తులు, ఉద్యోగ రీత్యా తనకు రావల్సిన అన్ని బెనిఫిట్స్ తన 2వ భార్య రమాదేవికి చెందేలా చూడాలని ఎస్పీకి రాసిన లేఖలో ఉండడం చర్చనీయాంశంగా మారింది. భార్య పిల్లలను హత్య చేసిన తరువాత ఒత్తిడిలో ఉన్న వెంకటేశ్వర్లు డాక్యుమెంట్‌లో అంత స్పష్టంగా లావాదేవీలు, బ్యాంకు ఖాతాల డబ్బును 2వ భార్యకు చెందేలా ఎలా రాస్తారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి? తన మరణానంతరం బెనిఫిట్స్ 2వ భార్య రమాదేవికి, తన ఉద్యోగం 2వ భార్య కుమారుడు నాగలోకేశ్వర్‌రెడ్డికి వచ్చేలా చూడాలని ఎస్పీకి విన్నవించడం పట్ల అనుమానాలకు మరింత బలాన్ని చేకూరుస్తోందని పలువురు భావిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందని పలువురు ఘటనా స్థలంలో పేర్కొనడం చర్చనీ యాంశం. లోతైన దర్యాప్తులో వాస్తవాలు వెల్లడి కావాల్సి ఉంది.

**వెంకటేశ్వర్లు తన ఆస్తులను రమాదేవికి రాయించారు : డీఎస్పీ షరీఫ్:** సంఘటనా స్థలంలో లభించిన ఆధారాల మేరకు డాక్యుమెంట్లు, స్టాంప్ పేపర్లు పరిశీలిస్తే రాజారెడ్డివీధిలోని రమాదేవికి రూ.10 స్టాంప్ పేపరుతో ఉన్న ఈ ఏడాది జూన్ 26 కొనుగోలు చేసి భద్రపరచుకున్నట్లు తేలిందన్నారు. ఆ స్టాంప్ పేపర్‌లో వెంకటేశ్వర్లు జిల్లా ఎస్పీకి లేఖ రాశారు. అందులో తన భార్య, పిల్లల మరణానంతరం ఉద్యోగ రీత్యా రావాల్సిన బెనిఫిట్స్ అన్నీ తన 2వ భార్య రమాదేవికి చెందాలని పొందుపరిచాడు. మరో డాక్యుమెంట్‌లో ఎస్‌బీఐ మేనేజర్ పేరుతో లేఖ రాశారు. బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బు మొత్తం 2వ భార్య రమాదేవికి చెందాలని డాక్యుమెంట్లో రాశారు. తాను, తన మొదటి భార్యా, పిల్లల మరణించినందున తదుపరి లావాదేవీలన్నీ కూడా రమాదేవి ఖాతాలోకి మళ్లించాలని విజ్ఞప్తి చేసినట్లు డీఎస్పీ తెలిపారు. 2023 జూన్ 26న పులివెందుల మండలం ఉలిమెల్ల గ్రామంలోని పులివెందుల మండలం ఉలిమెల్ల గ్రామంలో రూ. 20లక్షల విలువ చేసే తన సొంత పొలంలోని భూమిని రమాదేవికి విక్రయించినట్లు రూ.10 స్టాంప్‌పై రాయించినట్లు డాక్యుమెంటులో పేర్కొన్నారు. అయితే అదే రోజు కొనుగోలు చేసిన మరో రెండు రూ.10ల స్టాంప్ పేపర్లపైన భార్య, బిడ్డలను చంపిన తరువాత తన బెనిఫిట్స్ అన్నీ రెండవ భార్యకు చెందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొనడం పలు అనుమానాలకు తావిస్తోంది. 2వ భార్య ఒత్తిళ్లతోనే ఈ దారుణ పరిస్థితికి వెంకటేశ్వర్లు ఒడిగట్టి ఉంటారని డీఎస్పీ తెలిపారు. 2వ భార్య ఉన్నట్లు తమకు తెలియదని ఘటనా స్థలంలో బంధువులు తెలిపినట్లు డీఎస్పీ తెలిపారు.

**హెడ్ కానిస్టేబుల్ కుటుంబం మరణం బాధాకరం-ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు:** స్థానిక టుటౌన్‌లో పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తన భార్య పిల్లలను చంపి తాను ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజాద్ బాషా, మేయర్ సురేష్‌బాబు అన్నారు. వెంకటేశ్వర్లు తమకు సుపరిచితులని సౌమ్యంగా ఉంటూ విధులు నిర్వర్తించేవాడని ఇంత ఘోరమైన ఘటనకు పాల్పడడం బాధాకరమన్నారు. తాను జడ్పీ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో వెంకటేశ్వర్లు తనకు గన్‌మెన్‌గా ఉన్నట్లు మేయర్ సురేష్‌బాబు గుర్తు చేశారు.



గురువారం రాయ్‌పూర్‌లో యువజనోత్సవాలలో కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

# పెండింగ్ నిధులివ్వండి

≫ బాటులోకి వచ్చేందుకు సహకరించాలన్నారు. ప్రభుత్వం విద్యా.వైద్యం.వ్యవసాయరంగంలో, పారిశ్రామిక రంగాల్లో ముందడుగులు వేస్తుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను గ్లోబల్ ఏడ్యుకేషన్ దిశలో తీర్చిదిద్దుతున్నామన్నారు.ఇందుకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.విద్యారంగంలో పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి ఉన్నత విద్య వరకు అమలు చేస్తున్న కార్యక్రమాలను సీఎం జగన్ కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించారు.రామయపట్నం పోర్టు,కడప స్టీల్‌ప్లాంటులు ఇతరంశాల్లో నిధులు,,అనుమతులు పరంగా కేంద్ర సహకారాన్ని సీఎం జగన్ అందించాలని కోరారు.నిర్మలా సీతారామన్‌ను సీఎం జగన్ ఏపీ ప్రభుత్వం తరపున సముచిత రీతిన సత్కరించారు. మిఠాయిలు.జ్ఞాపికను అందించారు.వైకాంగ్రెస్ పార్ల మెంటరీ పార్టీ నాయకులు విజయసాయిరెడ్డి,మిధున్‌రెడ్డిలు సీఎం జగన్‌ను అనుసరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం జగన్ బేటీలో ఏపీలో తాజా రాజకీయ పరిస్థితులపై ప్రస్తావన వచ్చినట్లు సమాచారం.

# బెయిల్ తీర్పు రిజర్వు

≫ చ్చారు.ఏజీ శ్రీరామ్ సీఐడీ తరపున వాదనల వినిపిస్తూ, ప్రాథమిక విచారణలో చంద్రబాబు పేరులేదు కాబట్టి కేసులో ఆయన లేరనడం సరికాదన్నారు.పూర్తిస్థాయిలో విచారణ చేసిన తరువాతనే చంద్రబాబు ప్రమేయాన్ని గుర్తించినట్లు కోర్టుకు వివరించారు.టెరాస్టాప్ పనులు ఇవ్వడం మొదలు అన్ని చంద్రబాబుకు తెలిసే జరిగాయన్నారు.అందుకే ఈ కేసులో చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయవద్దని ఏజీ శ్రీరామ్ ధర్మాసనానికి విజ్ఞప్తి చేసారు.ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసింది.

# 'సీమ'కు శాపాలు

≫ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. అధినేత చూపి న ఫ్యాక్షన్ బాటలో వైకాపా కేడర్ పయనిస్తూ సామాన్యులను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. చంద్ర బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ శాంతియుత పోరాటం చేస్తున్న భువనేశ్వరికి సంఘీభావం తెలుపుతూ నంద్యాల నుంచి రాజమహేంద్రవరం వరకూ పాద యాత్రగా వెళ్తున్న నారాయణ అనే టిడిపి అభిమానిపై దాడిఅమానవీయం అన్నారు. వృద్ధుడు అని చూడకుండా దాడిచేశారంటే వీరు వైకాపా సైకోలే అని లోకేష్ మండి పడ్డారు.

# సాహిత్య నోబెల్ విజేత

≫ ఫోస్సే 1959లో నార్వేలో హేగ్ సండ్ ప్రాంతంలో జన్మించారు. ఏడేళ్ల వయస్సులో ఘోర రోడ్డు ప్రమాదానికి గురై మరణం అంచుల వరకు వెళ్లొచ్చారు. రచయితగా మారేందుకు ఈ ఘటన ఆయనకు స్ఫూర్తిగా నిలిచిందని అంటారు. సాహిత్యంపై ఆసక్తి పెంచుకున్న ఆయన లిటరేచర్‌లో పట్టా పొందారు. 1983లో ఆయన 'రెడ్, బ్లాక్' పేరుతో తొలి నవల రాశారు. ఆ తర్వాత అనేక నాటకాలు, చిన్న కథలు, కవిత్వాలు, చిన్నారుల పుస్తకాలను రచించారు. ముఖ్యంగా తన గద్యాలతో ప్రపంచవ్యాప్తంగా పేరు తెచ్చుకున్న ఫోస్సే తన రచనల్లో ఎక్కువగా మానవ జీవన స్థితిగతులను ప్రస్తావించారు. మన వ్యక్తిగత జీవితాల్లో జరిగే రోజువారీ సంఘటనలను స్ఫూర్తిగా తీసుకుని గద్యాలు, నాటకాలు రాస్తుంటారు.

## వారం - వర్జ్యం

తేది : 06-10-2023, శుక్రవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
సప్తమి ఉ.6.35, ఆరుద్ర రా.9.31,
వర్జ్యం లేదు. దు.ఉ.8.21-9.09,
2)మ.12.19-1.06
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం-ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** వృత్తి,ఉద్యోగ వ్యాపారాల వరంగా సంతర్పితమైన నిర్ణయాలు తీసుకుని లాభపడతారు.

**వృషభం:** కుటుంబ వాతావరణం ఉత్సాహ పూరితంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి.

**మిథునం:** దేవాలయ సందర్శనం చేసుకుంటారు. కార్యాలయంలో అధికారుల మెప్పు పొందుతారు.

**కర్కాటకం:** వ్యాపార లావాదేవీలు బాగుంటాయి. పొదుపు పథకాలు ముందడుగులో ఉంటాయి.

**సింహం:** ఉర్చు నహనం అధికంగా రాకి ఉంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కన్య:** సంప్రదింపులు ఆర్థికవనరులు సంతోషానికి కారణం అవుతాయి.

**తుల:** కార్యాలయంలో మీ ప్రతిపాదనలు విశ్లేషింగా ఆమోదిస్తారు. వస్తులాభం.

**వృశ్చికం:** బ్యాంకు లావాదేవీలు పరిశీలించుకుంటారు. సంతృప్తి పడతారు. హోదా పెరుగుతుంది.

**ధనుస్సు:** దీర్ఘకాలిక ఆశయాలను నెరవేర్చుకోవడానికి కీలక స్థానాలలో వ్యక్తులతో సంభాషణలు సాగిస్తారు.

**మకరం:** సంతాన పురోగతి బాగుంటుంది. క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తారు.

**కుంభం:** ఏ పనిని చేపట్టినా విజయవంతంగా పూర్తి చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** సంఘంలో మీకుటుంబ ప్రతిష్ఠ స్థానాన్ని ఏర్పరచుకుంటారు. చెల్లింపుల విషయంలో మెలకువ అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో, హైదరాబాద్



గురువారం న్యూఢిల్లీలో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కె సింగ్‌ను సత్కరిస్తున్న సీఎం జగన్

# కేంద్ర విద్యుత్తు శాఖ మంత్రితో సీఎం జగన్ భేటీ

**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం జగన్ గురువారం రాత్రి కేంద్ర విద్యుత్తు శాఖా మంత్రి ఆర్కే సింగ్‌ను కలుసుకుఉన్నారు.విద్యుత్తురంగంలో రాష్ట్రంలో తీసుకుని వచ్చిన సంస్కరణలను గురించి సీఎం జగన్ కేంద్ర మంత్రి ఆర్కేసింగ్‌కు వివరించారు.ఆర్డీఎస్ఎస్ రీవ్యాంప్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్‌పై సీఎం జగన్ కేంద్రమంత్రి ఆర్కేసింగ్‌తో సీఎం జగన్ చర్చించారు.ఈ పథకానికి కేంద్రం తగిన రీతిలో నిధులు ఇస్తోందని ఆర్కేసింగ్ తెలిపారు.తెలంగాణా నుంచి రాష్ట్రానికి విద్యుత్తు బకాయిల గురించి సీఎం జగన్ ఆర్కే సింగ్‌తో చర్చించారు.ఈ విషయంలో కేంద్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తోందని కేంద్ర మంత్రి ఆర్కే సింగ్ స్పష్టం చేసారు.గ్రీన్ ఎనర్జీ అంశాల్లోను ఏపీ ప్రభుత్వానికి సహకరిస్తామని కేంద్రమంత్రి సీఎం జగన్‌కు తెలిపారు.కేంద్రమంత్రిని సీఎం జగన్ సముచిత రీతిన సత్కరించారు.

# ఆధ్యాత్మిక నగరానికి 'రోప్ వే'!

## కేంద్రం సహకారంతో కార్యాచరణ దిశగా అడుగులు



**తిరుపతి, అక్టోబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** రోజురోజుకూ పెరుగుతున్న యాత్రికుల సంఖ్య...నగర జనాభాను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తు అవసరాల కోసం ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో "రోప్ వే"ఏర్పాటు చేయడానికి కేంద్రప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఆ దిశగా తిరుపతి నగరంలో నాలుగుకిలోమీటర్లు వరకు ఈరోప్‌వే తీసుకురావాలనే ఆశయంతో తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి గత ఏడాది డిసెంబర్‌నెలలో జాతీయ రహదారుల లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ముఖ్య నిర్వహణాధికారి ప్రకాష్‌గౌర్‌తో చర్చించారు. ఈ ప్రాజెక్టు తీసుకువచ్చే దిశగా అడుగులు వేస్తున్నారు. అయితే పర్వతమాల పరియోజన కార్యక్రమం క్రింద తిరుపతి నగరంలో' రోప్ వే' ఏర్పాటు చేసే విషయం ఎంతవరకు సాధ్యమనే అంశంపై కూడా రానున్న రోజుల్లో కేంద్ర బృందం పరిశీలించే అవకాశం ఉందనితెలుస్తోంది. తిరుపతి యాత్రాస్థలంగానేగాక పుణ్యక్షేత్రంగా భాసిల్లుతుండటం, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిచెందడంతో పలు ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలు తమతమ కంపెనీలను ఏర్పాటుచేశాయి. ఐఐటి, ఐఐఎస్ఇఆర్, ఐదు ప్రధాన విశ్వవిద్యాలయాలు, ముఖ్యంగా తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య రెట్టింపవుతుండం వంటివి ఇక్కడ రోప్‌వే అవసరాన్ని తీసుకువస్తున్నాయి. నగరజనాభా దాదాపు 5లక్షలపైగా చేరింది. రోజుకు సరాసరి లక్షమందికిపైగా యాత్రికులు దేశ విదేశాల నుంచి తిరుపతికి వస్తున్నారు. తిరుపతికి సమీపంలోని రేణిగుంట విమానాశ్రయం అంతర్జాతీయంగా రూపుదిద్దుకోవడంతో విమానాల సంఖ్య, ప్రయాణీకుల రాకపోకలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తిరుపతి నగరం మీదుగా తిరుమలకు వెళ్ళే భక్తులు కూడా రెట్టింపవుతున్నారు. అటు యాత్రికులు ఇటు నగరవాసులు సాఫీగాప్రయాణానికి నూతనమార్గాలను అన్వేషించాల్సి న అవసరం కూడా ఏర్పడుతోంది.

**-ఇప్పటికే శ్రీనివాససేతు...తోడు"రోప్‌వే"!?:** విస్తరిస్తున్న తిరుపతి నగరంతోబాటు పెరిగిపోతున్న నగరజనాభా,యాత్రికుల సంఖ్యకు తగ్గట్లు రానున్న రోజుల్లో తిరుపతిలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ఇప్పటికే 600కోట్ల రూపాయల అంచనాతో తిరుచానూరు మార్గం నుంచి కపిలతీర్థం కూడలి సమీపం వరకు శ్రీనివాససేతు వారధి ఏర్పాటుచేశారు. 2019 సంవత్సరం లో శంఖుస్థాపనచేసిన ఈ ప్రాజెక్టుకు ఇటీవల పూర్తిస్థాయిలో పూర్తవడంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రారంభించి తిరుపతి వాసులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇదే సమయంలో తిరుపతికి రోప్‌వే తీసుకువచ్చే దిశగా ఎంపి డాక్టర్ గురుమూర్తి కృషి ఎంతవరకు ఫలిస్తుందనేది ముందుముందు చూడాల్సిందే. ఈ రోప్‌వే నాలుగుకిలోమీటర్లు వరకు ఎక్కడ నుంచి ఎక్కడకు ఏర్పాటుచేస్తారనేది కార్యాచరణ రూపొందించాలి. మరీ కేంద్రం నుంచిరానున్న ప్రతినిధులు తిరుపతిలో రోప్‌వేకు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి రానున్న ఆర్థికసంవత్సరంలో బడ్జెట్‌లో నిధులు కేటాయించాల్సి ఉంది. దేశంలోని పలు నగరాల్లో,పట్టణాల్లో ఈ రోప్‌వే ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్న సమయంలో తిరుపతిలో కూడా ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం కావాల్సి ఉంది.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:05/10/23

DAY - SINGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 947138
2nd Prize Rs.7000/- 43977
3rd Prize Rs.3500/-
08560 19032 24071 27482 29562
37810 63326 67059 69994 88688
4th Prize Rs.200/-
2235 2855 3040 3494 3700 4596 5175
8411 8733 9648
5th Prize Rs.100/-
0832 1037 1643 3541 4732 6570 7266
7978 9419 9931
6th Prize Rs.50/-
0152 2056 3214 4293 6304 7984 9252
0237 2160 3281 4392 6318 8070 9319
0380 2211 3522 4689 6501 8314 9385
0500 2229 3524 4788 6687 8405 9423
0751 2366 3621 5034 6744 8437 9439
0774 2439 3655 5051 6751 8486 9504
0997 2474 3694 5295 6798 8489 9564
1076 2543 3704 5410 7007 8679 9629
1361 2636 3819 5532 7049 8683 9673
1581 2644 3870 5588 7097 8699 9775
1781 2727 3897 5855 7127 8713
1851 2854 3940 6033 7173 8728
1882 2989 3990 6160 7293 8843
1887 3133 4030 6257 7460 8848
1993 3193 4267 6302 7770 9070

DAY - KUIL SERIES Dr No:207
1st Prize Rs.100000/- 615415
2nd Prize Rs.7000/- 90633
3rd Prize Rs.3500/-
10614 19878 24014 55406 59542
59873 71438 89556 91623 97940
4th Prize Rs.200/-
0003 0332 0997 1576 3035 4131 4186
6995 7088 9151
5th Prize Rs.100/-
0031 2555 3925 4216 4518 5631 6763
6990 7272 9350
6th Prize Rs.50/-
0094 1194 2521 3874 6007 7315 9114
0187 1434 2640 3880 6027 7407 9139
0206 1494 2726 3901 6098 7429 9256
0246 1522 2867 3974 6209 7484 9261
0271 1572 3003 4182 6322 7517 9480
0382 1638 3038 4191 6478 7638 9545
0444 1654 3049 4425 6480 7730 9576
0586 1810 3076 4729 6635 7809 9622
0640 1908 3156 4943 6696 8053 9667
0708 1919 3248 4967 6713 8062 9763
0857 1946 3283 5383 6953 8524
0987 2106 3297 5503 7066 8577
1056 2355 3481 5691 7090 8851
1061 2397 3739 5886 7139 8976
1119 2454 3841 5913 7142 9095

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:05/10/23

DAY - ROSA SERIES Dr No:207
1st Prize Rs.100000/- 821580
2nd Prize Rs.7000/- 13426
3rd Prize Rs.3500/-
06575 09750 10375 32988 35820
41473 66758 72570 78438 96833
4th Prize Rs.200/-
3185 5209 5659 5912 6240 7379 7673
8091 8155 9711
5th Prize Rs.100/-
0029 1150 1859 4859 5075 5097 5207
5418 8411 9518
6th Prize Rs.50/-
0086 1215 2704 3945 5296 6723 9014
0144 1594 2705 4029 5500 6947 9229
0160 1639 2833 4079 5532 6993 9329
0184 1680 2946 4121 5557 7296 9392
0234 1776 2974 4135 5608 7615 9404
0333 1792 2984 4385 5736 7779 9582
0338 1824 3091 4492 5945 7817 9669
0350 1999 3161 4538 5977 7868 9701
0398 2182 3215 4589 5983 7931 9871
0493 2455 3309 4633 6089 8484 9942
0584 2459 3314 4892 6178 8591
0614 2585 3412 4924 6179 8684
0672 2656 3546 5077 6506 8765
0920 2695 3696 5144 6564 8848
1136 2697 3848 5230 6690 8862

DAY - DEAR SERIES Dr No:207
1st Prize Rs.100000/- 154271
2nd Prize Rs.7000/- 23991
3rd Prize Rs.3500/-
12230 20273 39939 51525 52912
53768 55549 60174 72518 86552
4th Prize Rs.200/-
0314 0726 0846 0866 4249 4848 5987
7708 8778 9585
5th Prize Rs.100/-
0315 0883 1628 2311 3788 4370 4609
6715 7810 7860
6th Prize Rs.50/-
0065 2841 3858 5349 6918 7958 8638
0196 3005 3925 5410 6920 8002 8776
0233 3083 3926 5427 6978 8034 8887
0269 3126 3938 5563 7053 8060 8923
0287 3138 4168 5605 7080 8061 9045
0590 3245 4278 5670 7160 8062 9283
0817 3303 4322 5756 7275 8093 9455
1033 3366 4350 5841 7283 8112 9551
1088 3392 4525 5934 7370 8121 9632
1288 3448 4581 6058 7403 8150 9807
1328 3480 4913 6468 7455 8180
1455 3523 4935 6514 7457 8271
2607 3568 4949 6711 7548 8312
2721 3766 5138 6725 7585 8343
2776 3836 5207 6812 7787 8358

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:05/10/23

DAY - THANGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 467305
2nd Prize Rs.7000/- 54523
3rd Prize Rs.3500/-
05792 15001 17039 23153 26831
53869 64552 87616 89189 98184
4th Prize Rs.200/-
0433 0461 2384 3236 4918 4919 8137
9095 9372 9963
5th Prize Rs.100/-
0785 1079 1951 2881 3146 3923 6518
6746 6976 7577
6th Prize Rs.50/-
0049 2149 3231 4546 5716 7030 8581
0121 2286 3251 4559 5890 7064 8691
0240 2319 3314 4597 5904 7204 8782
0264 2370 3388 4770 5995 7214 8962
0302 2400 3486 4810 5997 7217 8969
0528 2414 3533 4830 6101 7284 9093
0730 2512 3754 5002 6144 7289 9199
0919 2648 3864 5196 6232 7333 9460
1210 2778 4032 5248 6280 7478 9592
1261 2848 4181 5275 6321 7661 9805
1425 2865 4309 5341 6542 8192
1516 3033 4314 5353 6680 8345
1808 3069 4518 5481 6695 8384
1876 3124 4526 5486 6797 8441
2044 3172 4534 5701 6936 8463

DAY - VAIRAM SERIES Dr No:66
1st Prize Rs.50000/- 214853
2nd Prize Rs.7000/- 23926
3rd Prize Rs.3500/-
04610 12760 22317 23900 27366
42933 49415 63650 74293 83808
4th Prize Rs.200/-
0409 1762 2840 3894 6153 6527 6962
7630 7959 9273
5th Prize Rs.100/-
0105 0554 1749 2039 2697 3506 3971
4015 5009 5018
6th Prize Rs.50/-
0095 1871 3174 4715 6092 7283 8867
0271 1926 3219 5064 6121 7345 9145
0294 1953 3225 5173 6211 7372 9473
0383 2000 3250 5281 6232 7414 9543
0559 2145 3358 5284 6350 7530 9712
0639 2252 3436 5377 6454 7576 9718
0834 2293 3440 5391 6612 7590 9764
0843 2318 3457 5506 6743 7762 9793
0986 2341 3970 5632 6849 8022 9925
1047 2356 4014 5638 6860 8173 9946
1052 2358 4046 5659 6876 8409
1220 2638 4132 5726 7149 8554
1334 2992 4381 5807 7151 8706
1372 3127 4649 5876 7193 8710
1550 3170 4708 5927 7232 8765

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:05/10/23

DAY - NALLANERAM SERIES Dr No:207
1st Prize Rs.50000/- 792313
2nd Prize Rs.7000/- 89201
3rd Prize Rs.3500/-
19333 30665 40794 48320 50643
55326 70578 73433 78661 84760
4th Prize Rs.200/-
0098 0892 3002 3179 3254 7329 8125
8905 9231 9503
5th Prize Rs.100/-
2057 2304 2644 5074 5551 6045 7285
7463 8693 9305
6th Prize Rs.50/-
0005 0867 2666 3794 5404 6883 8339
0047 1090 2671 3807 5485 6985 8622
0117 1121 2941 3856 5623 7046 8738
0145 1263 2985 4114 5699 7188 9137
0199 1267 3017 4210 5747 7189 9374
0220 1518 3104 4332 6008 7277 9385
0297 1643 3231 4455 6084 7284 9459
0384 1883 3248 4519 6329 7370 9468
0391 2002 3256 4546 6396 7386 9605
0410 2131 3284 4634 6549 7629 9772
0493 2153 3352 4880 6600 7806
0531 2163 3418 5136 6676 7862
0635 2476 3449 5138 6691 7954
0810 2532 3563 5335 6705 8254
0861 2607 3726 5392 6723 8327

DAY - MANI SERIES Dr No:66
1st Prize Rs.50000/- 347935
2nd Prize Rs.7000/- 21502
3rd Prize Rs.3500/-
01073 24207 24877 29497 71946
77018 81240 83654 84875 87926
4th Prize Rs.200/-
0035 2669 3606 4100 4519 7761 8544
8600 8729 9100
5th Prize Rs.100/-
0279 0507 1699 3625 4011 4104 4537
5435 7657 8777
6th Prize Rs.50/-
0241 1599 3047 4471 5808 7736 8954
0256 1622 3136 4606 6007 7832 8968
0357 1767 3175 4769 6180 7968 9133
0360 1857 3222 4821 6238 8013 9146
0391 1891 3421 4860 6268 8152 9358
0574 2134 3476 4912 6269 8177 9584
0615 2195 3520 5087 6294 8206 9835
0703 2199 3608 5152 6959 8316 9942
0977 2201 3638 5162 7102 8434 9962
1143 2343 3664 5196 7205 8438 9984
1232 2527 3686 5210 7293 8464
1348 2833 4356 5528 7308 8543
1507 2846 4396 5537 7405 8652
1508 2887 4447 5606 7604 8727
1510 2964 4452 5749 7630 8815

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:05/10/23

DAY - KUMARAN SERIES Dr No:207
1st Prize Rs.50000/- 928118
2nd Prize Rs.7000/- 53210
3rd Prize Rs.3500/-
06229 19271 22096 35982 41603
48773 61477 67587 73886 98916
4th Prize Rs.200/-
0208 0290 0479 3039 5064 6167 6283
7671 7999 8665
5th Prize Rs.100/-
0148 1955 2807 5537 5653 5749 6122
7564 8548 8615
6th Prize Rs.50/-
0021 1175 2580 3854 6025 7760 9458
0073 1195 2738 3868 6082 7840 9474
0195 1241 2981 4300 6248 7979 9516
0198 1278 3060 4352 6403 8078 9608
0405 1475 3072 4615 6444 8192 9624
0484 1494 3177 4800 6737 8299 9652
0529 1593 3208 4809 6835 8334 9654
0572 1820 3334 4881 7105 8367 9763
0580 1918 3390 5036 7119 8379 9802
0814 2072 3425 5067 7313 8500 9959
0825 2187 3587 5209 7400 8542
0908 2215 3595 5280 7404 8728
0912 2228 3681 5520 7420 8871
0968 2347 3808 5790 7643 9093
1104 2398 3812 5958 7673 9160

DAY - VISHNU SERIES Dr No:207
1st Prize Rs.50000/- 137549
2nd Prize Rs.7000/- 62406
3rd Prize Rs.3500/-
16280 20091 30042 44614 57553
61031 69806 81138 90274 99968
4th Prize Rs.200/-
0418 2393 3507 6364 6489 7492 8396
8682 9084 9452
5th Prize Rs.100/-
2846 4423 4991 5035 7077 7392 7913
8366 8519 9659
6th Prize Rs.50/-
0211 1764 3148 5128 6515 7397 9142
0533 1856 3251 5266 6688 7548 9202
0554 1994 3431 5313 6802 7673 9362
1023 2019 3477 5444 6840 7733 9504
1091 2028 3553 5456 6849 8318 9580
1145 2083 3608 5595 6887 8410 9676
1177 2111 3886 5756 6915 8525 9699
1218 2151 3925 5880 6916 8635 9791
1257 2168 4062 5895 6921 8672 9972
1370 2381 4146 5932 6967 8721 9989
1382 2550 4207 5998 7063 8809
1463 2691 4314 6001 7166 8851
1530 2727 4693 6204 7286 8880
1639 2817 4826 6233 7383 9000
1720 2932 5104 6366 7394 9031

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:05/10/23

SWARNALAXMI SERIES Dr No:207
1st Prize Rs.50000/- 315823
2nd Prize Rs.7000/- 72712
3rd Prize Rs.3500/-
15136 26371 37735 48534 59270
59539 61211 72238 83438 94419
4th Prize Rs.200/-
0069 0164 1360 2889 3134 3217 4439
5055 6440 7577
5th Prize Rs.100/-
0484 1623 3635 5092 7383 7805 8598
8710 9115 9402
6th Prize Rs.50/-
0017 1784 3189 4151 6165 7711 8957
0318 1800 3202 4169 6307 7745 9166
0346 1842 3259 4186 6699 7770 9201
0564 1866 3433 4225 6728 7823 9251
0579 1981 3489 4408 6764 7956 9600
0637 1997 3559 4586 6800 8007 9660
0826 2031 3579 4864 6880 8220 9662
0866 2128 3588 4949 6888 8236 9756
0945 2205 3678 5027 7063 8431 9814
0950 2486 3760 5160 7326 8442 9844
1158 2636 3793 5345 7339 8608
1193 2685 3856 5398 7395 8682
1389 2741 3882 5594 7464 8816
1487 2995 4031 5602 7603 8820
1779 3029 4076 6131 7685 8918

DAY - LION SERIES Dr No:66
1st Prize Rs.50000/- 836202
2nd Prize Rs.7000/- 14895
3rd Prize Rs.3500/-
14448 25782 36522 47560 58435
58887 69938 71565 82544 93108
4th Prize Rs.200/-
0570 0675 3335 3662 4585 4636 5381
6083 7661 7841
5th Prize Rs.100/-
0638 1431 1444 1826 4867 5139 6827
7058 8549 9934
6th Prize Rs.50/-
0112 1238 3147 4361 6860 7811 8769
0137 1270 3396 4573 6861 7822 8788
0140 1580 3434 4651 6877 7840 8907
0283 1587 3532 4707 7119 7938 9207
0299 1685 3651 4804 7129 7984 9245
0334 1726 3691 4863 7150 8017 9417
0410 1878 3854 4916 7166 8047 9500
0594 2042 3906 5124 7345 8124 9715
0614 2171 3907 5163 7440 8203 9735
0679 2208 4001 5201 7553 8364 9759
0765 2220 4029 5238 7663 8392
0769 2369 4129 6283 7720 8399
0810 2524 4133 6471 7724 8641
1121 2845 4339 6674 7731 8683
1155 3099 4344 6724 7745 8752

# బండారు కేసులో కౌంటరు దాఖలు చేయాలి: హైకోర్టు

**విజయవాడ,అక్టోబర్5,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మంత్రి రోజాను దూషించిన కేసులో ఆయనను నిందితునిగా అభియోగిస్తూ పోలీసులు అరెస్ట్ చేసిన సందర్భంలో చోటు చేసుకున్న పరిణామాలపై ఏపీ హైకోర్టు గురువారం విచారించింది. ఈ కేసులో నిందితునికి 41సీఆర్సీ నోటీసులపై ప్రభుత్వ న్యాయవాదిని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. ఈ కేసులో కౌంటర్ వేస్తామని చెప్పి ఎందుకు వేయలేదని ప్రశ్నించింది. 41ఏ నోటీసులు తీసుకోకపోతే వెంటనే ఎలా అరెస్ట్ చేస్తారని, ఇందుకు కోర్టు అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నించింది.

ఈక్రమంలో కౌంటరు దాఖలుకు ప్రభుత్వన్యాయవాది కొంత సమయం ఇవ్వాలని హైకోర్టును కోరారు. దీంతో బండారు సత్యనారాయణ అరెస్ట్‌పై దాఖలైన కేసు విచారణను న్యాయస్థానం ఈ నెల 12కి వాయిదా వేసింది. మంత్రి రోజాపై బండారు చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. ఈ ఆరోపణలపై మంత్రి రోజా మీడియా ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ క్రమంలో బండారుపై ఒకరి ఫిర్యాదుపై గుంటూరు నగరంపాలెం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో బండారుకు మొబైల్ కోర్టు రూ.25వేల పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో బండారును అరెస్ట్ చేసిన నేపథ్యంలో పోలీసులు అనుసరించిన విధానంపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది.

# జగన్ ప్రజాబలం చూసి పవన్‌కు అసహనం పెరుగుతోంది: మంత్రి జోగి రమేష్



**విజయవాడ,అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జగన్ ప్రజాబలం చూసి జనసేన నేత పవన్ కల్యాణ్‌కు రోజు,రోజుకు అసహనం పెరిగిపోతుందని ఏపీ మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు. గురువారం వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రమేష్ తీవ్ర స్వరంతో పవన్‌పై విరుచుకుని పడ్డారు. జగన్ వారాహి యాత్రకు పెడనలో పట్టుమని రెండువేల మంది జనం రాలేదన్నారు. టీడీపీ, జనసేన కార్యకర్తలు కలిసి వచ్చిన జనంలేరన్నారు. అవనిగడ్డలో జగన్‌ది ఫ్లాప్‌షో అన్నారు. వంగవీటి రంగాని ఘోరంగా నరికి చంపిన వారిని పవన్ భుజాన వేసుకొని మోస్తున్నారు. మీలాంటి వారిని ప్రజలు నమ్మరుగాక నమ్మరు. చంద్రబాబు,పవన్,మరి కొందరు బ్రోకర్లు పావలాలు పంచుకున్నారు. పవన్ వారాహి యాత్ర మాట్లాడుతుంటే కొల్లు రవీంద్ర ఇతర టీడీపీ నేతలు కిందపడి ఉండాల్సి వచ్చిందన్నారు. కాపు ప్రజలకు దమ్ము ధైర్యం ఉందన్నారు. చంద్రబాబు పాలన అవినీతి రాజ్యం అంటూ గతంలో పవన్ మాట్లాడారు. టీడీపీ ప్రజాద్రోహి అన్నారు. ఆ సందర్భంలో టీడీపీ ఏమీ వాగిందో, సామాజిక మాధ్యమాల్లో ఏం రాయించిందో పవన్‌కు గుర్తులేక పోతే కాపులందరికి గుర్తుందన్నారు. పౌరుషానికి ప్రతీక కాపులన్నారు. పవన్ ముఖ్యమంత్రి కావాలంటే తమ రక్తం ఎక్కించుకోవాలన్నారు,పవన్ వాళ్ళతో అంటకాగుతున్న తరువాత వాళ్ళు ఇదేమాట అన్నారు. ఇవన్ని కాపులు గమనిస్తున్నారన్నారు. మొన్న రాజమండ్రి జైల్లో పవన్ ఏం చేసి, చంద్రబాబును కలుసుకున్నారోగాని,కాపులు మాత్రం దమ్ము, ధైర్యంతో ఉన్నారన్నారు. వాళ్ళు పవన్ లాగా వ్యవహరించరన్నారు. పెడనలో అటెన్షన్ ప్లే చేయాలని జనసేన అధినేత పవన్ తీవ్రంగా ప్రయత్నించారన్నారు. సినిమా స్టైల్లో రాళ్ళదాడి జరగబోతుంటూ డైలాగులు వేసారన్నారు. తీరా చూస్తే సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మండిపడ్డారు. టీడీపీ, జనసేన కలిసినా రెండువేలమందిని కూడా సభకు తెచ్చుకోలేకపోయారన్నారు. పవన్ భారతీయుడో,రష్యావాడో తెలియదు. రష్యా వాడైతే ఏపీ రావాలంటే కచ్చితంగా పాస్‌పోర్టు కావాల్సిందే అన్నారు. పేదల పక్షాన జగన్,పెత్తందార్ల పక్షాన పవన్,చంద్రబాబు ఉనా న్నరన్నారు. చంద్రబాబు పని అయిపోయిందని పవన్ చెప్పుతున్నారు. టీడీపీ వారు ఇప్పటికైనా మైండ్‌సెట్ మార్చుకోవాలన్నారు.

# వైఎస్సార్సీ రౌడీమూక దాడిని ఖండిస్తున్నాం: అచ్చెన్నాయుడు

**అమరావతి, అక్టోబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాస్వామ్య మూలాలను జగన్‌మోహన్‌రెడ్డి ధ్వంసం చేస్తున్నారని, అణచివేతే రాజ్య విధానంగా పాలన సాగిస్తున్నారని ఎపి తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు.. ప్రజా నాయకుడు చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ ఆయన సతీమణి భువనేశ్వరికి సంఘీభావం తెలిపేందుకు పాదయాత్రగా వస్తున్న తెదేపా కార్యకర్తల నారాయణ మీద వైకాపా రౌడీమూక దాడి చేయటం దుర్మార్గం అన్నారు.. నంద్యాల నుంచి పాదయాత్రగా వస్తున్న నారాయణపై పల్నాడు జిల్లా వినుకొండ మండలం విఠంరాజుపల్లి వద్ద ఇద్దరు వైకాపా రౌడీమూక విచక్షణారహితంగా దాడిచేశారన్నారు. తీవ్రగాయాలపాలైన నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని అన్నారు. అతనికి జరగరానిది జరిగితే ఎవరిది బాధ్యత అని ప్రశ్నించారు. అసలు నారాయణ చేసిన తప్పేంటి అని అన్నారు.. జగన్‌రెడ్డిలా విధ్వంసాలకు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడా? అని అన్నారు. గతంలో చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలని భగవంతుడిని ప్రార్థించేందుకు ఆలయాలకు వెళ్తున్న టిడిపి నేతలను కూడ ఇలాగే అడ్డుకున్నారని అన్నారు. పలువురు నేతలను హౌస్‌అరెస్టులు చేశారన్నారు. జగన్‌రెడ్డి చర్యలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉన్నాయన్నారు. టిడిపి కార్యకర్తపైదాడి చేసిన వైకాపా రౌడీమూకపై పోలీసులు తక్షణమే చర్యలుతీసుకోవాలని, కేసు నమోదు చేయాలని అన్నారు.

# ఇస్రో శాస్త్రవేత్తలకు ఇతర రాష్ట్రాల్లోనూ సన్మానాలు

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 5 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 ఘన విజయంతో షార్ శాస్త్రవేత్తలకు ఇతర రాష్ట్రాల్లోనూ ఘనస్వాగతాలు లభిస్తున్నాయి. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు-2023లో భాగంగా రెండోరోజు గురువారం తమిళనాడు, ఒడిస్సాలలోని పలుచోట్ల షార్ శాస్త్రవేత్తలకు సన్మానించారు. తమిళనాడు విల్లుపురంలోని ఐఎఫ్ఇటి ఇంజనీరింగ్ కాలేజిలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇక్కడ కళాశాల ముందు ఇస్రో రాకెట్లతో భారీ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. కళాశాల లోపల భారీ వేదికతో పాటు పెద్దసంఖ్యలో అక్కడి ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఇస్రో శాస్త్రవేత్తలు మాటాడుతూ రాకెట్లు, ఉపగ్రహాల వల్ల దేశాభివృద్ధికి జరుగుతున్న ఉపయోగాల గురించి వివరించారు. ప్రత్యేకించి జాబిల్లి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ జరిగిన విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యంతో పాటు స్థానిక ప్రముఖులు శాస్త్రవేత్తలను సన్మానించారు. ఒడిస్సాలోని పూరీ జగన్నాథ్ సంస్కృత విశ్వవిద్యాలయంలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు గత రెండు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. అక్కడకు హాజరైన శాస్త్రవేత్తలకు ఎదురెళ్లి విద్యార్థులు, అధ్యాపకులు ఘనస్వాగతం పలికారు. సంస్కృత విశ్వవిద్యాలయంలో అందంగా అలంకరించి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే తమిళనాడులో ఉన్న కోయంబత్తూరు కొంగునాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజిలో కూడా ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలలో షార్ శాస్త్రవేత్తలను సన్మానించారు. ఈ కార్యక్రమాలు మరో రెండురోజుల పాటు కొనసాగనున్నాయి. శ్రీహరి కోటలో గురువారం విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆసక్తిగా తిలకించారు.



ఒడిస్సా అంతరిక్ష వారోత్సవాల్లో పాల్గొన్న షార్ శాస్త్రవేత్త

# చంద్రబాబు మెప్పుకోసమే పరిటాల సునీత డ్రామాలు

## 8న ధర్మసంకల్ప సభను జయప్రదం చేయండి: ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**అనంతపురం, అక్టోబర్5, ప్రభాతవార్త బ్యూరో:** వివిధ కేసులపై అరెస్ట్ అయిన దివంగత టిడిపి నేత పరిటాల రవి జైలులో ఉన్నప్పుడు మాజీమంత్రి పరిటాల సునీత ఎప్పుడూ ధర్నాలు చేయలేదని, తనపై అక్రమంగా కేసులు బనాయించారని ఎప్పుడూ ధర్నాలుచేయలేదని, అలాంటిది ప్రజా ధనాన్ని దోచుకున్న చంద్రబాబును అరెస్ట్ చేస్తే ధర్నాలుచేసి వెంటనే విడుదల చేయాలని పరిటాల సునీత అడగడం విడ్డూరంగా ఉందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల ఎందుకు ఆంధ్రకు జగనే కావాలని కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ, కేవలం చంద్రబాబు మెప్పు కోసమే పరిటాల సునీత డ్రామాలు అడుతోందని, ఇప్పటికైనా వాస్తవంలోకి వచ్చి చంద్రబాబు ప్రజలకు చేసిన మేలు చెప్పుకోవాలని,లేదా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పేదో చెప్పాలన్నారు. 25 యేళ్ళపాటు ప్రజలను నమ్మించి గొంతుకోశారని, తప్పు చేశాడు కాబట్టే జైలుకెళ్ళాడన్నారు. గత ప్రభుత్వంలో ప్రకాష్ రెడ్డి అనే వాడిని 5 యేళ్ళపాటు రామగిరిలోకి అడుగు పెట్టనివ్వలేదని, కుంటిమద్ది నుండి అలాగే వెనక్కు పంపించారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుండి వర్షాలు మొదలయ్యాయని, అయితే మహానుభావుడు లోకేష్ పాదయాత్ర చేపట్టినప్పటి నుండి వర్షం రాకుండా ఆగిపోయిందని, తిరిగి చంద్రబాబును జైలుకు పంపించినతరువాతే వర్షాలు మొదలయ్యాయని ఎద్దేవా చేశారు. గత 25 యేళ్ళుగా లేని విధంగా శాంతిభద్రతలు చాలా ప్రశాంతంగా ఉన్నాయని, చాలా గ్రామాల్లో మహిళలు భయంభయంగా గడిపి రోజులు చాలా ఉన్నాయన్నారు. భర్తబయటకు వెళితే భార్య భయపడే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ఈ నెల 8వ తేదిన నిర్వహించే ధర్మ సంకల్ప సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రబాబు హయాంలో జరిగిన దోపిడి, న్యాయవ్యవస్థలో ఆధ్వర్యంలో జరగుతున్న పరిణామాలు గమనించాలని, ప్రజలతీర్పు కోసం ఈ నెల 8న అనంతపురంలో ధర్మసంకల్ప సభ పేరుతో భారీ ర్యాలీ చేపడుతున్నామన్నారు. ఈ ర్యాలీకి పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



పూతరేకులు, కూరగాయలతో..

# 'ఐయామ్ విత్ సిబిఎన్'అంటూ.. చంద్రబాబుకి రైతుల మద్దతు: మాజీ ఎమ్మెల్యే బండారు

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 5, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో 23వ రోజు రావులపాలెంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఆత్రేయపురం మండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో కలిసి రైతులు కూరగాయలతో, చిరు వ్యాపారులు పూతరేకులతో 'ఐయామ్ విత్ సిబిఎన్' అని చంద్రబాబు నాయుడికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ అన్ని వర్గాల వారు అధినేతకు మద్దతు తెలియజేస్తున్నారని అన్నారు. సాధారణంగా ఎవరినైనా అరెస్టు చేసి జైలుకు పంపితే అతని యొక్క అవినీతి మరింత బయట పడుతుందని, కానీ చంద్రబాబు విషయంలో ఆయన విజన్, అభివృద్ధి బయటపడి రాష్ట్ర, దేశవిదేశాల నుండి మద్దతు పెరిగి నిరసనలు వెల్లువెత్తుతున్నాయని, అది చంద్రబాబు యొక్క గొప్పతనమని బండారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో పాటు రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి దశ మాస్టర్‌ప్లాన్ పనులకు ప్రాధాన్యత ఇవ్వండి

## 'ద్రోణ' ప్రతినిధితో ధర్మకర్తల మండలి సమీక్ష

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతిపాదనలు పరిశీలనలకే పరిమితమౌతున్న మాస్టర్ ప్లాన్ పనుల్లో మొదటి దశ పనులకు ప్రాధాన్యత ఇచ్చి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన దేవాలయాల్లో మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు సంబంధించి ప్రభుత్వం 'ద్రోణా కన్సల్టెన్సికి' బాధ్యతలు అప్పగించారు. వారు ఏ ఆలయంలో ఏమేమి ఎక్కడెక్కడ ఉండాలనే అంశాలను పరిశీలించి ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి అందిస్తారు. ఈ నేపథ్యంలో గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో 'ద్రోణ కన్సల్టెన్సి' ఈ ప్రాంత ప్రతినిధి శ్రీకర్ ప్రతిపాదనలు తెచ్చారు. దీనిని దేవస్థానం పరిపాలనా భవనంలోని సమావేశం హాలులో దేవస్థానం అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ధర్మకర్తల మండలి చైర్మెతో సమీక్షించారు.

**మూడు దశల్లో మాస్టర్ ప్లాన్:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో 2016లో ప్రతిపాదించిన మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి తెలుగుదేశం ప్రభుత్వంలో హైదరాబాదుకు సంబంధించిన ఓ కన్సల్టెన్సికి బాధ్యతలు అప్పగించారు. ఆ కన్సల్టెన్సి రూపొందించిన ప్రతిపాదనలను నిపుణుల కమిటి కూడా పరిశీలించి పలు మార్పులు చేర్పులకు సమీక్షించారు. 2019లో ప్రభుత్వం మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయం మాస్టర్‌ప్లాన్ అటకెక్కింది. తరువాత మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి ప్రస్తుత ప్రభుత్వం ముంబాయిలోని 'ద్రోణ కన్సల్టెన్సికి' రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లో మాస్టర్ ప్లాన్‌లను రూపొందించే బాధ్యతను అప్పగించారు. నాలుగేళ్ళలో మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి పరిశీలనలకే పరిమితమౌతుంది. ఈనేపథ్యంలో గురువారం ద్రోణ కన్సల్టెన్సి ప్రతినిధి శ్రీకర్ ప్రతిపాదనలు తెచ్చారు. వాటిని కంప్యూటర్లలో ప్రదర్శించారు. మూడు దశల్లో ప్రణాళికలు రూపొందించారు. మొదటి దశలో తేరువీధికి సమీపంలోని బిక్షాల గాలిగోపురం, శివయ్య గోపురం, మోక్ష గోపురం వరకు రూపొందించారు. ఇందులో గేట్‌లు, రాహుకేతుదోష నివారణ టిక్కెట్లుకు సంబంధించిన క్యూకాంప్లేక్సులు, కార్‌పార్కింగ్, జలవినాయక ఆలయం నుంచి దూర్జటి కళాప్రాంగణం వరకు రాహుకేతుదోష నివారణ పూజల మండపాలు డ్యూయల్ భవనాలు అంటే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ సందర్భంగా నిర్వహించుటకు లేని సమయంలో ఒకే సారి 600 మందికి పూజలు నిర్వహించుటకు మండపాలు నిర్మించుటకు ప్రతిపాదించారు. ఇందుకు సంబంధించిన అంశాలను ప్రదర్శించారు.

**రెండవ దశలో స్వర్ణముఖి 3వ దశలో లోబావి ఆధునీకరణ:** మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా రెండవ దశలో స్వర్ణముఖి పరిసరాల్లో అభివృద్ధి ఆధునీకరణను రూపొందించారు. 3వ దశలో లోబావి ఆధునీకరణ పనులను ప్రతిపాదించారు. ఇందులో భాగంగా త్రినేత్ర అతిథి గృహం నుంచి గంగా సదన్ వరకు కొత్తగా రోడ్డును ప్రతిపాదించారు. అలాగే లోబావిలో పరిపాలనా భవనాలు,అన్నదాన మండపాలను రూపకల్పన చేసారు. వాటిని పరిశీలించిన మీదట ఒకే చేస్తే దేవాదాయశాఖ కమిషనర్‌తో చర్చిస్తారు. తరువాత సంబంధిత మంత్రితో సమీక్షించి అంచనాల ప్రతిపాదనలు రూపొందిస్తారు. వీటిని పరిశీలించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రస్తుతం మొదటి దశ పనులకు అమోదించారు. యుద్ధ ప్రాతిపదికపై పనులను ప్రారంభించుటకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమీక్షల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ కె.వి సాగర్‌బాబు, ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇలు కిషోర్, రాజేశ్వరి, శోభారాణి, మురళి, ఎఇఓ ఏకే ధనపాల్, డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి సమీక్షిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

# 'జగనన్న ఆరోగ్య సురక్ష 'ను సద్వినియోగం చేసుకోవాలి

## కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత



**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 5, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పిలుపునిచ్చారు. గురువారం రాజమహేంద్రవరం రూరల్ మండలం మురమండ -2 గ్రామ సచివాలయంలో ప్రజలకు వైద్య సేవలందిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత , వైద్యాధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విచ్చేసిన వారికి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని స్వయంగా పరిశీలించారు. రక్తహీనతను నివారణకు ఐసీడీఎస్ ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని రుచి చూశారు. కలెక్టర్ స్వయంగా దగ్గరుండి వృద్దులకు కళ్ల జోళ్లను అందించారు. అనంతరం వైద్యం కోసం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుకు వచ్చిన పలువురుతో కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. శిబిరం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, ఓపి రిజిస్ట్రేషన్, స్పాట్ రిజిస్ట్రేషన్, ఐటి రూమ్, వైద్యుల కేటాయింపు, ల్యాబ్, వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ సహాయ కేంద్రం, వైద్యుల గదులు, మందులిచ్చే కౌంటర్, న్యూట్రిషన్ స్టాల్, కంటి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి, రోగులతో మాట్లాడి వారి సమస్యలు తెల్సుకున్నారు. కళ్లద్దాలను పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల్లో రక్తహీనతను నివారణకు వైద్యులు చెప్పిన సూచనలు పాటించాలని, ఇందుకోసం మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్‌వాడీ కేంద్రాలు ద్వారా పౌష్టికాహారం అందిస్తుందని ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన చిన్నారి తల్లికి బాలుడు ఎదుగుదలకు అవసరమైన పౌష్టికాహారం ఎలా అందించాలనే అంశంపై పలు సూచనలు ఇచ్చి, ఐసిడిఎస్ పిడికి పలు ఆదేశాలు జారీ చేశారు. టోకెన్లు జారీకి చెందిన నూతన మాడ్యుల్ ఇవ్వడం ఆమేరకు టోకెన్లు జారీ చేయాలని స్పష్టం చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజల ఆరోగ్య వివరాలను తెల్సుకోవడానికి జిల్లా వ్యాప్తంగా ఇంటింటి సర్వేని నిర్వహించడం జరిగిందన్నారు. అయితే నేరుగా శిబిరానికి వచ్చిన వారికి కూడా టోకెన్లు జారీ చేసి ఆరోగ్య డేటా ఎంట్రీ పూర్తి చెయ్యాలన్నారు. ఇంటి వద్దే ఏడు రకాల పరీక్షలను నిర్వహించి హెల్త్ ప్రొఫైల్‌లో వార వివరాలను నమోదు చేసి, అవసరమైన వారికి కేస్ షీట్లను రూపొందించినట్లు తెలిపారు. కంటి పరీక్షలను కూడా నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలను కూడా అందజేస్తామన్నారు. ప్రతీ గ్రామంలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, నిర్ణిత సమయం కేటాయించి, వారికి వైద్యం అందిస్తున్నట్లు ఏపి గ్రీనింగ్ సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ తెలిపారు. ప్రతీ శిబిరంలో ఇద్దరు పిహెచ్‌సి వైద్యులతో పాటు మరో ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు కూడా వచ్చి ఈ శిబిరాల్లో వైద్యాన్ని అందిస్తారని ఆయన తెలిపారు. వైద్య శిబిరాల్లో ఇసిజితో సహా మొత్తం 14 రకాల పరీక్షలను నిర్వహించి, 105 రకాల మందులను ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఓ డాక్టర్ ఎన్ సనత్ కుమారి, ఐసీడీఎస్ పిడీ డాక్టర్ కె.విజయలక్ష్మి, రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్, జిల్లా క్షయ, ఎయిడ్స్ నివారణా అధికారి డాక్టర్ ఎన్.వసుంధర, డాక్టర్ ఆనంద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్షతో పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం: సామినేని

**జగ్గయ్యపేట, అక్టోబర్ 5, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలో ప్రజల ఆరోగ్య సంరక్షణకోసం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధిక ప్రాధాన్యతనిస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టి పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, తిరుమల తిరుపతి పాలకవర్గ సభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండంలోని తొర్రగుంటపాలెం అర్బన్ హెల్త్ సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ముంగిటకు మెరుగైన వైద్యం తీసుకురావటం ప్రధాన లక్ష్యంగా, తన తండ్రి డాక్టర్ వైఎస్ఆర్ అందించిన స్ఫూర్తితో ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వైద్యనిపుణుల పర్యవేక్షణలో వైద్యపరీక్షలు నిర్వహిస్తూ, ఉచితంగా ఔషధాలు పంపిణీచేస్తున్నట్లు ఉదయభాను అన్నారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కెడిసిసి బ్యాంక్ మాజీచైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, విజయవాడ శ్రీదుర్గామాత ఆలయ డైరెక్టర్ నంబూరి రవి, కౌన్సిలర్లు కొలగాని రాము, నూకల సాంబ, గింజుపల్లి వెంకట్రామయ్య, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్రరావు, ప్రభుత్వవైద్యశాల అభివృద్ధి కమిటి సభ్యులు కఠారి హరిబాబు, వైద్యాధికారులు షేక్ సైల, వి మోతిబాబు, సి సీతారామ్, బి రాజ్‌కుమార్ తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ ప్రతినిధులు ప్రభుత్వవిప్ ఉదయభానును కలుసుకుని ఆత్మీయ సత్కారం చేశారు. కార్యక్రమంలో కెభరద్వాజ్, షేక్ కాలేశా, బోనం ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

**1100ల మందికి రాజన్న అన్నదానం:** దివంగత సిఎం డాక్టర్ వైఎస్ఆర్ ఆశయస్ఫూర్తితో జగ్గయ్యపేట పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పార్టీ కార్యాలయం వద్ద 65 రోజుల క్రితం ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుండగా గురువారం వెజ్‌బిర్యాణీ, ఆలూకూర్మా, గోంగూర చట్నీలతో ఉచిత భోజనం పంపిణీచేశారు. ప్రభుత్వవిప్ ఉదయభాను స్వయంగా పాల్గొని పేదలు, కార్మికులకు వడ్డించారు. బుధవారం చేపల కూరలు వడ్డించి పేదల క్షుద్బాధను తీర్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**పిచ్చిచెట్ల తొలగింపు:** జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లోగల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో పెరిగిపోయిన పిచ్చిమొక్కలు, పొదలు, అడ్డదిడ్డంగావున్న రాళ్ళను ప్రభుత్వవిప్ ఉదయభాను సొంత ఖర్చుతో జెసిబి ఏర్పాటుచేసి తొలగింపజేశారు. 600ల మంది విద్యార్థినులు ఈపాఠశాలలో చదువుతుండగా వారి సంక్షేమం కోసం గురువారం అప్పటికప్పుడే జెసిబిని ఏర్పాటుచేసి పాఠశాల ప్రాంగణమంతా పరిశుభ్రం చేయించారు.



జగనన్న ఆరోగ్య సురక్ష కిట్స్ పంపిణీచేస్తున్న ఎంఎల్ఏ సామినేని ఉదయభాను.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ

నెం.35/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు తేది: 04.10.2023

పల్నాడు జిల్లా, ఎడ్లపాడు మండలంలోని చెంఘీస్ ఖాన్ పేట గ్రామము నందలి కుమ్మరి చెరువు యొక్క మరమ్మతులు చేయుటకు రూ.7.37 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరడమైనది. టెండరును దాఖలు చేయుటకు తేది: 06.10.2023 నుండి 20.10.2023 సా.5గం.వరకు.ప్రైస్‌బిడ్ తెరువబడు తేది: 21.10.2023 ఉ.11.00గం.లకు. తదుపరి వివరాలను www.tender.apeprocurement.gov.in లో పొందగలరు. ఫోన్ నెం.0863-2234193.

సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, నీటిపారుదల విభాగము, గుంటూరు.

DIPR.No. 11152/CL/Advt/1/1/2022-23 తేది: 05.10.2023

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, అయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు. నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు. షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(b) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(c) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(d) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-10-23) అక్కయ్యపాలెం జీఎల్; PI90GOL5071594, 5089419. అమలాపురం మైన్ రోడ్ జీఎల్; P5T2GOL5079488, 5094092. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్; P570GOL5107730. డాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL5108740, 5108803, 5114510. ఏలూరు వసంత్ మహల్ స్ట్రీట్ జీఎల్; P566GOL5083287, 5083344, 5089898, 5089841, 5090691. (14-10-23): గాజువాక; P5N7GOL5106493. జంగారెడ్డిగూడెం ఏలూరు మైన్ రోడ్ జీఎల్; PU29GOL5094477. (16-10-23) కంచర పాలెం జీఎల్; PI54GOL5071167, 5090638, 5090709. కాసీబుగ్గ కేటీ రోడ్ జీఎల్; P6X9GOL5079173. కూర్మన్నపాలెం జీఎల్; PI57GOL5082899. కర్నూల్ గాంధీ నగర్ జీఎల్; P482GOL5083729, 5083849. మధురవాడ జీఎల్; PI93GOL5090090. (17-10-23): మార్కాపూర్; PW03GOL5089939. నెల్లూర్; P468GOL5089575, 5094365. నెల్లూరు జీఎ; P19IGOL5072732, 5079427, 5091890, 5107088. కొత్త గాజువాక జీఎల్; PI53GOL5105760, 5113519. పాత గాజువాక జీఎల్; PB47GOL5073875, 5072078, 5072344, 5072594, 5072403, 5106368, 5106060. (18-10-23) పెద్దవాల్తేర్ జీఎల్; PI56GOL5083126, 5113622. పెందుర్తి జీఎల్; PI92GOL5106893. పీలేరు కడప రోడ్ జీఎల్; P6U9GOL5079334. రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; P6Y3GOL5105459, 5105587, 5105245. (19-10-23) శ్రీకాకుళం రామ లక్ష్మణ జీఎల్; P525GOL5084357, 5084242, 5084447, 5084716, 5084633, 5094607, 5094665, 5093916. శృంగవరపు కోట కస్పా వీధి జీఎల్; P25WGOL5104818, 5105043. తణుకు; P6I4GOL5096546, 5096375, 5107239, 5107419, 5107632. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8GOL5070067, 5091708. విజయవాడ అజీత్ సింహ్ నగర్ జీఎల్; PLB9GOL5073376, 5073617, 5073754, 5090651, 5090748. (20-10-23) విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3GOL5114037, 5113660. VIZAG; P408GOL5084918, 5098864, 5107536. వైర్లెస్ గోపాలపట్నం జీఎల్; PB91GOL5105562, 5106823, 5106745. విజయనగరం ఏ జీ రోడ్ జీఎల్; P470GOL5075142, 5075461, 5075593, 5075896, 5075670, 5075323, 5083173, 5083331, 5082709, 5082847, 5083903, 5083701, 5088489, 5097792.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త


రాజకీయవేత్తలు ఎక్కడైనా ఒక్కటే. నదులు లేనిచోట వంతెనలు నిర్మిస్తామని హామీ ఇస్తారు.

-నికిటా కృశ్చేవ్

# వ్యయం మూరెడు, వ్యర్థం బారెడు

శక్తికిమించిన సహాయంకానీ, సహకారం కానీ చివరకు కార్యక్రమాలు చేయడం అంత శ్రేయస్కరం కాదు. మోయలేని భారం తలకెత్తుకుంటే అసలుకే మోసం వస్తుందనే విషయాన్ని విస్మరించకూడదు. చరిత్రలో ఎన్నో సందర్భాల్లో ఎందరో పెద్దల విషయంలో ఇది రుజువు అయింది. ఏదో ఒకటి రెండు సందర్భాల్లో అంటే అర్థంచేసుకోవచ్చు. కానీ అదే పనిగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా నమ్మిన కాడికి అప్పుతెచ్చి ఇష్టానుసారంగా వెచ్చిస్తుంటే అది వ్యక్తికి కానీ, సంస్థకు కానీ ప్రభుత్వానికికానీ ఏదో ఒక నాటికి చేతులెత్తక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. ఇదేమీ కొత్త విషయం కాదు. ఎన్నో సంస్థలు, కుటుంబాలు, వ్యక్తులు ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొంది ఆ బాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. దివాలాకు సంకేతం ఆస్తులు కుదువ బెట్టుకోవడం, అమ్ముకోవడం అవి కూడా ఆవిరైపోయిన తర్వాత చివరి అంకమే దివాలా. దివాలా అనేది వ్యక్తి విషయంలో తీవ్రంగా పరిగణిస్తారు. ఒకరకంగా సమాజ బహిష్కరణకు గురైనట్లే. దివాలా తీసిన వ్యక్తిని కానీ, కుటుంబాన్ని కానీ సమాజం ఎలా చూస్తుందో వేరే చెప్పక్కర్లేదు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటురాష్ట్రాల పాలకులు ఇష్టానుసారంగా అప్పుల మీద అప్పులు తెచ్చుకుంటున్నారు. కార్యక్రమాలకు హద్దూపద్దు లేకుండా వెచ్చిస్తున్నారు. ఒకనాడు మిగులు నిధులతో ఉన్న రాష్ట్రాలు ఎన్నో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీకే యేటా వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఇక పన్నుల మీద పన్నులు వేసి ప్రజల నడ్డి విరిచే కార్యక్రమం నిరాటంకంగా జరుగుతున్నది. ఫలితంగా అదుపు లేకుండా ధరలు పెరిగిపోతున్నాయి. సంక్షేమ కార్యక్రమాల పేరుతో చేస్తున్న వ్యయం ఎటు దారితీస్తుందోననే ఆందోళనలు ఆర్థికనిపుణులే వ్యక్తం చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలు కూడా ఇందుకు భిన్నంగా లేవు. మనది సంక్షేమ ప్రభుత్వమే. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. దారిద్ర్య రేఖకు దిగువనున్న లక్షలాది మంది నిరుపేద బడుగు, బలహీన వర్గాలకు చేయూత నివ్వాల్సిందే. వారికి అన్నిరకాల సహకారాలు అందించాల్సిందే. ఇందులో మరో వాదనకు తావేలేదు. ప్రజాస్వామ్యవాదులు ఎవరూ దీనిని వ్యతిరేకించరు. వ్యతిరేకించలేరు కూడా. కానీ వారి పేరుమీద జరుగుతున్న దోపిడీ మాటేమిటి? వారిని చూపి జరుగుతున్న వేలాది కోట్ల రూపాయలు దేశవ్యాప్తంగా దోపిడీకి అప్పగించడం ఎంతవరకు సమంజసం? వేలాది కోట్ల రూపాయలు అప్పుతెచ్చుకుంటున్న డబ్బులు ఇలా దుర్వినియోగం కావడం ఎంతవరకు న్యాయమో పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గ్రామీణాభివృద్ధి శాఖ దేశవ్యాప్తంగా ఇప్పటికే లక్షలాది కోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించారు. వెచ్చిస్తున్నారు. అసలు ఏ పద్దుకింత ఎన్ని లక్షల కోట్లు వెచ్చించారో అధికారులకే లెక్కలు దొరకని పరిస్థితి. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కోట్లాది మంది కుటుంబాలను ఆదుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వారిని ఆ దుర్భర పరిస్థితుల నుంచి దాటించామని అంకెలతోసహా వెల్లడిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలనే తీసుకున్నా గ్రామీణాభివృద్ధి శాఖ లెక్కల ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువనున్న వారి సంఖ్య ఇరవైశాతానికి మించదని స్పష్టం చేస్తున్నారు. కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో కానీ, దేశవ్యాప్తంగా కానీ నిరుపేదలకు ఇచ్చే తెల్లకార్డుల సంఖ్య చూస్తే దారిద్ర్యరేఖ దిగువనున్నవారి సంఖ్య ఎనభైశాతానికిపైగా ఉంటుంది. ఇంకా కార్డుల కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారు. రెండూప్రభుత్వ విభాగాలే. ఒకదానికొకటి పొంతన ఉండదు. ఇందులో ఏది సత్యం, ఏది అసత్యం అన్న విషయం పాలకులకు తెలియంది కాదు. దేశవ్యాప్తంగా ఎన్నివేల కోట్ల రూపాయలు యేటా దళారుల కైవసం అయిపోతున్నదో అంతుబట్టదు. బినామీ కార్డులు ఏరివేతకు గతంలో శ్రీకారం చుట్టారు. లక్షలాది బోగస్ కార్డులు బయటపడ్డాయి. ప్రభుత్వం ఇచ్చే పెన్షన్‌లు, బియ్యం ఒకటేమిటి సంక్షేమ కార్యక్రమాల్లో జరుగుతున్న దోపిడీ అంతా, ఇంతా కాదు. దళారుల పాత్ర గురించి ఇక్కడ ప్రస్తావించక తప్పదు. ఇదంతా అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. అనర్హులను ఏరివేయలేని నిస్సహాయ పరిస్థితి. దళారులను అరికట్టలేని దౌర్భాగ్యపరిస్థితి. ఈ కార్యక్రమంలోనే కాదు దళారులు అన్ని కార్యక్రమాల్లోనూ భాగస్వాములు అవుతున్నారు. వ్యవసాయరంగంలో అయితే చెప్పలేని పరిస్థితి. రైతులకు ఏమాత్రం గిట్టుబాటుకాపోయినా దళారులకు మాత్రం కల్పతరువుగా మారిపోతున్నది. లాభాల కోసం వ్యాపారులు వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్ల కోసమే దళారులు ఉన్నారనేది కూడా నిజం. అలా వారు వ్యవహరిస్తే పెద్దగా తప్పుపట్టలేని పరిస్థితి. నెలనెలా వేలాది రూపాయలు ప్రజాసొమ్మును జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న అధికారులను ఏమనాలి? అన్నింటికంటే ముఖ్యంగా దీన్ని పెంచి పోషిస్తున్న రాజకీయ నేతలను నిలదీయాలి. గతంలో పాలకులు వీరిని ప్రోత్సహించడంతో ఎన్నో పవిత్ర ఆశయాలతో ప్రవేశపెట్టిన పథకాలు నీరుగారిపోయాయి. ఆ లోటుపాట్లను సరిదిద్దుకొని ప్రజాసొమ్ము పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉంది. ఏదిఏమైనా ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాల్లోనూ దళారుల పాత్రను నిర్మూలించేందుకు రాజకీయాలకు అతీతంగా నేతలు అందరూ నడుం కడితేతప్ప మాటల్లోని సంక్షేమం చేతల్లోకి రాదు. ఆశించిన ఫలితాలు దక్కవు.

ఉన్నత స్థానానికి ఎదగడానికి సాధనంగా ఉపయోగపడటమే రాజకీయాల లక్షణం.



శామ్యూల్ జాన్సన్

గొప్ప గొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.



సిసిరో

## ప్రజావాక్కు



### అపరిష్కృతంగా కావేరి వివాదం

కావేరి నదీ జలాల పంపిణీపై సుదీర్ఘకాలంగా ఇరుగుపొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకల మధ్య వివాదం కొనసాగుతుంది. కావేరి బోర్డు తాజా ఆదేశాల కారణంగా ఈ వివాదం మరింత వేడెక్కింది. కావేరిజలాలు కర్ణాటకకుఎంతో అవసరం. ముఖ్యంగా బెంగళూరు నగరంలోని 1.4కోట్ల మంది తాగునీటి అవసరాలను తీర్చేది కావేరి నదిజలాలే. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండటంవల్ల కర్ణాటకవాటాను పెంచడానికి బదులు కోత విధించడం అన్యాయమని కన్నడ ప్రజల వాదన. కర్ణాటక ప్రభుత్వం కావేరినీటిని విడుదల చేయకపోతే తమిళనాడులోని డెల్టా ప్రాంతంలో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతాయని తమిళనాడు రైతాంగం ఆందోళన చెందుతున్నారు. ఇరు రాష్ట్రాల నీటి యాజమాన్య బోర్డు నిర్ణయాలను ఇరువురూ వ్యతిరేకిస్తున్నారు. ఈ సమస్యకు పరిష్కారం లేదా?

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### జవాన్ల సేవలు మరువరాదు

రాత్రనక,పగలనక ఎండనక,వాననక,చలి అనక అనుక్షణం భారతదేశం రక్షణకై అలుపెరుగని పోరాటం సల్పుతూ తుపాకి గుండ్లకు ఎదురొడ్డి కోట్లాదిమంది దేశ ప్రజానీకానికి శత్రువుల నీడ కూడా తాకకుండా చేస్తున్న మన వీర జవాన్ల త్యాగనీరతిని మనమెప్పుడు మరచిపోకూడదు. పెడచెవిన పెట్టకూడదు. ఒక విధంగా చెప్పాలంటే మన తల్లిదండ్రులతో సమానంగా మనవీర జవాన్లను ఆదరించాలి. శత్రు దేశాలతో జరిగే యుద్ధ రంగంలో కాలుమోపి, సమరభేరి మ్రోగించి తమపరాక్రమాన్ని, ప్రతాపాన్ని ప్రదర్శించేందుకు ఎల్లవేళలా ఉద్రిక్తులయ్యే మన వీరజవాన్ల తెగువ,అంచెలంచెల దేశభక్తికి ప్రతిఒక్కప్రజానీకం శిరస్సు వంచి శతకోటి నమస్కారాలు తెలియచేయాలి.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### కబ్జాలను అరికట్టండి

గతకొన్నేళ్లుగా పలువురు చెరువులను ఆక్రమించుకుంటున్నారు. యంత్రాలు పెట్టి చదును చేసి నిర్మాణాలను చేపడుతున్నారు. భూముల ధరలు పెరగడంతో చివరికి రహదారులను కూడా కబ్జా చేసి దారుణాలకు పాల్పడుతున్నారు. కబ్జా కారణంగా చాలా సమస్యలు ఎదురవుతున్నాయి. వర్షాకాలంలో ఈ కబ్జాల కారణంగా పైప్‌లైన్‌లు పగిలిపోయి నీరంతా బయటకు వస్తుంది. దీంతో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానిక అధికారులు సర్వే చేసి ఆక్రమణలను తొలగించాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### ప్రభుత్వం చొరవ చూపాలి

తెలంగాణ రాష్ట్రంలో టీచర్ల బదలీలు, ప్రమోషన్లు ప్రహసనంగా మారాయి.ఒకే రాష్ట్రంలో ఒకమల్టీజోన్‌లో ప్రమోషన్లు నిలిచిపోగా మరొక మల్టీజోన్‌లో జరుగుతున్నాయి. హైస్కూల్ విద్యలో కీలక పర్యవేక్షక అధికారులు అయిన గెజిటెడ్ హెడ్‌మాస్టర్ పోస్టులు రెండో మల్టీజోన్‌లో 750 వరకు ఖాళీగా ఉన్నాయి. విద్యాశాఖలో ఇన్నిపోస్టులు ఏళ్లతరబడి ఖాళీగాఉంటే అనుకున్న ఫలితాలు ఎలాసాధ్యం అవుతాయి? ఎలిమెంటరీ విద్యలో కీలక పర్యవేక్షక అధికారులు అయిన ఎంఈవో వ్యవస్థ సరైన సర్వీస్ నిబంధనల కొరవడి రెండు దశాబ్దాలుగా ఇంఛార్జీలతోనే నెట్టుకొస్తున్నారు. ఇప్పుడు పదోన్నతుల ప్రక్రియ నిలిచిపోవడంతో కొన్ని జిల్లాల్లో అసలు ఎంఈవోలు లేని పరిస్థితి ఏర్పడింది. పాఠశాల విద్య గాడిన పడాలంటే ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని కోర్టు స్టేను తొలగించి రెండో మల్టీజోన్‌లో నిలిచిపోయిన ప్రమోషన్‌ల ప్రక్రియను వెంటనే చేపట్టాలి.

-శాగ శ్రీనివాస్, జనగామ జిల్లా

### సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 164 మండలాల్లో ఆంగ్ల మాధ్యమ మోడల్ స్కూల్స్ ఉన్నాయి. ఇందులో రెగ్యులర్ ప్రిన్సిపల్స్, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్స్, ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ డైరెక్ట్ రిక్రూట్మెంట్ విధానంలో నియామకం అయినారు. ఈ రెగ్యులర్ టీచర్స్‌కు హెల్త్‌కార్డులు,010పద్దు కింద జీతాలు అందించాలి. కారుణ్య నియామకాలు అమలు చేయాలని సర్వీస్‌లో చనిపోయిన రెగ్యులర్ సిబ్బంది కుటుంబాలు కోరుతున్నాయి.

-బి. సురేష్, శ్రీకాకుళంజిల్లా

### అడవులను సంరక్షించుకోవాలి

ఆదివాసులు అడవుల్లో నివసిస్తుండడం వలన వారికి అడవులు జీవనాధారంగా ఉన్నాయి. అలాగే ఎన్నో వన్యప్రాణులు పక్షులకు ఆవాసయోగ్యంగా ఉన్నాయి. కానీ నేడు అభివృద్ధి పేరుతో బడా కాంట్రాక్టర్లు, పారిశ్రామిక వేత్తలు, హైవేలు, రైలు మార్గాలు నిర్మించడం వలన మైనింగ్, చమురు, గ్యాస్ నిక్షేపాల కొరకు ఏకోటూరిజం అనిచెప్పి అడవులను ధ్వంసం చేస్తున్నారు. అడవుల ధ్వంసం కారణంగా జంతువుల మనుషుల నివాస ప్రాంతాల్లోకి వస్తున్నాయి. వీటివల్ల కొంతమంది ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. అడవులు ఉనికి కోల్పోడం వలన ఆదివాసులతోపాటు వన్యప్రాణుల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా ఉంది. కనుక అడవులను సంరక్షించుకోవాలి. అడవులు అంతరించిపోకుండా చూసే బాధ్యత అందరిది.

- ఎన్.సీతారామయ్య, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశాన్ని ప్లాస్టిక్ రహితం చేయడం అవసరం

**ప్లాస్టిక్‌వల్ల వచ్చే నష్టాలలో భూసారం పెరగకుండా అడ్డుపడుతుంది. మట్టిలో విషరసాయనాలు చేరుతాయి.అవి భూగర్భ జలాల్లో కలిసి మానవాళి ప్రాణికోటికి హానిచేస్తున్నాయి. యేటాపక్షులు చేపలు, జంతువులు ప్లాస్టిక్‌వల్ల చనిపోతున్నాయి. అంతరించిపోతున్న ప్రాణుల్లో దాదాపు 700జాతులు ప్లాస్టిక్ వల్ల ప్రభావితమైనట్లు గుర్తించారు. మనం తినే జలచరాల్లో మైక్రోప్లాస్టిక్, నానో ఫైబర్ వ్యర్థాలను కూడా కొనుగొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను మండించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా యేటా 20 మిలియన్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉత్పత్తి అవుతోంది. ఇది 60 లక్షల మంది మరణాలకు కారణమవుతున్నట్లు అంచనా.బహిరంగ ప్రదేశాల్లో కాల్చడంవల్ల శ్వాసకోశ రుగ్మతలు వస్తున్నాయి.క్యాన్సర్, ఎండోక్రైన్‌గ్రంధి దెబ్బతినడం, చర్మవ్యాధులు సోకుతున్నాయి.**

మోటె చిరంజీవి

ప్లాస్టిక్ మన నిత్యజీవితంలో భాగమైపోయింది. బకెట్లు, డబ్బాలు, సంచులు ఇంకా ఇంట్లో ఏ మూల చూసినా ఖచ్చితంగా ఏదో ఒక రూపంలో ప్లాస్టిక్ కనిపిస్తూనే ఉంటుంది. అయితే ప్లాస్టిక్ వస్తువుల కన్నా ప్లాస్టిక్ సంచుల వాడకమే ప్రమాదం. పలుచగా ఉండే ఈ ప్లాస్టిక్ సంచులను అతిగా వాడి ఎక్కడ పడితే అక్కడ పడేయడం, వీటిని రీసైకిల్ చేసే అవకాశం లేకపోవడం వల్ల భవిష్యత్తులో పెను ప్రమాదమే ఎదురవుతుందని పర్యావరణ హితులు భయపడుతున్నారు. ప్లాస్టిక్ అనే పదం ప్లాస్టికో అనే గ్రీకుపదం నుంచి పుట్టింది. దీనిని మొదటిసారి అలెగ్జాండర్ పార్క్స్ అనే బ్రిటిష్ శాస్త్రవేత్త తయారు చేశాడు. దీనిని క్రూడాయిల్‌తో తయారు చేస్తారు. అంటే ముడి చమురు అన్నమాట. ప్రపంచవ్యాప్తంగా సుమారు వంద మిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుంది. ప్లాస్టిక్‌ను 1898లో కనిపెట్టినా, అది భారీస్థాయిలో ఉత్పత్తి చేయడం 1939లోనే సాధ్యమైంది. అప్పటి నుంచి ప్లాస్టిక్ మన జీవితాలను పూర్తిగా ఆవహించింది. ఒక్కసారి మాత్రమే వాడి పారేసే ప్లాస్టిక్ సామాగ్రితోపాటు అనేక ఇతర పనులకు ప్లాస్టిక్ వాడడం విస్తరించింది. ప్లాస్టిక్ చౌక, తేలిక,ఎలా కావాలంటే అలా వంగుతుంది. ప్లాస్టిక్ స్థానంలో మరో పదార్థాన్ని వినియోగించడం సులభం కాదు. ప్లాస్టిక్ వాడకం ఒక రకంగా ఆర్థికాభివృద్ధికి చిహ్నం. ప్లాస్టిక్ వాడకాన్ని పారిశ్రామిక దేశాల నుంచి అలవాటు చేసుకున్నాం. వాడి పారేయడానికి అనువుగా ఉంటుందని ప్లాస్టిక్ వాడుతున్నాం. ప్లాస్టిక్ కార్బన్, అధిక పరమాణు ద్రవ్యరాశి కలిగిన ఇతర మూలకాల సింథటిక్ పాలిమర్‌లు. పాలిమర్‌లు మోనోమర్‌ల పొడవైన గొలుసులు, సున్నితంగా ఉంటాయి.ఘన వస్తువులుగా కూడా మార్చబడతాయి. ఇదిపెట్టెలు, ప్యాకేజింగ్, క్యారీ బ్యాగ్‌లు, స్విచ్‌లు, పాత్రలు, విద్యుత్ వైర్లు, ఫైర్ రెసిస్టెంట్ ఫ్యాబ్రిక్ మొదలైన వాటిలో ఉపయోగించబడుతుంది. అనేక రకాల పాలిమర్‌లు ఉన్నప్పటికీ సాధారణంగా ప్లాస్టిక్‌లు తేలికగా బలంగా ఉంటాయి.ప్లాస్టిక్‌లు అచ్చువేయబడి, వెలికితీయబడి, తారాగణం చేయబడి, అనంతమైన ఆకారాలు, చలనచిత్రాలు, వస్త్ర ఫైబర్‌లలోకి లాగబడవచ్చు. పూతలు, సీలాంట్లు, జిగురులలో కూడా ప్లాస్టిక్‌లు ఎక్కువ భాగం ఉంటాయి. ప్లాస్టిక్ అనేది ఒక పాలీమెరిక్ పదార్థం. అనగా అణువులు చాలా పెద్దవిగా ఉండే పదార్థం. తరచుగా అంతంలేని ఇంటర్‌కనెక్ట్ లింక్‌ల శ్రేణితో రూపొందించబడిన పొడవైన గొలుసులను పోలిఉంటుంది. రబ్బరు, పట్టువంటి సహజ పాలిమర్‌లు సమృద్ధిగా ఉన్నాయి. అయితే ప్రకృతి ప్లాస్టిక్‌లు పర్యావరణ కాలుష్యంలో చిక్కుకోలేదు. ఎందుకంటే అవి పర్యావరణంలో కొనసాగవు. అయితే నేడు సగటు వినియోగదారుడు సహజ క్షయం ప్రక్రియలను ఓడించడానికి ప్రత్యేకంగా అభివృద్ధి చేయబడిన అన్నిరకాల ప్లాస్టిక్ పదార్థాలతో రోజువారీ సంప్రదింపులు జరుపుతాడు. ప్రధానంగా పెట్రోలియం నుండి ఉత్పన్నమైన పదార్థాలు దానిని అచ్చు వేయవచ్చు. తిప్పవచ్చు లేదా పూతగా వర్తించవచ్చు.సింథటిక్ ప్లాస్టిక్స్ ఎక్కువగా ఉంటాయి కాబట్టి జీవ అధోకరణం చెందని, అవి సహజ వాతావరణంలో కొనసాగుతాయి.అంతేకాకుండా ఉత్పత్తి చేయబడిన మొత్తం ప్లాస్టిక్‌లలో దాదాపు 50 శాతం వాటా కలిగిన అనేక



తేలికైన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులు, ప్యాకేజింగ్ మెటీరియల్‌లను ల్యాండ్‌ఫిల్‌లు, రీసైక్లింగ్ సెంటర్‌లు లేదా ఇన్‌సినరేటర్‌లకు తదుపరి తొలగింపు కోసం కంటైనర్‌లలో జమ చేయలేదు. ప్లాస్టిక్ వస్తువులను వాడిన తర్వాత వాటిని చేతకుప్పల్లో కుప్పలు వేయబడి, లేదా అనుకోకుండా గాలి వీచినప్పుడు, అవి వెంటనే పర్యావరణాన్ని కలుషితం చేయడం ప్రారంభిస్తాయి. నిజానికి ప్లాస్టిక్ ప్యాకేజింగ్‌తో నిండిన ప్రకృతి దృశ్యాలు ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో సర్వసాధారణంగా మారాయి. ప్లాస్టిక్‌ను అక్రమంగా డంపింగ్ చేయడం, కంటైన్‌మెంట్ నిర్మాణాల పొంగిపొర్లడం కూడా ఒక పాత్రను పోషిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అధ్యయనాలు ఏ నిర్దిష్ట దేశం లేదా జనాభా సమూహాన్ని అత్యంత బాధ్యతాయుతంగా చూపించలేదు. అయినప్పటికీ జనాభా కేంద్రాలు అత్యధిక చెత్తను ఉత్పత్తి చేస్తాయి. ప్లాస్టిక్ కాలుష్యం కారణాలు ప్రభావాలు నిజంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్నాయి. దేశంలోని 60నగరాలలో సరాసరి రోజుకు మనం 18వేల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు బయటపడేస్తున్నాం. అందులో కేవలం 10వేలకు పైగా టన్నుల వరకు మాత్రమే తిరిగి రీసైక్లింగ్ చేస్తున్నాం. కాని 8వేల టన్నులపైగా ప్లాస్టిక్‌ను పూర్తిగా చెత్తరూపంలో వదిలిపెడుతున్నాం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లేదా డిస్పోజబుల్ ప్లాస్టిక్ అనేది సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌లో ప్లాస్టిక్ సంచులు, స్ట్రాస్, కాఫీ, టీ కలపడానికి ఉపయోగించే చిన్నముక్కలు. నీటి సీసాలు, ఆహారం, శీతలపానీయాలు చుట్టడానికి ఉపయోగించే ప్లాస్టిక్‌ఉన్నాయి. ప్రపంచం ప్రతి సంవత్సరం దాదాపు 300 మిలియన్ టన్నుల ప్లాస్టిక్‌ను ఉత్పత్తి చేస్తుందని అంచనా.వీటిలో సగం ఒకే ఉపయోగం కోసం వాడతారు.తమిళనాడు, తెలంగాణ,మహారాష్ట్ర, హిమాచల్‌ప్రదేశ్ సింగ్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించాయి. ప్లాస్టిక్‌ల ఉత్పత్తిలో స్టెబిలైజర్‌లు లేదా కలరెంట్‌లుగా జోడించబడే సంభావ్య హానికరమైన రసాయనాల ఉపయోగం కూడా ఉంటుంది. వీటిలో చాలావరకు పర్యావరణ ప్రమాద అంచనాకు గురికాలేదు. మానవ ఆరోగ్యం పర్యావరణంపై వాటి ప్రభావం ప్రస్తుతం అనిశ్చితంగా ఉంది. అటువంటిదే ఒక ఉదాహరణ పివిసి తయారీలో ఉపయోగించే థాలేట్స్. పివిసి గతంలో చిన్న పిల్లల కోసం బొమ్మలలో ఉపయోగించబడింది. ఈ బొమ్మలను వాడినప్పుడు థాలేట్లు విడుదలవుతాయని ఆందోళనలు ఉన్నాయి. పర్యావరణంపై థాలేట్‌ల ప్రభావాల ప్రమాద అంచనా ప్రస్తుతం నిర్వహించబడుతోంది. అవి నేలమట్టం అయిన తర్వాత అవి విచ్ఛిన్నం కావడానికి చాలా సమయం పట్టవచ్చు. ఎక్కువ ప్లాస్టిక్ ఉత్పత్తులు ముఖ్యంగా ప్లాస్టిక్ ప్యాకేజింగ్, వాటిని కొను గోలు చేసిన వెంటనే పారవేయడం వలన నేలను, నీటిని, గాలిని కలుషితం చేస్తూ అత్యంత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ప్లాస్టిక్‌వల్ల వచ్చే నష్టాలలో భూసారం పెరగకుండా అడ్డుపడుతుంది. మట్టిలో విషరసాయనాలు చేరుతాయి.అవి భూగర్భ జలాల్లో కలిసి మానవాళి ప్రాణికోటికి హానిచేస్తున్నాయి. యేటాపక్షులు చేపలు, జంతువులు ప్లాస్టిక్‌వల్ల చనిపోతున్నాయి. అంతరించిపో తున్న ప్రాణుల్లో దాదాపు 700జాతులు ప్లాస్టిక్ వల్ల ప్రభావితమై నట్లు గుర్తించారు. మనం తినే జలచరాల్లో మైక్రోప్లాస్టిక్, నానో ఫైబర్ వ్యర్థాలను కూడా కొనుగొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను మండించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా యేటా 20 మిలియన్ టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉత్పత్తి అవుతోంది. ఇది 60 లక్షల మంది మరణాలకు కారణమవుతున్నట్లు అంచనా.బహిరంగ ప్రదేశాల్లో కాల్చడంవల్ల శ్వాసకోశ రుగ్మతలు వస్తున్నాయి.క్యాన్సర్, ఎండోక్రైన్‌గ్రంధి దెబ్బతినడం, చర్మవ్యాధులు సోకుతున్నాయి.ఇది ఒకవిధంగా ప్రమాదకర హెచ్చరికలాంటిది. కాబట్టి ప్రతిఒక్కరూ బాధ్యతగా ఆలోచించి తగినచర్యలు తీసుకొనిదేశాన్ని ప్లాస్టిక్‌రహిత దేశంగా చేయడమే లక్ష్యంకావాలి.ఆదిశగా ప్రయత్నం చేయాలి. ●

# పాఠశాలల్లో అల్పాహార పథకం!


లకావత్ చిరంజీవి నాయక్

విద్యార్థులకు శారీరక, మానసిక ఎదుగుదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్కారుబడులలో విద్యనభ్యసించే బాలబాలికలను ఆకలిబాధ నుంచి దూరం చేసేందుకు అక్టోబరులో అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయానికి విద్యార్థులు, తల్లిదండ్రులు స్వాగతిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 27,147 పాఠశాలల్లో మొత్తం 23 లక్షల మంది విద్యార్థులు ఈపథకం ద్వారాబ్రేక్‌ఫాస్ట్ చేయబోతున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనతోపాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండే విధంగా ప్రభుత్వం అల్పాహారం పథకానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతాన్ని పెంచడం పిల్లలను సామాజిక సమభావననుపెంపొందించడం పోషకాహారం లోపానికి రక్తహీనతకు చెక్‌పెట్టడం మధ్యాహ్నభోజన పథకాన్ని విద్యార్థులలో ప్రొటీన్ లోపాన్ని నివారించుటకు, వారి ఎదుగుదలకు పోషక పదార్థాలు అందించుటకు వారానికిమూడు రోజులు గుడ్లు, మూడు రోజులుగా రాగిజావ అందిస్తున్నది. ప్రభుత్వబడులలో విద్యనభ్యసించే పిల్లల కుటుంబాల నేపథ్యాన్ని ఒక్కసారి పరిశీలిస్తే రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి ఆ కుటుంబాలది. వారి తల్లిదండ్రులు దినసరి కూలీలు, వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంటారు. ఉదయాన్నే వ్యవసాయ, కూలీ పనులకు వెళ్లిపోతారు. అల్పాహారం తమ పిల్లలకు అందించే ఆర్థికస్తోమత వారికి అసలుకేఉండదు. అల్పాహారం తినకుండానే విద్యార్థులు బడికి వచ్చేస్తున్నారు. అందువలన ఆకలితో టీచర్లు బోధించే పాఠాల పట్ల వారికి ఏకాగ్రత ఉండటం లేదు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమిళనాడు ప్రభుత్వ తరహాలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు అల్పాహార పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇటువంటి చారిత్రక నిర్ణయంతో దేశంలో రెండవ తెలంగాణ రాష్ట్రంగా చరిత్రలోనే నిలిచిపోతుందని విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో అల్పాహారం ప్రతి రోజు ఉదయం 9.30నిమిషాలకు విద్యార్థులకు అందించను




న్నారు. సోమవారం గోధుమ ర్వ ఉప్మా, చట్నీ, మంగళవారం బియ్యం రవ్వ,చట్నీ, బుధవారం బొంబాయి రవ్వఉప్మా సాంబార్, గురువారం రవ్వపొంగల్, శుక్రవారం రవ్వకిచిడి, సాంబార్, శనివారం గోధుమ రవ్వకిచిడి, సాంబార్ ఇవే కాకుండా ఆ రక్తహీనతను నిరోధించే చిక్కి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెంచే ఆకుకూరలతో కూడిన పదార్థాలు చేరిస్తే బాగుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రభుత్వం బడులలో అమలవుతున్న మధ్యాహ్నభోజన పథకానికి అయ్యేఖర్చును తెలంగాణ ప్రభుత్వమే భరిస్తుంది. ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక పాఠశాల 1వ నుండి 5వ తరగతి విద్యార్థులకు 5:45 రూపాయలు. ప్రాథమికోన్నత పాఠశాలలో 6వ నుండి 8వ తరగతి విద్యార్థులకు 8:45 రూపాయలు, ఉన్నత పాఠశాల 9,10 తరగతి విద్యార్థులకు 10:67రూపాయల చొప్పునఖర్చు చేస్తున్నది. అదనంగా ఒకటి నుండి 8వ తరగతుల విద్యార్థులకు కోడిగుడ్డ ఖర్చును ప్రభుత్వమే అదనంగా 5:00 రూపాయలు చెల్లిస్తున్నది. ప్రస్తుత నిత్యావసర కూరగాయల ధరలు ఆకాశం అంటుతున్న తరుణంలో ప్రభుత్వం ఏమేరకు ధరలు ఖర్చుచేస్తుందో అర్థం అవుతుంది. నిర్ణయం గొప్పది అయినా ఆచరణలో ఏ మేరకు అల్పాహారం పథకం సత్ఫలితాలు ఇస్తుందో వేచి చూడాలి. మధ్యాహ్నభోజన పథకం బిల్లులుచెల్లింపులు కొంత జాప్యం జరుగుతున్న మాట వాస్తవం.ఈ నేపథ్యంలో అల్పాహారం పేరుతో మరో కొత్తపథకాన్ని ప్రవేశపెట్టడంతో వారికి పనిగంటలు, వంట సమయం పెరుగుతుంది. మధ్యాహ్నభోజన నిర్వహణ అల్పాహారం రాగిజావా పంపిణీ తదితర కార్యక్రమాలను ఉపాధ్యాయుల తలకుమించిన భారంగా మారే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నారు. బియ్యం పంపిణీ వాటిలెక్కలు బిల్లులు తదితర పనులకే సమయం వెచ్చించడంతో బోధన సజావుగా సాగడం లేదు. తెలంగాణలో 'మన ఊరు, మనబడి, మన బస్తీ-మనబడి పథకంద్వారా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మెరుగైన వసతులు, ఆధునిక సౌకర్యాలు కల్పిస్తున్నారు.విద్యాబోధనలో మార్పులు తెస్తున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు,నోటుపుస్తకాలు, యూనిఫాం అందించడంతోపాటు ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశపెట్టారు. ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్నభోజనంతోపాటు అల్పాహారం సౌకర్యంతో మెరుగైన ఫలితాలు వస్తాయని భావిస్తున్నారు. ●

# అంతరిక్ష రంగంలో భారత్ ముందంజ



రాము కిష్టయ్య సంగనభట్ల

మానవ ప్రగతిని మెరుగుపడటానికి కారణం అవుతున్న సైన్స్ అండ్ టెక్నాలజీకి గుర్తుగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో ప్రపంచ అంతరిక్ష వారం ప్రతి సంవత్సరం అక్టోబరు 4వ తేదీ నుండి అక్టోబరు 10వ తేదీ వరకు వారం రోజులపాటు నిర్వహించబడుతుంది. 1957 అక్టోబరు 4న స్పుట్నిక్ 1 అనే తొలి మానవ నిర్మిత ఉపగ్రహాన్ని ప్రారంభించి అంతరిక్ష అన్వేషణకు శ్రీకారం చుట్టగా, 1967 అక్టోబరు 10 చంద్రునితోసహా ఇతర ఖగోళ ప్రాంతాలలో అన్వేషణ వివిధ దేశాల కార్యకలాపాల నిబంధనలపై సంతకం చేయబడింది. అక్టోబరు 4,అక్టోబరు 10 తేదీలు ప్రపంచ అంతరిక్ష చరిత్రలోచారిత్రక సంఘటనలకు గుర్తుగా 1999, డిసెంబరు 6న ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశంలో ఆ రెండురోజుల మధ్య ఉన్న వారాన్ని అంతరిక్ష వారంగా ప్రకటించబడింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద వార్షిక అంతరిక్ష కార్యక్రమం.విక్రం సారాభాయ్‌ని భారత అంతరిక్ష పరిశోధనా వ్యవస్థకు పితామహుడిగా అభివర్ణిస్తారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుట్నిక్‌ను ప్రయోగించినప్పుడు శాటిలైట్ అవశ్యకతను అప్పటి ప్రధాన మంత్రి అయిన నెహ్రూకు వివరించి, 1962,భారత అణుశక్తి వ్యవస్థ పితామహుడైన హోమీబాబా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్‌ను ఏర్పరచాడు. కేరళలో త్రివేండ్రం వద్ద తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ నెలకొల్పి అమెరికా, రష్యాల నుండి దిగుమతి చేసుకున్న రాకెట్లను ప్రయోగిస్తూ ఉపరితలాన్ని అధ్యయనం చేయడం మొదలుపెట్టారు. అనతికాలంలోనే భారతదేశం స్వదేశీయంగా పూర్తిస్థాయి రాకెట్‌లను తయారుచేసి, ఉపరితల అధ్యయంలో పురోగతి సాధించింది. ఉపగ్రహాలను తయారు చేయడమేకాకుండా వాటిని ప్రయోగించే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉండాల్సిన అవశ్యకతను గుర్తించిన సారాభాయ్, ఉపగ్రహ వాహకనౌక రూపకల్పన మొదలు పెట్టాడు. అలా తయారైనదే సెటిలైట్ లాంచ్ వెహికిల్. ఇస్రో తయారు చేసిన తొలి పూర్తిస్థాయి ఉపగ్రహానికి భారత గణిత, ఖగోళ శాస్త్రవేత్త అయిన 'ఆర్యభట్ట' పేరు పెట్టారు. భారతదేశపు మొట్టమొదటి ఉపగ్రహం ఆర్యభట్టను 1975 ఏప్రిల్ 19న అప్పటి సోవియట్ యూనియన్ నుండి విజయవంతంగా ప్రయోగించారు.ఇన్‌శాట్ లేదా భారత జాతీయ ఉపగ్రహ వ్యవస్థ అనేది సమాచారం,వాతావరణం, ప్రసారాలు మొదలైన బహుళ ప్రయోజనాలకోసం ఇస్రో తయారుచేసిన ఉపగ్రహాల శ్రేణి. 1983లో మొదలైన ఇన్‌శాట్, ఆసియా,పసిఫిక్ దేశాల్లో అతిపెద్ద ఉపగ్రహాల వ్యవస్థ. ప్రస్తుతం 199 ట్రాన్స్ పాండర్లతో భారతదేశంలోని దాదాపు అన్ని టెలివిజన్, రేడియోలకు మాధ్యమంగా ఉన్న ఈ ఉపగ్రహాలను కర్ణాటకలోని హస్సన్, భోపాల్‌ల నుండి అనుక్షణం పర్యవేక్షిస్తుంటారు. తద్వారా అంత



రిక్ష పరిశోధనల్లో మనదేశం ఎంతో ముందంజలో ఉందని కొనియాడారు. అంతరిక్ష ప్రయోగాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడతారని ప్రశ్నించేవారికి దీపావళి పండుగ కోసం పటాసులు కాల్చడానికి దాదాపు 600 బిలియన్ డాలర్ల ఖర్చు చేస్తారనేది ఒక అంచనా ఉందని, అయితే మంగళ్‌యాన్ ప్రయోగం కోసం ఇస్రో కేవలం వెయ్యి కోట్లు మాత్రమే. ఖర్చుపెట్టి విజయం సాధించడం గొప్ప పరిణామమని ఆయన ధీటైన సమాధానం చెప్పారు. ప్రపంచ దేశాలు చేయలేని సాహసం ఇస్రో చేపట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మంగళయాన్ సక్సెస్‌తో భారత్ ప్రపంచ దేశాల సరసన చేరిందని వెల్లడించారు. అంతరిక్ష రంగంలో అధునాతన సామర్థ్యాలు కలిగి ఉన్న కొన్ని దేశాలలో భారత్ ఒకటి. భారత్‌లో ప్రతిష్టాత్మక ప్రయోగ కేంద్రాలున్నాయి. కేరళలో తిరువనంతపురం సమీపాన భూ అయస్కాంత రేఖకు దగ్గరలో ఉన్న తుంబాలో 1962లో మొదటి రాకెట్ ప్రయోగకేంద్రాన్ని నిర్మించారు. అప్పటి శాస్త్రవేత్తలలో అబ్దుల్ కలాం ఒకరు. మొదట కేవలం రాకెట్ల ప్రయోగ కేంద్రంగా ఉన్న తుంబానెమ్మదిగా రాకెట్లకుఅవసరమైన ప్రొపెల్లర్లు,ఇంజన్లు తయారు చేసి అమర్చగలిగి పూర్తిస్థాయి రాకెట్ నిర్మాణ కేంద్రంగా తయారైంది.భారత దేశంలో ఉపగ్రహాల ప్రయోగానికి అత్యంత అనువైన ప్రదేశమైన శ్రీహరికోట నెల్లూరు జిల్లాలో సూళ్లురుపేట దగ్గర ఉంది. ఈఅంత రిక్ష కేంద్రం పేరు 'సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రం' దీనినే 'షార్' అనికూడాపిలుస్తారు. ఇది భారతదేశంలోని ఉపగ్రహ ప్రయోగ కేంద్రం. ఇక్కడ నుండి ఎన్నో పి.ఎస్.ఎల్.వి, జి.ఎస్.ఎల్.వి ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం ఇక్కడ రెండు లాంచ్ ప్యాడ్‌లు ఉన్నాయి.ఈ రెండింటివల్ల ప్రతి యేడాది ఆరుశాటిలైట్లను ప్రయోగించే వీలుఉంది. బలేశ్వర్ ఒడిశాలోఉంది. శ్రీహరికోటలో ఉన్నట్లు ఇక్కడ శాటిలైట్ల ప్రయోగానికి సౌకర్యాలు లేకున్నా,దీనిని ప్రధానంగా క్షిపణులను ప్రయోగించుటకు ఉపయోగిస్తారు. 2005లో రెండవ లాంచ్‌ప్యాడు ఆపరేషన్‌ను,2008లో చంద్రయాన్, 2014లో మంగళ్‌యాన్, 2016లో పునర్వినియోగ లాంచి వాహనపు తొలిపరీక్ష, 2016లో ఒకే రాకె ట్టుతో 20 ఉపగ్రహాల ప్రయోగం, అప్పటికి ఇది ఇస్రోరికార్డు, 2017లో ఒకే రాకెట్టుతో 104ఉపగ్రహాల ప్రయోగం ఇది ప్రపంచ రికార్డు. 2017 జిఎస్ఎల్‌వి మార్క్ 3 ప్రయోగం, దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యంత శక్తివంతమైన క్రయోజెనిక్ ఇంజను విజయవంతమైంది. ప్రసిద్ధమైన ఇస్రో సంస్థ దేశాభివృద్ధి లక్ష్యంగా అంతరిక్ష విజ్ఞానాన్ని అభివృద్ధిచేసే ఉద్దేశంతో ఏర్పాటై, ప్రస్తుతం ప్రపంచంలోని అతరిక్ష రంగసంస్థల్లో ఒకటిగా పేరొందింది. బెంగ ళూరు కేంద్రంగా ఏర్పాటైన ఇస్రో, దేశంలోని వివిధ ప్రదేశాల్లో పరిశోధన,అభివృద్ధి సౌకర్యాలు కలిగిఉంది. ఇస్రో భారతప్రభుత్వపు అంతరిక్షశాఖకు అనుబంధంగా ఉంది. అంతరిక్ష శాఖ ప్రధానమంత్రి,అంతరిక్ష కమిషన్ ఆధీనంలో ఉంటుంది. ఇస్రో కిందవిభా గాలను, సంస్థలను నిర్వహిస్తుంది. అంతరిక్ష కార్యకలాపాలలోకి ప్రైవేట్‌రంగాల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచేలక్ష్యంతో ప్రధానమంత్రి అధ్యక్షతన సమావేశమైన కేంద్రకేబినెట్ అంతరిక్ష రంగంలో చాలా కీలకమైన సంస్కరణలకు ఆమోదం తెలిపింది. భారత అంత రిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.ఈ నిర్ణయంతో మన అంతరిక్ష విజ్ఞానాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించుకునే సామర్థ్యం మరింతగా పెరుగుతుంది. మన అంతరిక్ష రంగం త్వరితగతిన అభివృద్ధి చెందటమే కాకుండా అంత రిక్ష ఆర్థిక వ్యవహారాల్లో భారత్ అంతర్జాతీయంగా కీలకపాత్ర పోషించేందుకు వీలవుతుంది. ●

# కేసులు నిలబడవని తెలిసే కొత్త కుట్రలు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,అక్టోబర్5,ప్రభాతవార్త: టిడిపి అధినేత చంద్రబాబుపై వైసిపి ప్రభుత్వం పెట్టిన కేసులు నిలబడవని, వాటి ద్వారా ఇంకా ఎంతోకాలం నిర్బంధించలేమని తెలిసి సిఎం జగన్ కొత్త కుట్రలు పన్నుతున్నారని, అబద్దాలనే నిజాలుగా చూపేందుకు దర్యాప్తు సంస్థలను అడ్డంపెట్టుకొని జగన్ నడిపిస్తున్న డ్రామా ఇది అంతా అని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. కేసులమీద కేసులు పెట్టి చంద్రబాబు నాయుడు బైటకు రాకుంటా కుట్రలు చేస్తున్నారని, స్కిల్‌కేస్ రాజకీయ ప్రేరేపిత కుట్ర అని తెలుగుదేశం పార్టీ మొదటినుంచి చెపుతూనే ఉందని తెలిపారు. కేసు నమోదుచేసిన రెండేళ్లతరువాత కనీసం ఎఫ్ఐఆర్‌లో పేరులేని వ్యక్తిని అరెస్ట్‌చేయడం ద్వారా దీనికి బీజం వేసారని మండి పడ్డారు. జగన్ ఢిల్లీపర్యటన వివరాలుకూడా బయటపెట్టాలని, అన్నీ అస్త్రాలు అయిపోతున్నాయని తెలిసి ఇప్పుడు ఢిల్లీ పెద్దలకాళ్లు పట్టుకోవటానికి వెళ్లారని ప్రత్తిపాటి



ఆరోపించారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా టిడిపి కార్యాలయంలో 23వరోజు దీక్షలు కొనసాగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్తిపాటి దీక్షలో కూర్చున్నారు. టిడిపి దీక్షలకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు సంఘీభావం తెలిపారు. కృష్ణజలాల పంపిణీకి సంబందించి పున:సమీక్ష కేంద్రం తీసుకున్న నిర్ణయం రాష్ట్ర ప్రయోజనాలకు తీరని గొడ్డలిపెట్టులాంటిది అని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు ఆ మేరకు కేంద్రం టర్మ్‌అండ్ రిఫరెన్స్ ఇచ్చిందని, ఇది గనుక అమలుజరిగితే ఇప్పటికే కష్టాలలో ఉన్న మన కృష్ణజలాలపై హక్కులు పూర్తిగా ప్రమాదంలో పడతాయని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలిపారు. సాగు, తాగునీటికి కూడా కటకట వస్తుందని వ్యాఖ్యానించారు. ఇంత తీవ్రమైన విషయంలో అధికార పక్షం స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. ఈ దీక్షా శిబిరంలో సిపిఐ నాయకులు నాగబైరు సుబ్బాయమ్మ, తాళ్లూరి బాబూరావు, బొంతా భగ్‌సింగ్, చెరుకుపల్లి నిర్మల, పేలూరి రామారావు, టిడిపి నియోజకవర్గ పరిశీలకురాలు దాసరి ఉషారాణి, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, ఇనగంటి జగదీష్, పఠాన్ సమద్‌ఖాన్, జవ్వాజి మదన్‌మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, గుర్రం నాగపూర్ణచంద్రరావు, షేక్ ఖుమీర్, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలి

కొల్లిపర,అక్టోబరు 5 ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.గురువారం మండల పరిధిలోని దంతులూరులో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.మండల వైద్యాధికారి లక్ష్మీసుధ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపర్చుటానికి ప్రభుత్వం ఆరోగ్య సురక్ష



కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.దీర్ఘకాలిక రోగాలను గుర్తించి వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు.పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతుల భాగ్యమ్మ, తహాశీల్ధార్ నాంచా రయ్య,ఎంపిడిఓ విజయలక్ష్మీ,మండల కన్వినర్ అవుతు పోతిరెడ్డి,ఎంపీటీసీ దర్శి ఏసుమరియమ్మ పాల్గొన్నారు.

## వర్సిటీని సందర్శించిన ఏలూరు ఎంపి శ్రీధర్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబర్ 5, ప్రభాతవార్త : విశ్వవిద్యాలయంలో ఉన్న క్రీడా సౌకర్యాలను పరిశీలించేందుకు గురువారం ఎంపి కోటగిరి శ్రీధర్ యూనివర్సిటీకి వచ్చారు.ఈ సందర్భంగా క్రీడా శాఖ అధ్యాపకులతో కలసి విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం యూనివర్సిటీలో ఉన్న క్రీడా వసతులు,క్రీడా సౌకర్యాల గురించి చర్చించుకున్నారు.ఈ సందర్భంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ డి.సూర్యనారాయణ,డాక్టర్ రామో ్మహనరావు,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అచార్య సిద్దయ్య,పిజీ పరీక్షల కో-ఆర్డినేటర్ ఆచార్య ఉదయకుమార్ తదితరులు పాల్గొనా ్నరు.

## ఐఎస్ఓ సర్టిఫికేట్ పొందిన వేదసీడ్స్

గుంటూరు క్రైమ్, అక్టోబర్ 5, ప్రభాతవార్త : క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (క్యూఎంఎస్ నాణ్యవంతమైన నిర్వహణ) విభాగంలో వేద సీడ్స్ కు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డ్ జైషన్ ద్వారా ఐఎస్ఓ 9001 : 2015 సర్టిఫికేట్ లభించిందని ఆ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ తెలిపారు.నాణ్యమైన యాజమాన్య పద్దతులతో అత్యుత్తమైన మేలుజాతి విత్తనాలు అందిస్తున్న వేద సీడ్స్ ఈ సర్టిఫికేట్ పొందడం,రైతులు తమపై పెట్టుకున్న నమ్మకానికి ప్రతిరూపాలే ఈ ఐఎస్ఓ 9001 : 2015 సర్టిఫికేట్ మరియు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉత్తమ సీడ్ కంపెనీగా తమకు వచ్చిన అవార్డులను సంతోషంగా తెలియజేశారు.

## ఆరోగ్య సురక్షలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

రేపల్లె, అక్టోబర్ 5, ప్రభాతవార్త :జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ పి.విజయసారధి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ఆరోగ్యసురక్ష



ప్రవేశపెట్టినట్లు తెలిపారు. సాధారణ వ్యాదులతో పాటు ప్రత్యేక వైద్యనిపుణులు ఈ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేస్తున్నారన్నారు. అవసరమైన వారికి కార్పొరేట్ వైద్యశాలలో శస్త్రచికిత్సలు నిర్వహించటం జరుగుతుందన్నారు. రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జి.ప్రశాంత్‌కుమార్, వార్డు కౌన్సిలర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నల్లూరు పాలెంలో : జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈఒపిఆర్‌డి మల్లిఖార్జునరావు అన్నారు. గురువారం నల్లూరు పాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మందికి వైద యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయటం జరిగింద న్నారు. విశ్వేశరం, మూళ్ళ గుంట ప్రాథమిక ఆరోగ య కేంద్రాల డాక్టర్లు వైద్యపరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలియచేశారు.

ESWAR COLLEGE OF ENGINEERING
KESANUPALLI VILLAGE, NARASARAOPET – 522459 Palnadu Dist. AP
Contact: 9963634414, 9885578652
ESWR
APECET-2023 SPOT ADMISSIONS
The vacant seats in II B.Tech (Lateral Entry) Course (CIVIL,EEE,MEC,ECE,CSE,AUT,CSD,CSM & Agricultural Engineering) Institutional Spot Admissions will be conducted for the vacant seats likely to arise out of left over/not reported /dropout in the B.Tech programme under ECET Admissions for the academic year 2023-24.
Interested and eligible students, who have not taken admission in any where so far, can come to the college directly along with all original certificates and a set of Xerox copies for spot admissions on or before 09-10-2023. Admissions will be made as per the rules and guidelines given by APSCHE/Convenor, AP-ECET-2023.
Sd/- PRINCIPAL

# గుంటూరు వార్త



## భాజపా రాష్ట్ర కార్యనిర్వాహక వృత్తి నిపుణుల కమిటీ సభ్యునిగా తులసి రామచంద్రప్రభు

గుంటూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి: భాజపా రాష్ట్ర కార్యనిర్వాహక వృత్తి నిపుణుల కమిటీ సభ్యునిగా ప్రముఖ పారిశ్రామికవేత్త తులసి సంస్థల అధినేత తులసి రామచంద్రప్రభు నియమితులయ్యారు. ఈసందర్భంగా తులసి రామచంద్రప్రభు, భాజపా నేతల తులసి యోగీష్ గురువారం రాష్ట్ర భాజపా అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిశారు.

**పురందేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసిన తులసిరామచంద్ర ప్రభు, యోగీష్**
**- మద్యపానంవల్ల అనర్థాలను యువతకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు**
**-పార్టీకి పూర్తిగా సహకరిస్తామని నేతల వెల్లడి**



విజయవాడలోని భాజపా కార్యాలయంలో జరిగిన ప్రత్యేక భేటీలో రాష్ట్రంలో జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉన్న అధిక మద్యపానం గురించి ప్రత్యేక దృష్టిసారిస్తూ గుంటూరు జిల్లాలో రాజకీయ కార్యకలాపాలకు సంబంధించిన పలు అంశాలపై పురందేశ్వరితో చర్చించారు. రాష్ట్రంలోయువత మద్యానికి బానిసలుగా మారి తమ విలువైన జీవితాలను, కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారని, ప్రభు, యోగీష్ ఆందోళన వ్యక్తం చేశారు. మద్యపానం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించటంతోపాటు యువతలోమద్య వినియోగాన్ని తగ్గించే మార్గాలపై చర్చించారు.. ఎపిలో ముఖ్యంగా యువతలోమద్యం వినియోగం అధికరంగా ఉండటం వల్ల మేం తీవ్ర ఆందోళన చెందుతున్నామని తులసి రామచంద్ర ప్రభు తెలిపారు. తాగుడు వ్యసనం అనేది వ్యక్తులకు కుటుంబాలకు మరియు సమాజానికి వినాశకరమైన పరిణామాలను కల్గించే ఒక తీవ్రమైన సమస్యఅన్నారు. మద్యపానం వల్ల ప్రమాదాల గురించి అవగాహన కల్పించి , యువతలో మద్య వినియోగాన్ని తగ్గించటానికి తాము భాజపా, ఇతర వర్గాలతోకలిసి పనిచేయటానికి కట్టుబడి ఉన్నామని ప్రభు వివరించారు. భాజపా రాష్ట్ర అధ్యక్షురాలిగా పురందేశ్వరి సేవలను ఈసందర్భంగా ప్రభు అభినందించారు. పార్టీకి తాను, మరియు తన కుమారుడు యోగీష్ పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీనిచ్చారు.. దేశం పట్ల ప్రధాని మోదీ దార్శనికత, అంకితభావం వల్ల స్ఫూర్తిపొంది తాము భాజపాలో చేరామని ఆయన పేర్కొన్నారు.



**'లేళ్ల'కు జడ్పీచైర్‌పర్సన్ అభినందన:** గురువారం శాసనమండలి ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని అభినందించి మరియు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, కత్తెర సురేష్‌కుమార్ తదితరులు (గుంటూరు–ప్రభాతవార్త ప్రతినిధి)

## నటనచేస్తున్న స్థానిక ఎమ్మెల్యే ముస్తఫా
### -తెదేపా 'తూర్పు' ఇన్‌చార్జి నజీర్ విమర్శ

గుంటూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి: తెదేపా జాతీయఅధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ గుంటూరు తూర్పు నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి నసీర్ ఆధ్వర్యంలోగురువారం 56వ డివిజన్‌లో కాండిల్ వెలిగించుకుని ఇంటింటికీ వెళ్లి అక్రమ అరెస్టు గురించి ప్రజలకు వివరించారు.. ఈసందర్భంగా నసీర్ మాట్లాడుతూ, చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ, వైకాపా పాలనలో ఎపి అంథకారంగా మారిందని మళ్లీ వెలుగులు రావాలంటే బాబు రావాలని ఆయనకు మద్దతుగా



క్యాండిల్ వెలుగులతో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్నామన్నారు.. రాష్ట్రాన్నిజగన్‌రెడ్డి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేసి నాశనం చేస్తుంటే గుంటూరు తూర్పులో శాసన సభ్యుడు ముస్తఫాన అవినీతి, అసమర్థతతో నాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు.. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుబడిపోవటానికి కారణం 9 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న ముస్తఫా నే అని అన్నారు. తూర్పు ప్రజలు ఇలాంటి వ్యక్తినా మనం గెలిపించుకుందని అంటూ చీదరించుకుంటున్నారని తెలిపారు. గుంటూరు తూర్పునకు ముఖద్వారాలుగా ఉన్న పొన్నూరు రోడ్డు, కాకాని రోడ్డు, నల్లపాడు రోడ్డు ఎలా గుంతలమయంగా మారాయో ఏ వార్డులోచూసినా రోడ్లన్నీ పాడైపోయి ఉన్నాయని, నాలుగున్నర సంవత్సరాల్లో ఒక్క రోడ్డు మరమ్మతులు చేసింది లేదన్నారు.. అసమర్థ ఎమ్మెల్యే ఎన్నికలు దగ్గరపడటంతో కొత్తనాటకాలు మొదలెట్టారని అన్నారు. తన నాటకాలు కూడ పూర్తిగా సాగకపోవటంతో ఇవాళ కొత్త నటులుగా వారసులను తిప్పుతున్నారని అన్నారు. అయినా వీళ్లని ఇంటికి పంపించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, గతంలో తెదేపా అధికారంలోఉన్నపుడు మాత్రమే గుంటూరు తూర్పు అభివృద్ధిచెందిందని మళ్లీ రాబోయే రోజుల్లో తెదేపా అధికారంలోకి రాగానే గుంటూరు రోడ్లన్నీ మరమ్మతలు , కొత్త రోడ్ల నిర్మాణాలు చేసే విదంగా చర్యలు తీసుకుంటామని నసీర్ తెలిపారు. కార్యక్రమంలో దాసరి రాజా మాస్టారు, కాలం ముకుందరావు, గుడిపల్లి వాణి, నవీన్, బత్తిన శంకర్, మేకపోతుల సోమశేఖర్, తమటం రామకృష్ణ, ఆదాం షఫీ, గొడుగు శంకర్, ఉప్పుగుంట్ల నారాయణ, యుద్దల రమేష్, కందుకూరు కుమారి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్‌యును సందర్శించిన జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు5, ప్రభాతవార్త: జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా సౌత్ రీజియన్ హైద్రాబాద్ హెడ్, అడిషినల్ డైరెక్టర్ జనరల్ సి.హెచ్ వెంకటేశ్వరరావు, సీనియర్ జియాలజిస్ట్ రాహుల్ రీమన్, జియాలజిస్ట్ టి.మల్లి ఖార్జునరావులు గురువారం వర్సిటీని సందర్శించారు. ఈసందర్భంగా వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాకి ఏఎన్‌యుకు మధ్య పలు అంశాలను చర్చించుకున్నారు. అనంతరం సైన్స్ కళాశాలలోని జియాలజి విభాగంలో విదా ్యర్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈసందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జియాలజీ రంగంలో ఉపాధి



అవకాశాలు విరివిగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాల కంటే తక్కువగానే ఈ రంగంలో డిగ్రీ పట్టబద్రులు, నైపుణ్యవంతులు ఉంటున్నారన్నారు. ఓఎన్‌జిసి, కోల్ ఇండియా, ఐటిసి, జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా, బార్క్, ఎంఈసిఎల్, ఐబిఎం, ఎన్ఎండిసి, సెంట్రల్ స్టేట్ గ్రైండ్ వాటర్ మైనింగ్ విభాగాలలో జియాలజి విద్యార్థులకు అనేక ఉద్యోగులు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటితోపాటు పలు ప్రవేట్ సంస్థలలో కూడా మంచి ఉపాధి అవకాశాలున్నాయని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే యూపిఎస్సీ తదిరత పోటీ పరీక్షలకు ప్రణాళికాబద్దంగా సిద్దం అయితే తప్పకుండా ఉద్యోగాలు పొందుతారని తెలిపారు. ఇంతర రంగాలకంటే జియాలజీ రంగంలో ఉద్యోగాలకు పోటీ చాలా తక్కువ ఉందని దానిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్దం కావాలని సూచించారు. విద్యార్థులు తాము చదువుతున్న కోర్సు తోపాటు జియాలజి రంగ అంశాలపై ప్రాక్టికల్ నాలెడ్జ్‌ని కూడా పెంపొందించుకుంటేనే ఈ రంగంలో రాణించగలరన్నారు. అనంతరం జియాలజీ విభాగాధిపతి ఆచార్య పి.జే రత్నాకర్ జియాలజీ విద్యార్థులకు సంబందించిన బోదనలతోపాటు పలు ప్రభుత్వ, ప్రవేట్ సంస్థల్లో అప్రెంటిస్‌షిప్ కూడా ఇప్పిస్తున్నామన్నారు. తద్వారా ఫీల్డ్‌కు సంబందించిన పరిజ్ఞానాన్ని పొందుతున్నారన్నారు. రాహుల్ ధీమన్, మల్లిఖార్జునరావులు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు డాక్టర్ ఇశ్రాయేల్, సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మీడియాను అణచివేసేందుకు వ్యవస్థీకృత కుట్ర

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త : నిజాలు చెప్పే జర్నలిస్టులపై నిరంకుశంగా దాడులుచేయడం ఎంతమాత్రం సహించరాదని,మీడియాను హింసించి అణచివేసేందుకు వ్యవస్థీకృత కుట్ర జరుగతుందని ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ న్యూస్ క్లిక్ మీద ఢిల్లీ స్పెషల్ బ్రాంచ్ పోలీసుల దాడి దీన్ని దృవపరుస్తుందని ఈ తరహాదాడులను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్య యుతంగా ఆలోచించే దేశభక్తులంతా ఏకతాటిపైకి రావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.న్యూస్ క్లిక్ పై జరిగిన దాడిని మీడియా పైన ప్రాథమిక హక్కు,భావప్రకటన స్వేచ్ఛపైనా జరిగిన క్రూరమైన దాడిగా అవగాహన సంస్థ ఖండిస్తుంది.ప్రపంచంలోని మొత్తం 180దేశాల్లో పత్రికా స్వేచ్ఛపై సర్వే జరపగా భారతదేశం 161వ స్థానంలో ఉందని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.నిజాన్ని నిర భయంగా మాట్లాడే జర్నలిస్టులపై అప్రజాస్వామికమైన,అసమర్థనీయమైన దాడులు జరుపుతున్న తీరును అవగాహన సంస్థ ఖండిస్తుంది.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది

గుంటూరు విద్య, అక్టోబర్ 5, ప్రభాతవార్త : విద్యార్థులకు విద్యాబుద్ధలను,క్రమశిక్షణను,నైతిక విలువలను నేర్పి,సామాజానికి ఉత్తమ పౌరులను అందించే అనిర్వచనీయమైన పా త్రను పోషిస్తూ ప్రతి పౌరుడ్ని ఒక శక్తిగా మలచి,ఉత్తమ సమాజాన్ని నిర్మించే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ఎస్టీయు గుంటూరు జిల్లాపూర్వ అధ్యక్షుడు గేరా మోహనరావు పేర్కొన్నారు.ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయిని డి.కళ్యాణి జయలూక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త తత్వవేత్త,భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సమావేశానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న గేరా మోహనరావు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యాపక



వృత్తి నుండి అంచెలంచెలుగా ఎదిగి భారతదేశానికి రెండుసార్లు ఉప రాష్ట్రపతిగా,ఒకసారి రాష్ట్రపతిగా పనిచేసి దేశానికి,ప్రజలకు ఎంతగానో సేవలు అందించారని కొనియాడారు.ప్రధానోపాధ్యాయిని కళ్యాణి జయలూక్ మాట్లాడుతూ సర్వేపల్లి జీవితం నేటి యువతరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.ఎలిజబెత్,డి.చంద్రిక, శివకుమారి,వీరయ్య, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## జిజిహెచ్‌లో 8రోజుల పసికందును అపహరించిన ఇద్దరు నిందితులఅరెస్టు


గుంటూరు క్రైమ్, అక్టోబర్ 5, ప్రభాతవార్త : జిజిహెచ్‌లో 8రోజుల పసికందును అపహరించిన ఉప్పలపాడు గ్రామం,నరసరావుపేట మండలం పల్నాడు జిల్లాకు చెందిన కంబాల లక్ష్మీ,అబ్బూరి వెంకటేశ్వరమ్మ అను ఇద్దరు ముద్దాయిలను కొత్తపేట పోలీసులు గురువారం అరెస్టు చేశారు.కొత్తపేట సిఐ అన్వర్ భాషా తెలిపిన వివరాల మేరకు గుంటూరు కొబ్బరికాయల సాంబయ్య కాలనీకి చెందిన షేక్ రోష్నీ సెప్టెంబర్ 26సాయంత్రం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రిలో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది.వైద్యం నిమిత్తం డాక్టర్లు ఆమెను 106వార్డులో చేర్పించారు.3వ తేదిన 2.30గంటలకు పాపకు పాలు పట్టించి తల్లి షేక్ రోష్నీ నిద్రపోయింది ఆమె తిరిగి సాయంత్రం 4గంటలకు



నిద్రలేచి చూసుకునే సరికి పాప కనిపించలేదు తన 8రోజుల కుమార్తె మంచంపై లేకపోవడంతో భర్త తాను,పాప ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికిన ప్రయోజనం లేకపోవడంతో వెంటనే గుంటూరు కొత్తపేట పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశారు.బాధితురాలి పిర్యాదు మేరకు కొత్తపేట సిఐ అన్వర్‌భాషా కేసును నమోదు చేసుకొని తమ సిబ్బందితో జిజిహెచ్ దగ్గరకు వెళ్ళి అక్కడి సీసీ కెమెరా వీడియో పరిశీలించి పసిపాప ఆచూకి కోసం నాలుగు బృందాలుగా గాలింపు చర్యలు కొనసాగించారు.గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ ఆదేశాల మేరకు గుంటూరు ఈస్ట్ సబ్ డివిజన్ ఏఎస్పీ ఆధ్వర్యంలో కొత్తపేట సిఐ సిసి పుటేజ్‌లను పరిశీలించి తద్వారా చిన్నారి అపహరణ వ్యవహారంపై దర్యాప్తు చేసి పల్నాడు జిల్లా న రసరావుపేట సమీపంలోని ఉప్పలపాడు కు చెందిన కంబాల లక్ష్మీ అనే మహిళా చిన్నారిని అపహరించినట్లు నిర్ధారించారు.బాలికను సంచిలో పెట్టుకొని జిజిహెచ్ నుంచి నేరుగా పల్నాడు బస్టాండ్‌కి వెళ్ళింది,అక్కడినుంచి బస్సులో నరసరావుపేట చేరుకొని అనంతరం ఉప్పలపాడు కి వెళ్ళింది,సీసీ పుటేజ్ దృశ్యాల ఆధారంగా పోలీసు బృందాలు వెతుక్కుంటూ ఆ గ్రామానికి వెళ్ళారు.బాలికను కంబాల లక్ష్మీ,అబ్బూరి వెంకటేశ్వరమ్మ కి అప్పగించగా ఆమె ఇంట్లో ఉన్నట్లు గుర్తించి ఇరువుర్ని అదుపులోనికి తీసుకున్నారు.చిన్నారిని ప్రభుత్వ వైద్యశాల్లో ఏఎస్పీ నాచ్‌కెట్ శెల్కే,అడ్మిన్ ఏఎస్పీ సుప్రజా,జిజిహెచ్ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో సిఐ అన్వర్ భాషా తల్లి రోష్నీకి అప్పగించారు.నేరం జరిగిన 24గంటల్లోనే పసికందును గుర్తించి వారి తల్లిదండ్రుల చెంతకు చేరి్చనందుకు ఉన్నతాధికారులు కొత్తపేట పోలీసులను ప్రశంసించారు.కేసులోని ముద్దాయిలను పట్టుకోవడంలో,సమాచారం సేకరించడంలో ప్రతిభ కనబరిచిన కొత్తపేట ఇన్‌స్పెక్టర్ అన్వర్ భాషా సిబ్బంది ఎస్సైలు శ్రీనివాసరావు,లక్ష్మీనారాయణరెడ్డి,ఏఎస్సై ఆంథోని, కె.కుమారి,హెడ్ కానిస్టేబుల్ నక్క రవి,హెడ్ కానిస్టేబుల్ వీరభద్రం,కానిస్టేబుల్ శ్రీకాంత్‌రెడ్డి,సునీతలను గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ అభినందించారు.

## సమాజ సేవ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

గుంటూరు క్రైమ్, అక్టోబర్ 5, ప్రభాతవార్త : సమాజ సేవ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో విడదీయరాని భాగం కావాలని టిడిపి బిసి సీనియర్ నాయకుడు డాక్టర్ నిమ్మల శేషయ్య అన్నారు.తెనాలిలో కొల్లిపర బసవలింగమ్మ చారిటీస్ సత్రం నూతన భవన నిర్మాణానికి గురువారం ఆయన విరాళం అందజేశారు.సత్రం నిర్మాణం కోసం రూ.20వేలు తన తరుపున



చారిటబుల్ ట్రస్టు సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా శేషయ్య మాట్లాడుతూ ప్రజోపయోగ కార్యక్రమాలు చేయడానికి ప్రతి ఒక్కరూ తనకు తోచిన రీతిలో ముందుకు రావాలన్నారు.వైద్యపరంగా ఎన్నోరకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తాను,ఇతర సేవా కార్యక్రమాల్లో తనవంతు సాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నానన్నారు.చిన్నదా,పెద్దదా అనేదానితో నిమిత్తం లేకుండా తమకు తోచిన స్థాయిలో ఎవరికి వారు సమాజానికి తోడ్పాటు నందించాలన్నారు.సేవాగుణం,దాతృత వ్ంతో సమాజంలోని అణగారిన వర్గాలను ఆదుకోవడంతో పాటు వారికి అండగా నిలిచి పదిమందికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జనార్ధన్,ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వార్త



# మురికిపూడిలో 'జగనన్న ఆరోగ్యసురక్ష'

చిలకలూరిపేట, అక్టోబర్5, ప్రభాతవార్త: మండలంలోని మురికిపూడి గ్రామంలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్కడ హెల్త్‌క్లీనిక్‌ను ఎర్పాటుచేశారు. జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో ప్రజలందరికి ఉచితంగా జరిగే పరీక్షలు, ప్రభుత్వం ఇచ్చే సదుపాయాల గురించి వివరించారు. అదేవిధంగా ఆరోగ్యసురక్ష బుక్‌లెట్స్ ను మంత్రి విడదల రజిని



అందచేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట ఎంపిపి దేవినేని శంకరరావు, మార్కెట్‌యార్డ్ చైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్, వైసిపి మండల అధ్యక్షుడు గుత్తా వేమలయ్య, మండల పార్టీ నాయకులు, గ్రామపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అవయవదానం చేసిన వ్యక్తి కుటుంబానికి మంత్రి రజనీ పరామర్శ

చిలకలూరిపేట, అక్టోబర్5, ప్రభాతవార్త: పట్టణంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇంటర్ విద్యార్ది కట్టా కృష్ణ మృతిచెందిన సంగతి విదితమే. కాగా అతనికి బ్రెయిన్‌డెడ్‌కాగా అతని అవయవాలను రాష్ట్రంలో 5గురికి అమర్చి వారికి ప్రాణదానం కల్పించారు. కాగా కట్టా కృష్ణ కుటుంబసభ్యులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని బుధవారం వారి నివాసానికి వెళ్లి వారి తల్లిదండ్రులను పరామర్శించారు. మీబిడ్డ చనిపోయినా 5గురికి అవయవ దానం ఇచ్చి చరిత్రలో మిగిలారని మంత్రి కొనియాడారు. మంత్రి తో పాటు పరామర్శిం చిన వారిలో వైసిపి నాయకులు విడదల గోపి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పెచ్చుమీరుతున్న వైసిపి అరాచకాలు, దాడులు : మాజీమంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట, అక్టోబర్5, ప్రభాతవార్త: రాష్ట్రంలో అధికార వైసిపి అరాచకాలు, దాడులు రోజురోజుకు పెచ్చుమీరుతున్నాయని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరికి సంఘీభావం తెలిపేందుకు నంద్యాలనుంచి పాదయాత్ర చేస్తూ వస్తున్న టిడిపి అభిమాని నారాయణపై వినుకొండలో వైసిపి కార్యకర్తలు దాడిచేయడం అత్యంత హేయమని, పిరికిపంద చర్యఅని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. వృద్ధుడిపై దాడీచేసి గాయపరిచిన నిందితులను వెంటనే అరెస్ట్‌చేసి కఠినంగా శిక్షించాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు.

# పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి

చిలకలూరిపేట, అక్టోబర్5, ప్రభాతవార్త: ప్రజలకు మంచి చేసినవారు, ప్రజల మేలుకోసం పాటుబడుతున్న వారికి ఎప్పటికి హని జరగదు అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. తాత్కాలికమైన ఇబ్బందులు రావచ్చు, అంతిమ విజయం మాత్రం ఎప్పటికి ధర్మానిదే అని ఆయన వ్యాఖ్యానించారు. చంద్రబాబు విషయంలో ఇదే



జరుగుతుందని ఆయన తెలిపారు. అక్రమ కేసుల మబ్బులన్నీ తొలగిపోయి నిండు చంద్రుడిలా చంద్రాబాబు మళ్లీ ప్రజలమధ్యకు వస్తారని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు త్వరగా జైలునుంచి విడుదల కావాలని ఆయన క్షేమాన్ని కోరుతూ విజయవాడు పడమటలోని నల్లూరి కళ్యాణమండంప శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్దానంలో టిడిపి రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి ఆధ్వర్యంలో గురువారం విష్ణు, లలిత సహస్రనామాలు, హనుమాన్‌ఛాలీసా పారాయణం చేశారు. రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి ఆహ్వానం మేరకు ప్రత్తిపాటి ఈ పూజలలో పాల్గొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్, రిమాండ్‌ను రీకాల్‌చేయాలనే సంకల్పంతో ఈ మహత్తర దైవకార్యాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ సాధికారసమితి నాయకులు బుచ్చయ్య, గుంటూరు మార్కెట్ యార్డ్ మార్కెట్ చైర్మన్ మన్నవ సుబ్బారావు, మాజీ శాసనమండలి సభ్యుడు ఎఎస్ రామకృష్ణ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# 'వ్యర్థ కాగితాలతో కొత్త పుస్తకాలను తయారుచేయొచ్చు'

చిలకలూరిపేట, అక్టోబర్5, ప్రభాతవార్త: వ్యర్దమైన కాగితాల ద్వారా నూతనంగా కొత్త పుస్తకాలను తయారుచేయవచ్చునని అసిస్ట్ సంస్ద డైరక్టర్ జాష్టి రంగారావు అన్నారు. గురువారం పట్టణంలోని వికాస్ స్కూల్ ఆవరణలో ఐటిసి, అసిస్ట్ ఆధ్వర్యంలో వెల్‌బీయింగ్ ఔట్‌ఆప్ వేస్ట్ అను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ ఒక టన్ను కాగితాలు తయారుచేయటానికి 20 చెట్లను ఉపయోగించడం జరుగతుందని తెలిపారు. వేస్ట్ పేపర్స్, బుక్స్‌ను అసిస్ట్ వారికి అందచేయవలసినదిగా పాఠశాల విద్యార్దులకు, యాజమాన్యానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస్ పాఠశాల డైరక్టర్ దండా పవన్‌కుమార్, వికాస్ ప్రిన్సిపల్ ప్రమీల, అసిస్ట్ అసిస్టెంట్ డైరక్టర్ జాష్టి విష్ణుప్రియ, అసిస్ట్ కో ఆర్డినేటర్ దుర్గారాణి, వికాస్ పాఠశాల విద్యార్దులు పాల్గొన్నారు.

# క్రీడాకారునికి రూ 20వేల ఆర్థికసాయం



చిలకలూరిపేటటౌన్, అక్టోబర్5, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన స్కేటింగ్ క్రీడాకారుడు తేజేష్ చైనాలో జరగనున్న ఏషియన్ ఆటలపోటీలలో భారతదేశం తరుపున పాల్గొననున్నారు. కాగా అతనికి రవాణా ఖర్చుల నిమిత్తం పట్టణానికి చెందిన వివేకానంద సేవాసమితి, ఆర్యవైశ్య విద్యా నిధి సంయుక్తంగా రూ 20వేలు ఆర్థిక సహయాన్ని గురువారం అందచేశారు. ఈ సందర్బంగా ఆర్యవైశ్య విద్యానిధి కన్వీనర్ పొట్టి శ్రీరాములు మాట్లాడుతూ తేజేష్ స్కేటింగ్‌లో ఉన్నత ప్రతిభ చూపించి భారతదేశానికి, చిలకలూరిపేట పట్టణానికి మంచిపేరు, తగిన గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవాసమితి అధ్యక్షుడు వివి సత్యనారాయణ, కోట కృష్ణుడు, చిలకలూరిపేట రోటరిక్లబ్ అధ్యక్షుడు కాపు వెంకట్రావు తదితరులు పాల్గొని తేజేష్‌ను అభినందించారు.

# రోటరీక్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

చిలకలూరిపేట, అక్టోబర్5, ప్రభాతవార్త: నిరంతరం విద్యార్దుల భవిష్యత్తే లక్ష్యంగా వారిని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతూ దేశ పునర్నిర్మాణానికి తోడ్పడే ఉపాధ్యాయులను గౌరవించడం మా సాంప్రదాయమని సిఆర్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు నాగులపాటి చంద్రశేఖరరావు అన్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో రోటరి కమ్యూనిటీ హాల్‌లో విశ్రాంత అధ్యాపకులైన నాగులపాటి చంద్రశేఖర రావు, బైకా నాగిరెడ్డి, డాక్టర్ పిపి సుబ్బారావు, మండవ లక్ష్మి నారా యణ, తోటకూర వేంకటనారాయణలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరిక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాపు వెంకట్రావు, ఆళ్ల వేమనరెడ్డి, రోటరి డైరక్టర్లుడాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, కొల్లా సాంబయ్య, తియ్యగూర యశ్వంత్‌రెడ్డి, మానం శ్రీనివాసరావు, పిఎస్‌వి ప్రసాద్, జివి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



# లింగారావుపాలెంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

యడ్లపాడు, అక్టోబర్ 5, ప్రభాతవార్త : మండల పరిధిలోని లింగారావుపాలెం గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న అరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. గ్రామంలోని సచివాలయం వద్ద నున్న ఉపఅరోగ్య వైద్య శాలలో



ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని స్దానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో మొత్తం 416మంది రోగులు ముందుగా ఓపీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. తదుపరి ఈసీజీ, బీపీ, షుగర్, వంటి వివిధ రకాల రక్తపరీక్షలు నిర్వహించిన వారిని అయా ప్రత్యేక వైద్యుల వద్దకు పంపటంతో వారు వారి పరీక్షల అదారంగా చికిత్సలు నిర్వహించారు. ఇద్దరు వివిధ విభాగాల్లో వైద్యనిపుణులు, ముగ్గురు వైద్యులు విచ్చేసిన రోగులను పరీక్షించారు. ఇందులో భాగంగానే జగనన్న కంటి చూపు కార్యక్రమంలో భాగంగా 110మందికి పరీక్షలు నిర్వహించారు. మెరుగైన చికిత్సలు నిమిత్తం 32మందిని గుర్తించి కార్పొరేట్ సౌకర్యాలు కలిగిన వైద్యశాలలకు రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు, అధికారులు, మండల స్దాయి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'పర్యాటకుల మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి'

యడ్లపాడు, అక్టోబర్ 5, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండవీడు కోట ప్రాంతానికి విచ్చేసే పర్యాటకులకు మౌలికవసతులపై అదేవిధంగా కార్తీక మాసంలో అధికంగా వచ్చే పర్యాటకులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయుటకు గురువారం చీఫ్ కన్జర్వేటర్ అఫ్ ఫారెస్ట్ వై శ్రీనివాసరెడ్డి, పల్నాడు జిల్లా అటవీశాఖ అధికారి ఎన్ రామచంద్రరావు, కొండవీడు అభివృద్ధి కమిటి కన్వీనర్ కల్లి శివారెడ్డి పరిశీలించారు. ఘాట్ రోడ్డు సమీపంలో ఉన్న ప్రాంతాన్ని ఉసిరి, జమ్మి, మేడి లాంటి చెట్లను ఏర్పాటుచేయటం అదేవిధంగా విశ్రాంతి తీసుకొనుటకు అధనపు బెంచీలను ఏర్పాటుచేయటం, పర్యాటకులకు అందుబాటులో త్రాగునీటిని సిద్దంచేయటం, అదేవిధంగా అధునాతన వసతులతో కూడిన హోటల్ ఏర్పాటు వంటివాని ఏర్పాటుకు వారు పరిశీలించారు. పర్యాటకులు విశ్రాంతి తీసుకునే విధంగా చర్యలు తీసుకోనున్నామని తెలిపారు.



# రోడ్డుప్రమాదంలో ఇద్దరికి గాయాలు



బెల్లంకొండ, అక్టోబర్ 5, ప్రభాతవార్త: బెల్లంకొండ మండల పరిధిలో బెల్లంకొండ అడ్డరోడ్డు వద్ద శ్రీ కొళ్లూరు ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో గుంటూరు–హైదరాబాద్ ప్రధాన రహదారిపై పెద్ద గుంతలు ఉండటంతో గుంటూరుకు సంబంధించిన వ్యక్తులు బైక్ పై వెళ్తూ ఉండగా, రోడ్డు ప్రమాదం జరిగింది.. రోడ్డుపై ఉన్న గుంతల్లో పడి ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి.. వీరిని 108 ద్వారా సత్తెనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో అందరి ఆరోగ్య బాధ్యత ప్రభుత్వం తీసుకుంది -ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట, అక్టోబరు4 ప్రభాతవార్త : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో రాష్ట్రాంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్య బాధ్యతను సియంవైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం తీసుకుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులతో కలిసి కార్యక్రమంలో ఎమ్మెల్యేపాల్గొన్నారు. హాజరైన వారికి ఆయన వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైద్యం పై ప్రత్యేకశ్రద్ధను సియం జగన్ మోహన్‌రెడ్డి తీసుకున్నారని తెలిపారు. ఆరోగ్య సురక్ష ప్రత్యేక కార్యక్రమాన్ని పేర్కొన్నారు. ఇంటి వద్దకే వైద్యంతీసుకు వెళ్లటం ఆరోగ్య సురక్ష లక్ష్యమన్నారు. అదే విధంగా ఆరోగ్యశ్రీతో ఎన్నో లక్షలాదిమందికి మేలు జరుగుతుందన్నారు. దీంతోపాటు సియం సహాయ నిధి నుండి కోట్ల రూపాయాలు వ్యయం చేసి వేలాది కుటుంబాలకు ఆర్దిక భారం లేకుండా ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు. ఆరోగ్య సురక్షను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# తిరుమలలో అవగాహన సదస్సు

రొంపిచర్ల, అక్టోబరు4 ప్రభాతవార్త : స్దానిక తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఎడ్యుకేషన్ సాఫ్ట్‌వేర్, యాంటి వైరస్ అవాహనకు ముఖ్య అతిధిగా ఇంటెలిజెన్స్ డిపార్టమెంట్ డిఎస్‌పి జె లక్ష్మయ్య పాల్గొన్నారు. విద్యార్ధులకు సమాజం పట్ల, మనలో దాగి ఉన్నటువంటి నైపుణ్యాన్ని ఏ విధంగా వ్యక్తంపరచాలో వివరించారు. విద్యాను అభ్యసించే పద్దతులు వాటిని ఎలా సద్దినియోగం చేసుకోవాలో తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ విద్యార్ధులు సమాజంలో ఏ విధంగా మెలగాలో, దేశానికి ఏ విధంగా సేవ చేయాలో సూచించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ పాల్గొన్నారు. అధ్యాపకులు, విద్యార్ధులు అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి పర్యటన

నరసరావుపేట, అక్టోబరు4 ప్రభాతవార్త : మండలంలోని గ్రామాలలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బుధవారం పర్యటించారు. పెట్లూరివారిపాలెం గ్రామంలో గ్రామ మాజీ ఎంపీటీసి కుంచాల యలమయ్య కుటుంబాన్ని తన పర్యటనలో ఆయన పరామర్శించారు. యలమయ్య మృత దేహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళి తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ



యలమయ్య కుటుంబానికి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. వారి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యంగా ఉండాలన్నారు. గ్రామంలో పెద్దలను, పార్టీ నాయకులను కలిసారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం : ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల, అక్టోబర్ 5 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. వెల్దుర్తి మండలం కండ్లకుంటలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎటువంటి ఖర్చు లేకుండా



ప్రజలకు సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలందించడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సైతం వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలందిస్తున్నట్లు చెప్పారు. వైద్య వృత్తిలో ఎంతో అనుభవం కలిగిన సూపర్ స్పెషాలిటీ వైద్యులు పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేస్తున్నారన్నారు. ఇకపై వైద్య సేవలు కోసం పట్టణాలు వెళ్లాల్సిన పని లేదని, డాక్టర్లే మీ వద్దకు వస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వైద్యులచే ఎమ్మెల్యే పీఆర్కే వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఎమ్మెల్యే పీఆర్కే చేతుల మీదుగా ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా శివరామయ్య, ఉపాధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి, బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ వెంకటరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు పుల్లారెడ్డి, ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ కోటేశ్వరరావు, పీఆర్ ఏఈ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ శ్రీరాం తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని గౌడ కాలనీలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలోనూ ఎమ్మెల్యే పీఆర్కే పాల్గొన్నారు. వైద్య శిబిరంలో ప్రజలకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని కంభంపాడులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైసీపీ నియోజకవర్గ నేత బూడిద శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజినిదేవి, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, సర్పంచ్ యశోధమ్మ, గ్రామ పెద్దలు ఆరికట్ల చంద్రశేఖరరెడ్డి, ప్రాన్సిస్, పంచాయతీ కార్యదర్శి బిట్టు వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై చేరిక పీఆర్కే

ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ప్రజలు వైసీపీలో చేరుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. వెల్దుర్తి మండలం గొట్టిపాళ్లకు చెందిన సుమారు 40 టీడీపీ కుటుంబాలు గురువారం ఆ పార్టీని వీడి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కండువాలను కప్పి ఎమ్మెల్యే పీఆర్కే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమన్యాయం వైసీపీతోనే సాధ్యమన్నారు. కుల, మత, రాజకీయ పార్టీల బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచితస్థానం ఉంటుందని, వైసీపీ గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్యే పీఆర్కే కోరారు.

# నూతన రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

మాచర్ల పట్టణంలో నూతన రోడ్డు నిర్మాణానికి గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ రూ. కోటి వ్యయంతో ఆర్‌కేసీ స్టాఫ్ కాలనీ నుంచి కేసీపీ గెస్ట్‌హౌస్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మాజీ చైర్మన్ తురకా కిషోర్, వేముల కల్యాణి, ఎర్రాకుల సిద్ధయ్య, బుట్టి చందంకుమార్, శంకర్, మదార్‌సాహెబ్, సుభానిసాహెబ్, అబ్దుల్ జలీల్, మున్నా మురళీ యాదవ్, గోపవరపు నాగేశ్వరరావు, మందా సంతోష్, కంభంపాటి అనిల్, చవ్వా బాలస్వామిరెడ్డి, లెనిన్‌బాబు, కేసీపీ జనరల్ మేనేజర్ వెంకటరమణ, వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం....జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం



దుర్గి, అక్టోబర్ 5, ప్రభాతవార్త : అందరికి ఆరోగ్యం.....జగనన్న ఆరోగ్య సురక్ష అని జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద అన్నారు. గురువారం కోలగొట్లలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం జరిగింది. ఈ సందర్బంగా దుర్గి, ముటుకూరు పిహెచ్‌సి వైద్యులు 263 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. వీరిలో 21 మందిని మెరుగైన చికిత్సకు రిఫరల్ చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను నిర్వహిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యశిబిరాన్ని జిల్లా మలేరియా అధికారి, జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేకాధికారి డాక్టర్ రవీంద్ర సందర్శించారు. సుమారు 3 గంటల సమయంలో శిబిరానికి వచ్చిన ప్రత్యేకాధికారికి వైద్యులు అందుబాటులో లేకపోవటాన్ని గుర్తించారు. మద్యాహ్నం భోజనానికి వెళ్ళిన వైద్యులు ఆ సమయానికి తిరిగి రాలేదు. అధికారి వచ్చిన సమాచారం తెలుసుకున్న వైద్యులు హుటాహుటిన శిబిరానికి చేరుకున్నారు. వైద్యులకు పలు సూచనలు చేశారు. ఎంపిడిఒ సమతావాణి, తహశీల్దారు రమేష్‌కుమార్, డాక్టర్ సతీష్, గ్రామ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి సభ్యులు, యంసివో బెంజిమెన్, ఆరోగ్య, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపావి ఒక వైపు అక్రమ సంపాదన- మరోవైపు టిడిపి పై అక్రమ కేసులు

నరసరావుపేట, అక్టోబరు4 ప్రభాతవార్త : రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం ఒక వైపు అక్రమ సంపాదన చేస్తూ మరో వైపు టిడిపి నాయకులపై అక్రమ కేసులు పెడుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. బుధవారం స్దానిక టిడిపి కార్యాలయం వద్ద మాజీ సియం చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా నిర్వహిస్తున్న ధర్నా 22వ రోజుకు చేరింది. కార్యక్రమానికి పార్టీ సీనియర్‌నాయకులు కొల్లి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ధర్నాలో నాయకులు వేములపల్లి వెంకట నర్సయ్య, వాసిరెడ్డి రవి, వేల్పుల సింహాద్రియాదవ్, నల్లపాటి రాము, షరీఫ్ ఎంఆర్ శేషగిరిరావు, రావెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు వేల కోట్లు అక్రమంగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. భూములు కబ్జా చేస్తున్నారని విమర్శించారు. త్వరలోనే చంద్రబాబుకు న్యాయస్దానంలో న్యాయం జరుగుతుందని, వచ్చే ఎన్నికలలో అధికారపార్టీకి ఓటమిని ప్రజలు ఇస్తారని డాక్టర్ అరవిందబాబు అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మబు, రఫీ, గూడూరి శేఖర్, శేషమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు మృతి చెందిన కుటుంబానికి పరామర్శ

నరసరావుపేట టౌన్, అక్టోబరు4 ప్రభాతవార్త : పిడుగుపాటుకు మృతి చెందిన వారి కుటుంబాలను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. పార్టీ తరుపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా వారికివైకాపా తరుపున ఆర్థిక సహాయం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని వెంగళరెడ్డి కాలనీ చెందిన యువకుడు అమార్ (28) రావిపాడు గ్రామానికి చెందిన ఆరోగ్యంతో కలిసి చిలకలూరిపేట నుండి నరసరావుపేటకు వస్తుండగా మార్గ మధ్యంలో వర్షం రావడంతో చెట్టుకు కిందకు వెళ్లారని పిడుగు పడి అమీర్ అక్కడికక్కడే మృతిచెందారని ఎమ్మెల్యే తెలిపారు. వర్షం పడుతున్న సమయంలో, ఉరుములు వచ్చే సందర్భంలో ఎవ్వరూ చెట్ల క్రింద ఉండవద్దని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పిడుగుపాటుకు గురైన వారి కుటుంబానికి ఆదుకునే కార్యక్రమం చేస్తా మని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్దానిక వార్డు కార్యకర్తలు ఉన్నారు.

## అందరికీ మెరుగైన వైద్యం...అదే జగనన్న నినాదం

పొన్నూరు, అక్టోబర్ 5,ప్రభాతవార్త: పేదలందరికీ మెరుగైన వైద్యాన్ని ఇంటి ముంగిటకే అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి పథకమూ పేదల కోసమేనన్నారు. గత ప్రభుత్వాలు సంపన్నుల కోసం పథకాలను ప్రవేశపెడితే అత్యధికశాతం ఉన్న పేదల కోసమే వైకాపా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.



గతంలో ఏ ప్రభుత్వం చేయలేనంతగా విద్య,వైద్యం, వ్యవసాయానికి ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. 66రకాల వైద్య పరీక్షలతో పాటు 108రకాల మందులు ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని అవసరార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రభుత్వాసుపత్రులు జగనన్న పాలనలో మెరుగుపడ్డాయన్నారు. గత ప్రభుత్వాలు పేదల ఆరోగ్యాన్ని, ప్రభుత్వ వైద్యశాలలను పట్టించుకోలేదన్నారు. ప్రైవేట్ వైద్యశాలల్లో వైద్యం కోసం ఖర్చుపెట్టలేని పేదల కోసమే ప్రభుత్వాసుపత్రులను ఆధునీకరించామన్నారు. కార్పోరేట్ వైద్యాన్ని మించిన వైద్యం ప్రభుత్వాసుపత్రుల్లో జగనన్న ప్రభుత్వంలో అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, ఎంపిడిఓ ఆదిగోపుల శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి, ఎంపిపి భవనం పద్మలీల, సర్పంచ్ అశోక్, రుద్రపాటి ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

పొన్నూరు, అక్టోబర్ 5,ప్రభాతవార్త: వైకాపా బలోపేతానికి శక్తివంచన లేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యను గెలిపించే విధంగా ఐకమత్యంతో ముందుకు సాగాలని వైకాపా పట్టణాధ్యక్షుడు ఎంఎ మహమూద్ కోరారు. పార్టీ కార్యాలయంలో మహమూద్‌ను పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి మహమూద్ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అమలు



చేస్తున్న పథకాలను ఇంటింటికి తీసుకెళ్ళి రానున్న రోజుల్లో పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ఆరేటి మదుసూధనరావు, షేక్ వలిబాషా తదితరులున్నారు.

## క్షతగాత్రురాలు ధనలక్ష్మిని పరామర్శించిన ధూళిపాళ్ళ

పొన్నూరు, అక్టోబర్ 5,ప్రభాతవార్త: పట్టణంలో రోడ్ల విస్తరణలో భాగంగా పడవేసిన అసంపూర్తి భవనం నుండి ప్రమాదవశాత్తు కిందపడిపోయి తీవ్ర గాయాల పాలైన వేమూరి ధనలక్ష్మిని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం విలేకర్ల సమావేశంలో నరేంద్రకుమార్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అసమర్ధ ప్రభుత్వమని, అందుకు ధనలక్ష్మి సంఘటనే నిదర్శనమన్నారు. పట్టణంలోని జీబిసి రోడ్డు వైడింగ్‌వల్ల జరిగిన నష్టాన్ని మనం ఇవాళ కళ్ళతో చూస్తున్నామన్నారు. ధనలక్ష్మికి కలిగిన నష్టం మన లాంటి వాళ్ళకు కూడా ఆవేదన కలిగిస్తుందన్నారు. రోడ్డు విస్తరణ చేసే సమయంలో వచ్చిన అధికారులు ఆ తర్వాత పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రోడ్డు విస్తరణ సమయంలో ధనలక్ష్మి కుటుంబం



అధికారులను వేడుకున్నా పట్టించుకోలేదన్నారు. మా ఇంట్లో అనారోగ్యంతో చాలా మంది ఉన్నారు. మేము నిదానంగా పగులకొట్టుకొంటామన్నా, అధికారులు ఖాతరు చేయకుండా అన్యాయంగా అక్రమంగా పగులకొట్టడం సరైన విధానమా..?అని ప్రశ్నించారు. పడగొట్టే ముందు మీకు కావాల్సింది చేస్తాము, మీకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాము... పనులు అన్ని చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పుడు పత్తాలేకుండా పోయారన్నారు. పడగొట్టే ముందే కావాల్సిన నిధులు సమకూర్చుకోకుండా పడగొట్టడం అధికారుల అనాలోచిత నిర్ణయమన్నారు. భవనాలు పడగొట్టి 50రోజులు కావస్తున్నా ఇంత వరకు పనులు ప్రారంభించకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యుత్, మునిసిపల్, ఆర్అండ్‌బి అధికారుల వద్ద డబ్బులు లేకుండానే భవనాలను పగులకొట్టారన్నారు. పగులకొట్టినప్పుడు చూపిన ఉత్సాహం ఆ తర్వాత ఏమైందని నరేంద్రకుమార్ ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే, మునిసిపల్, అధికారులదే పూర్తి బాధ్యత అన్నారు. పడగొట్టే సమయంలో పోలీసువారు, మునిసిపల్‌వారు, ఆర్అండ్‌బి వారు అమితమైన ఉత్సాహం చూపించారని, ఆ తర్వాత ఆ అధికారులంతా ఏమయ్యారని ప్రశ్నించారు. ధనలక్ష్మిని పరామర్శించినవారిలో కారుమూరి శ్రీనివాసరావు, జిఎంఎస్ గుప్తా, తాడికొండ సుధీర్, రవి, తవ్వా రమేష్, బండ్లమూడి బాబూరావు, పిన్నమనేని కోటేశ్వరరావు, వేజండ్ల హనుమంతరావు, బాజిసాహెబ్,అనిశెట్టి వీరబాబు, లక్ష్మీనారాయణచౌదరి, మొవ్వా వెంకటకృష్ణ, సీతారామయ్య, ఆరె వరప్రసాద్, సుబాని, వినోద్ తదితరులున్నారు.



## మాజీ మంత్రి బండారుపై కఠిన చర్యలు తీసుకోవాలి

పొన్నూరు, అక్టోబర్ 5,ప్రభాతవార్త: రాష్ట్ర మంత్రివర్యురాలు ఆర్కే రోజాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి, టిడిపి నేత బండారు సత్యనారాయణపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్ మూకిరి అనీల్‌కుమారి డిమాండ్ చేశారు. మంత్రి ఆర్కే రోజాను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ రోజాకు సంఘీభావంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా అనీల్‌కుమారి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి వీలులేకుండా పోలీసులు కఠిన చట్టాలను అమలు చేయాలన్నారు. మహిళలను అనరాని మాటలతో కించపరచడం సరైన విధానమా అని ప్రశ్నించారు. టిడిపి నాయకులు మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆమె ప్రశ్నించారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే టిడిపి నాయకులకు మహిళా లోకం మొత్తం తగిన రీతిలో బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గేరా కుమారి, కంచర్ల మాణిక్యం పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## ప్రజల ఆరోగ్య సమస్యలు ప్రతి ఇంటికి వెళ్ళి తెలుసుకోవాలి

తెనాలి, అక్టోబరు 5, ప్రభాత వార్త : జగనన్న ఆరోగ్య సురక్ష ప్రాధాన్యత క్రమంలో ప్రజల ఆరోగ్య సమస్యలను ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళి తెలుసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు అన్నారు. పట్టణ పరిధిలోని అన్ని సచివాలయాల ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందితో గురువారం నిర్వహించిన సమావేశంలో ఎఎన్ఎంలకు, ఆశా కార్యకర్తలకు కొన్ని సూచనలు చేశారు. ఇంటింటికి తిగిరి హిమోగ్లోబిన్, బిపి, షుగర్ టెస్టులు నిర్వహించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ దీర్ఘకాలిక వ్యాధులతో బాదపడుతున్న ప్రజలను గుర్తించి వారిని కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. 5వ తేది నుండి నిర్వహించే ప్రత్యేక వైద్య శిబిరాల వద్దకు తీసుకువచ్చి వైద్య ప్రముఖుల ద్వారా పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ అయ్యేలా చూడాలన్నారు. ముత్తెంశెట్టిపాలెం, సాలిపేట, గాంధీనగర్, పాండురంగపేట, చినరావూరు సచివాలయాల్లోని ఎఎన్ఎంలు లక్ష్మీప్రసన్న, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు. ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించే సర్వేని సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణసుబ్బరాయణం, మున్సిపల్ ఆరోగ్య అధికారి డాక్టర్ కారుమూరి హెలెన్‌నిర్మల, సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్‌రెడ్డి, యుఎల్‌బి ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, సీనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ జి.రవికుమార్, సబ్‌యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, సూపర్‌వైజర్ దీపాల శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు, నవీన్, బహీర్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల నిర్వహణకు కొలకలూరు గ్రామానికి ప్రత్యేక ప్రాధాన్యత

తెనాలి, అక్టోబరు 5, ప్రభాత వార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేదల పట్ల అంకిత భావంతో, నవరత్నాల ద్వారా కల్పించిన సంక్షేమ పథకాల అమలు విషయంలో నియోజకవర్గంలో కొలకలూరు గ్రామ ప్రాంతానికి అధిక ప్రాధాన్యం కల్పించారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని



కొలకలూరు గ్రామ పరిదిలో గల ఖాజీపేటలో 15వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే శివకుమార్ నిర్వహించారు. ఆయన వెంట ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, వైఎస్ ఎంపిపి కోడూరి స్వప్నరమేష్, ఎంపిటిసి దోసపాటి నాగదేవిక, ఎంపిటిసి 2 కాళిశెట్టి ఫణికుమార్, ఎంపిటిసి 4 చెక్కా సీతమ్మ తదితర వైసిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు గ్రామ వాలంటీర్లు వెంట రాగా తంగెళ్ళమూడి డొంకరోడ్డు నుండి కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇంటింటికి వెళ్ళి నవరత్నాలు ద్వారా అందుతున్న సంక్షేమ ఫలాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంత సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే శివకుమార్ ఆ ప్రాంతంలో అనూహ్య రీతిలో స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ ఎన్నికల తరువాత పార్టీలతో పని లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం వారి ఖాతాల్లో నేరుగా జమ అయ్యేలా పంపిణీ చేస్తున్నామని రాజకీయాలకు తావు లేని విధంగా సంక్షేమ ఫలాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికే చెందుతుందన్నారు. కుటుంబాల వారీగా సంక్షేమ వివరాలు పొందుతున్న వారి వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగలకుదురులో అనూహ్య రీతిలో రిలే దీక్షలు

తెనాలి, అక్టోబరు 5, ప్రభాత వార్త : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు, రిమాండ్ తరువాత రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించిన క్రమంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా అంగలకుదురు గ్రామంలో బాబు కోసం మేము సైతం అంటూ రిలే దీక్షలను వినూత్న రీతిలో రోజుకో పద్దతిలో ప్రభుత్వ



విధానాలను నిరశిస్తూ నినాదాలు చేస్తూ దీక్షలను కొనసాగించారు. ఈ క్రమంలో గురువారం రిలే దీక్షలో చెన్నుపాటి తేజ, నలుకుర్తి విజయ, చాగంటి విజయలక్ష్మీ, మొవ్వా లక్ష్మీకోటేశ్వరి, ఆచంటి వజ్రమ్మ, దీక్షకు ఉపక్రమించగా పలువురు నాయకులు తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. పట్టణ పార్టీ అద్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, శాఖమూరి చిన్నా, రావిసూర్యకిరణ్‌తేజ దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని తెలిపారు. గ్రామ పార్టీ అధ్యక్షులు కనగాల శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి సూర్యదేవర వెంకట్రావు, మాజీ సొసైటీ అధ్యక్షులు అలపర్తి సుధాకర్, వార్డు మెంబర్లు ఐనంపూడి పార్వతి, ఉరిటి శ్రీను, కనగాల హరి, చక్రధర్, తిరుమలేష్, వడ్లమూడి సాయి, సత్యం, ఆదినారాయణ, చైతన్య, వెంకటేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పట్టణంలోని బోసురోడ్డు స్వరాజ్ సెంటర్లో బాబు కోసం మేము సైతం రిలే దీక్షా శిబిరంలో గురువారం చంద్రబాబుపై ఉన్న రిమాండ్‌ను ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి ఆలపాటి ఆద్వర్యంలో 23వ రోజు రిలే దీక్షను కొనసాగించారు. సాయంత్రం మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. దీక్షలో ఉన్న వారికి నిమ్మరం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. పలువురు మహిళా నాయకులు, పార్టీలోని క్రియాశీలక నాయకులు దీక్షలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కుట్ర కుతంత్రాలతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు

రేపల్లె, అక్టోబర్ 5, ప్రభాతవార్త : టిడిపి అధినేత చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయించడం రాజకీయ కు ట్రలో భాగమేనని టిడిపి సీనియర్ నాయకులు జీవి నాగేశ్వరరావు అన్నారు. గురువారం బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలేనిరాహారదీక్షలు 22వ రోజుకు చేరాయి. దీక్షలో రేపల్లె రూరల్ మండలంలోని చాట్రగడ్డ, మైనేనివారిపాలెం, సింగుపాలెం గ్రామాలకు చెందిన టిడిపి కార్యకర్తలు రిలేనిరాహారదీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా



నాగేశ్వరరావు మాట్లాడుతూ స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేవని, రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబుపై కక్ష, కుతంత్రాలతోనే ఇరికించారన్నారు. చంద్రబాబునాయుడు నిర్దోషిగా త్వరలోనే బయటకు వస్తారనా న్నరు. రానున్న ఎన్నికల్లో వైసిపి నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని,2024 ఎన్నికల్లో టిడిపిదే ఘన విజయమని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వై.ధర్మతేజ, సుబ్రమణ్యం, మురళీధర్‌రావు, సాయికుమార్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్‌కు కేంబ్రడ్జి సౌత్ ఆసియా బెస్ట్ స్టూడెంట్ సపోర్టు సెంటర్ అవార్డు

పొన్నూరు, అక్టోబర్ 5,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స యూనివర్సిటీకి ఇంగ్లాండ్‌లోని ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జి యూనివర్సిటీ ఇంగ్లీష్ అసెస్‌మెంట్ విభాగం నుంచి సౌత్ ఆసియా బెస్ట్ స్టూడెంట్ సపోర్టు సెంటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు లభించిందని వర్సిటీ వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల శ్రీలంక దేశంలోని కొలంబోలో జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఫర్ సెంటర్ లీడర్స్ ఆఫ్ సౌత్ ఆసియా అనే కార్యక్రమంలో విజ్ఞాన్స వర్సిటీకి సౌత్ ఆసియా బెస్ట్ స్టూడెంట్



సెంటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును అందజేసినట్లు చెప్పారు అంతేకాకుండా 2023సంవత్సరంలో కేంబ్రిడ్జి సౌత్ ఆసియా బెస్ట్ ప్రాక్టీసెస్ అండ్ సపోర్ట్ ఫర్ టీచర్స్ అండ్ స్టూడెంట్స్ అవార్డు లభించిందని తెలిపారు. ఇంగ్లండ్‌లోని ప్రఖ్యాత యూనివర్సిటీ కేంబ్రిడ్జితో విజ్ఞాన్ యూనివర్సిటీకి ఉన్న అవగాహన ఒప్పందం మేరకు కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు ప్రత్యేక కోర్సులు అమలు చేస్తున్నామని చెప్పారు. మల్టిపుల్ టీచర్ సపోర్ట్ వర్క్‌షాప్స్, ఇంగ్లీష్ అధ్యాపకులకు ప్రత్యేకమైన సెల్టా ట్రైనింగ్, పెట్(ప్రిలిమినరి ఇంగ్లీష్ టెస్ట్), బెక్(బిజినెస్ ఇంగ్లీష్ సర్టిఫికెట్) సర్టిఫికేషన్ కోర్సుల ద్వారా విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి ఆంగ్లభాషా ప్రావీణ్యాన్ని సంపాదిస్తున్నారని చెప్పారు. కొన్నేళ్ళుగా కేంబ్రిడ్జి యూనివర్సిటీ నిర్వహిస్తున్న సర్టిఫికేషన్ కోర్సులకు తమ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారని, దాదాపు వందశాతం మంది ఉత్తీర్ణులవుతున్నారని వెల్లడించారు. కేంబ్రిడ్జి యూనివర్సిటీ విజ్ఞాన్స యూనివర్సిటీలో నిర్వహిస్తున్న ప్రత్యేక కోర్సుల ఫలితంగా ఇక్కడి విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఆంగ్ల భాషను నేర్చుకోగలుగుతున్నారన్నారు. వారికి ఉద్యోగావకాశాలు కూడా పుష్కలంగా అందుతున్నట్లు తెలిపారు. ఈ అంశాలన్నింటిని పరిగణలోనికి తీసుకుని కేంబ్రిడ్జియూనివర్సిటీ ఇంగ్లీష్ అసెస్‌మెంట్ విభాగం నుంచి సౌత్ ఆసియా బెస్ట్ సపోర్టు సెంటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డుతో పాటు ఆథరైజ్డ్ సెంటర్‌గా నిలిచిందన్నారు.

## బైరెడ్డిని కలిసిన మైనార్టీ కమీషన్ సభ్యులు

పొన్నూరు, అక్టోబర్ 5,ప్రభాతవార్త: ఏపి స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని రాష్ట్ర మైనార్టీ కమీషన్ సభ్యులు షేక్ సైఫుల్లా గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ పొన్నూరులో కూడా క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి స్పోర్ట్స్ మీట్‌లు నిర్వహించాలని కోరారు. స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్‌గా బైరెడ్డి చేస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. సైఫుల్లాతోపాటు పలువురు కమిషన్ సభ్యులు కూడా ఉన్నారు.

## ప్రైవేట్ ఫైనాన్స్ బ్యాంకు మోసానికి మహిళ మృతి

### - న్యాయం చేయాలంటూ జీబిసి రోడ్డుపై పెద్ద ఎత్తున బైఠాయింపు

పొన్నూరు, అక్టోబర్ 5,ప్రభాతవార్త: ప్రైవేట్ ఫైనాన్స్ బ్యాంకు మోసానికి గురై ఓ మహిళ గుండెపోటుతో తనువు చాలించిన సంఘటన. మృతురాలి బంధువులు, స్థానికుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని చింతలపూడి గ్రామానికి చెందిన పర్రె మరియమ్మ(45) గ్రామంలోని ప్రైవేట్ ఫైనాన్స్ బ్యాంకులో పర్రె మరియమ్మ దూరపు బంధువు అయిన నల్లపు జ్యోతి డబ్బులు అవసరం నీ ఇంటిని బ్యాంకులో కుదువపెట్టి రుణం తీసుకుందామని నమ్మపలికింది. బ్యాంకు అధికారులను కలిసి మరియమ్మ ఇంటి కాగితాలు మీదు రుణం పొంది జ్యోతి రూ.3లోలు మరియమ్మకు ఇచ్చింది. మొత్తం ఆరు లక్షలు తీసుకున్నాం, నీకు మూడు లక్షలు, నాకు మూడు



లక్షలు అని జ్యోతి మరియమ్మకు చెప్పింది.ప్రతి నెలా రూ.6వేలు బ్యాంకుకు చెల్లించాలని చెప్పి జ్యోతి వెళ్ళిపోయింది. మరియమ్మ గుండెజబ్బు వ్యాధి గ్రస్థురాలు కావడంతో బ్యాంకుకు చెల్లించాల్సిన రూ.6వేలు రెండు నెలలు కట్టడం ఆలస్యమైంది. బ్యాంకు సిబ్బంది మరియమ్మ ఇంటికి వచ్చి సొమ్ము చెల్లించడం లేదు ఏంటని అడిగారు. నెలకు రూ.30వేలు చొప్పున మూడు నెలలకి ఇన్‌స్టాల్‌మెంట్ కట్టాలని చెప్పి బ్యాంకువారు కోరారు. అందుకు మరియమ్మ మేము తీసుకున్నది రూ.6లక్షలు మాత్రమేనని, అందుకు రూ.6వేలు మాత్రమే చెల్లించాలి గదా అని ప్రశ్నించింది. అప్పుడు బ్యాంకువారు మీరు తీసుకున్నది రూ.20లక్షలు అని చెప్పడంతో షాక్‌కు గురైన మరియమ్మ వెంటనే జ్యోతి ఇంటికి వెళ్ళి అడిగింది. జ్యోతి అదేమి లేదు. నేను మేనేజర్‌తో మాట్లాడతానని చెప్పింది. మరియమ్మ బ్యాంకు వారిని కలువగా మేనేజర్ ఇక్కడి నుంచి బదిలీ అయి వెళ్ళిపోయారు అనే సమాధానం వచ్చింది. ఈ విషయాన్ని మరియమ్మ రూర్ పోలీసులకు తెలిజేసింది. పోలీసులు సక్రమంగా స్పందించకపోవడంతో మరియమ్మ బ్యాంకు ఒత్తిడి తట్టుకోలేక గుండెపోటుతో మరణించినట్లు బంధువులు తెలిపారు. మరియమ్మ మృతదేహాన్ని జ్యోతి ఇంటి ముందు ఉంచి జీబిసి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. న్యాయం జరిగే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్ళి ఆందోళన కారులను శాంతిపచేశారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

రేపల్లె (నిజాంపట్నం), అక్టోబర్ 5, ప్రభాతవార్త :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష నిజా ంపట్నం మండలం బావాజిపాలెం గ్రామంలో నిర్వహించినట్లు ఎంపిపి మోపిదేవి నిర్మలాహరినాద్‌బాబు తెలియచేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి మత్యశాఖ జేడిఈ సురేష్, తహశీల్దారు కె.నెహ్రుబాబులు పాల్గొన్నారు. హరినాద్‌బాబు మాట్లాడుతూ ఈ పథకం పేదలకు గొప్ప వరమని పంచాయితీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. నిరుపేదలకు ఉచిత సేవలు అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పల్లెలో జగనన్న సురక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. సాదారణ వ్యాధులతో పాటు బీపి, షుగర్, గుండె, కంటికి అన్ని రకాల జబ్బులకు సంబంధించిన రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి వైద్య నిపుణులచే మందులను అందచేయటం జరుగుతుందన్నారు. అవసరమైతే శస్త్రచికిత్స కోసం ఆరోగ్యశ్రీ



వైద్యశాలలకు రిఫర్ చేసి అక్కడ మెరుగైన వైద్యసేవలు అందిస్తారన్నారు. దీర్ఘకాలింగా అనారోగ్యానికి గురైన వ్యక్తులతో పాటు ఇంటికే పరిమితమైన వృద్దులకు డాక్టర్లు ఇంటివద్దకే వెళ్ళి వైద్యసేవలు అందిస్తున్నారని ఈ విషయంపై ప్రజల నుండి హర్షాతిరేకలు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, ఎంపిపి సుబ్బారావు, ఎంపిటిసి నాజర్‌ఖాన్, గ్రామ సర్పంచ్ షేక్.నజీర్‌అహ్మద్, వీఆర్వో జ్యోతి, సచివాలయ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## హత్యకేసులో ముద్దాయి అరెస్టు

రేపల్లె, అక్టోబర్ 5, ప్రభాతవార్త : హత్య చేసిన కేసులో ముద్దాయిని అరెస్టు చేసి జైలుకు పంపించటం జరిగిందని సి.ఐ యం.నజీర్‌బేగ్ తెలియచేశారు. గురువారం స్థానిక టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీ రాత్రి 9గంటల సమయంలో పట్టణంలోని 4వ వార్డు అరవపల్లి రోడ్డు స్మశానం వద్ద 23వ ఆర్డుకు చెందిన మేక సాయికుమార్‌ను పాత గొడవల కారణంగా మద్యం మత్తులో ఉన్న బందెల రాజేష్ వరపు హర్ష అను అతను బీరు బాటిల్‌తో తలపై కొట్టి చంపినట్లు నిర్ధారణ కావటంతో మృతుని తల్లి మేక నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా మండలంలోని పెనుమూడి చెక్‌పోస్టు వద్ద ముద్దాయి అయిన బందెల హర్షను సి.ఐ నజీర్‌బేగ్, ఎస్సై నవీన్ వారి సిబ్బందితో ముద్దాయిని అదుపులోకి తీసుకున్నట్లు సి.ఐ తెలిపారు. ముద్దాయి కోర్టుకు హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు తెలియచేశారు. సి.ఐ వెంట కానిస్టేబుళ్ల వై.సోమశేఖర్, యం.నాగరాజు, ముగధారయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి కళాశాల విద్యార్థుల ప్రతిభ

నరసరావుపేట టౌన్, అక్టోబరు5 ప్రభాతవార్త : అండర్-18 అసోసియేషన్ జిల్లాస్థాయి ఖోఖో పోటీలలో వాగ్దేవి కళాశాల విద్యార్థులుమంచి ప్రతిభ చూపారు. స్థానిక ఎస్‌బి పురం జెడ్‌హెచ్‌ఎస్ లో పోటీలను నిర్వహించిన్నట్లు బుధవారం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు,



ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు వివరాలు తెలిపారు. ఖోఖో పోటీలలో తమ వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపారని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికైన వారిలో తమ విద్యార్థులు షేక్ అల్‌మాస్, కెఅరవింద్, బి గోపి ఉన్నారని పేర్కొన్నారు. తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలోనూ మంచి ప్రతిభ చూపాతారని ఈ సందర్భంగా వారు తెలిపారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు, డైరెక్టర్స్‌రామ కోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్రప్రసాద్, పి కృష్ణారావు, అచ్యుతరావు, పిడి రాయల ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెస్ట్ క్రికెట్ పోటీలు

నరసరావుపేట టౌన్, అక్టోబరు5 ప్రభాతవార్త : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎసిఎఎస్‌కెబిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో టెస్ట్ క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలను పర్యవేక్షించిన ఏపి క్రికెట్ కౌన్సిల్ అపెక్స్ సభ్యులు కెవి పురుషోత్తమరావు,గ్రౌండ్ అడ్మినిస్టేటర్ ఎన్ సీతాపతిరావులు వివరాలు తెలిపారు. అంతర్ జిల్లాల 23సంవత్సరాల లోపు బాలుర 3రోజుల టెస్ట్ క్రికెట్ పోటీల్లో భాగంగా కృష్ణా, ప్రకాశం జిల్లా జట్ల మధ్య మొదటి మ్యాచ్ జరిగిందన్నారు. నిన్నటి ఓవర్ నైట్ వికెట్ నష్టానికి 12పరుగులుగో బ్యాటింగ్ ప్రారంభించిన కృష్ణా జట్టు 181పరుగులు చేసింది. ఆ జట్టులోని సాత్విక్ 75పరుగులు చేసారు. ప్రకాశం జట్టుకిచెందిన సుమిత్ర, నవీన్‌లకు చెరో 3వికెట్లు లభించాయి. అనంతరం రెండో ఇన్సింగ్ ప్రారంభించిన ప్రకాశం జట్టులో ఆట ముగిసేసమయానికి 9వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేసింది. ఆ జట్టులో చిన్నారావు 50 పరుగులు చేసారు. కృష్ణా జట్టులోని చిన్నా6వికెట్లు సాధించారు.

## పల్నాడు కవితోత్సవం వేదిక మార్పు

నకరికల్లు, అక్టోబరు5 ప్రభాతవార్త : శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 8న ఆదివారం నిర్వహించే పల్నాడు కవితోత్సవం వేదికమార్పు జరిగిందని వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి గుండాల రాకేష్ బుధవారం తెలిపారు. పట్టణంలోని రామిరెడ్డిపేట రాధా సుందరకళ్యాణ వేదికలో కవితోత్సవం నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ ఉత్సవానికి ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన కవులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమాన్ని సాహితీవేత్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర సహాయ కార్యదర్శి గుండాల రాకేష్ కోరారు.

## సిద్దార్థ ఫార్మశీలో ప్రాంగణ ఎంపికలు

నరసరావుపేట టౌన్, అక్టోబరు5 ప్రభాతవార్త : స్థానిక జొన్నలగడ్డలోని సిద్దార్థ ఫార్మశీ కళాశాలలో బుధవారం దివిస్ ల్యాబ్ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఎంపికలకు వివిధ కళాశాలల నుండి యం ఫార్మశీ, బియస్సి, బి ఫార్మశీ, యంయస్ ఉతీర్ణులై న విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 70మంది విద్యార్థులు ఇంటర్వూలలో పాల్గొన్నారు. దివిస్ ప్రతినిధులు కె హరికృష్ణ ఎంపికలనునిర్వహించారు. ఎంపికైన బియస్సి విద్యార్థులకు రూ.18వేలు, బి-ఫార్మశీ, బి-టెక్ వారికి రూ.20వేలు, యంఎస్సీ వారికి రూ.22వేలు,యం ఫార్మశీ వారికి రూ.24వేలు వేతనం లభిస్తుందని ఈ సందర్భంగా కె హరికృష్ణ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ చెన్నుపాటి పవన్, ప్రిన్సిపాల్ డా.యస్‌యస్‌కె ప్రసాద్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్ అజయ్‌బాబు, డైరెక్టర్ కె రమేష్‌లు పాల్గొన్నారు.

## ఈశ్వర్ కళాశాలను సందర్శించిన నాస్‌కామ ఫౌండేషన్

నరసరావుపేట టౌన్, అక్టోబరు5 ప్రభాతవార్త : ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలను బుధవారం నాస్ కామ ఫౌండేషన్ ప్రతినిధులు సందర్శించారు. నోర్టన్, టిఎంఐ వారి సహాకారంతో ఉచిత శిక్షణ తరగతులను విద్యార్థులకు నిర్వహిస్తారని కళాశాల డైరెక్టర్ షరీఫ్, కార్యద ర్శి కరీంలు తెలిపారు. ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ మృనల్ విద్యార్థునుద్దేశించి మాట్లాడారు. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉచితశిక్షణ తరగతులు, ఉపాధి అవకాశాలను కల్పించటం జరుగుతుందన్నారు. బిటెక్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉపాధి కోసం కొన్ని వేలరూపాయాలు ఖర్చు పెట్టి చివరకు ఉపాధి పొంద లేకపోతున్నారని తెలిపారు. పోటీ ప్రపంచంలో ఇటువంటి ఉచిత శిక్షణ తరగతులువినియోగించుకుని విద్యార్థులు ఉద్యోగవకాశాలు పొందాలని కళాశాల కార్యదర్శి కరీం, డైరెక్టర్ షరీఫ్, ఛైర్మన్ షేక్ మీరావలి సూచించారు.

## అందరికీ మెరుగైన వైద్యం...అదే జగనన్న నినాదం

-ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

పొన్నూరు, అక్టోబర్ 5,ప్రభాతవార్త: పేదలందరికీ మెరుగైన వైద్యాన్ని ఇంటి ముంగిటకే అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టి ప్రతి పథకమూ పేద కోసమేనన్నారు. గత ప్రభుత్వాలు సంపన్నుల



కోసం పథకాలను ప్రవేశపెడితే అత్యధికశాతం ఉన్న పేదల కోసమే వైకాపా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేనంతగా విద్య,వైద్యం, వ్యవసాయానికి ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. 66రకాల వైద్య పరీక్షలతో పాటు 108రకాల మందులు ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.గ్రామాల్లో, పట్టణాల్లో ప్రభుత్వాసుపత్రులు జగనన్న పాలనలో మెరుగుపడ్డాయన్నారు. గత ప్రభుత్వాలు పేద ఆరోగ్యాన్ని, ప్రభుత్వ వైద్యశాలలను పట్టించుకోలేదన్నారు. ప్రైవేట్ వైద్యశాలల్లో వైద్యం కోసం ఖర్చుపెట్టలేని పేదల కోసమే ప్రభుత్వాసుపత్రులు ఆధునీకరించామన్నారు. కార్పొరేట్ వైద్యాన్ని మించిన వైద్యం ప్రభుత్వాసుపత్రుల్లో జగనన్న ప్రభుత్వంలో అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి, భవన వర్మలీల, సర్పంచి అశోక్, సర్పంచి పాటి ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం

గుంటూరు విద్య, అక్టోబర్ 5, ప్రభాతవార్త : స్థానిక నెహ్రూ యువకేంద్రంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు.దీనికి ముఖ్యఅతిథిగా లీడ్ బ్యాంక్ మేనేజర్ పాల్గొని ప్రసంగిస్తూ కుటుంబంలో ప్రతి మహిళ ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉంటే ఆ కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుతాయని ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఖాతాలను కలిగి ఉండాలని బ్యాంక్ ఖాతాల ద్వారానే సంక్షేమ పథకాల పొందుకోవచ్చని బ్యాంకు ఖాతాలు సక్రమంగా నిర్వహించుకోవడం వలన సిబిల్ స్కోర్ పెంచుకొని వివిధ లోన్లు పొందటానికి అర్హత కలిగి ఉంటారు.సైబర్ క్రైమ్ కు సంబంధించిన సమస్యలు సంభవించినప్పుడు 1930టోల్ ఫ్రీ నెంబర్కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.వివిధ రకాలైన జీవిత బీమాల గురించి తెలియజేశారు.డాక్టర్ గుడిపూడి కౌలయ్య ఓమేగా హాస్పటల్ హెచ్ఓడి ఆర్ధోపేడిక్ మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు ఖాతాలను సక్రమంగా నిర్వహించుకుంటూ ఏటిఎం ఎలా ఉపయోగించుకోవాలో ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలని సూచించారు.నెహ్రూ యువ కేంద్రం జిల్లా యూత్ ఆఫీసర్ కిరణ్మయి మాట్లాడుతూ మీదుపొదుపు చేసుకున్న మీ సొమ్ముకు బ్యాంకుల ద్వారానే పూర్తి భద్రత ఉంటుందన్నారు. ల్యాంప్‌సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్‌పాల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు రుణం కోసం కొన్ని అక్రమలతో కూడిన మార్గాల్లో వారికున్నటువంటి ఆస్తులు లేదా బంగారం తనఖా పెట్టి అప్పుచేసే వారి సర్వస్వాన్ని కోల్పోతున్నారని బ్యాంకులను సక్రమంగా ఉపయోగించుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించుకోవచ్చని అన్నారు.

## రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం : ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల, అక్టోబర్ 5 ప్రభాతవార్తః రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. వెల్దుర్తి మండలం కండ్లకుంటలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎటువంటి ఖర్చు లేకుండా ప్రజలకు సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలందించడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సైతం వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా వైద్య



సేవలందిస్తున్నట్లు చెప్పారు. వైద్య వృత్తిలో ఎంతో అనుభవం కలిగిన సూపర్ స్పెషాలిటీ వైద్యులు పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేస్తున్నారన్నారు. ఇకపై వైద్య సేవలు కోసం పట్టణాలు వెళ్లాల్సిన పని లేదని, డాక్టర్లే మీ వద్దకు వస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం వైద్యులచే ఎమ్మెల్యే పీఆర్కే వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి ఎమ్మెల్యే పీఆర్కే చేతుల మీదుగా ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా శివరామయ్య, ఉపాధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి, బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ వెంకటరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు పుల్లారెడ్డి, ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ కోటేశ్వరరావు, పీఆర్ ఏఈ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ శ్రీరాం తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని గౌడ కాలనీలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలోనూ ఎమ్మెల్యే పీఆర్కే పాల్గొన్నారు. వైద్య శిబిరంలో ప్రజలకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని కంభంపాడులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైసీపీ నియోజకవర్గ నేత బూడిద శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజినిదేవి, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, సర్పంచ్ యశోధమ్మ, గ్రామ పెద్దలు ఆరికట్ల చంద్రశేఖరరెడ్డి, ప్రాన్సిస్, పంచాయతీ కార్యదర్శి బిట్టు వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై వైసీపీ చేరిక: ఎమ్మెల్యే పీఆర్కే**

ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ప్రజలు వైసీపీలో చేరుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. వెల్దుర్తి మండలం గొట్టిపాళ్లకు చెందిన సుమారు 40 టీడీపీ కుటుంబాలు గురువారం ఆ పార్టీని వీడి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి కండువాలను కప్పి ఎమ్మెల్యే పీఆర్కే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమన్యాయం వైసీపీతోనే సాధ్యమన్నారు. కుల, మత, రాజకీయ పార్టీల బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో మరోమారు జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచితస్థానం ఉంటుందని, వైసీపీ గెలుపునకు కృషి చేయాలని ఎమ్మెల్యే పీఆర్కే కోరారు.

## నూతన రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

మాచర్ల పట్టణంలో నూతన రోడ్డు నిర్మాణానికి గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ రూ. కోటి వ్యయంతో ఆర్‌కేసీ స్టాఫ్ కాలనీ నుంచి కేసీపీ గెస్ట్‌హౌస్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన ఏసోబు, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, మాజీ చైర్మన్ తురకా కిషోర్, వేముల కల్యాణి, ఎర్రాకుల సిద్ధయ్య, బుట్టి చందంకుమార్, శంకర్, మదార్‌సాహెబ్, సుభానిసాహెబ్, అబ్దుల్ జలీల్, మున్నా మురళీ యాదవ్, గోపవరపు నాగేశ్వరరావు, మందా సంతోష్, కంభంపాటి అనిల్, చవ్వా బాలస్వామిరెడ్డి, లెనిన్‌బాబు, కేసీపీ జనరల్ మేనేజర్ వెంకటరమణ, వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలధారులకు 90 రోజులపాటు సద్ది



గురజాల, అక్టోబర్ 5 ప్రభాతవార్తః అయ్యప్ప మాలదారులకు పట్టణంలోని ముక్కంటేశ్వరస్వామి ఆలయంలో విశ్రాంత ఎంపీడీవో సూరి స్వామి ఆధ్వర్యాన 90 రోజులపాటు సద్ది ఏర్పాటు చేయనున్నారు. గత 9 యేళ్లుగా దాతల సహకారంతో సద్ది నిర్వహిస్తున్నారు. గురువారం మరోమారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కేవీ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## అందరికి ఆరోగ్యం....జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

దుర్గి, అక్టోబర్ 5, ప్రభాతవార్త : అందరికి ఆరోగ్యం....జగనన్న ఆరోగ్య సురక్ష అని జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద అన్నారు. గురువారం కోలగొట్లలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం జరిగింది. ఈ సందర్భంగా దుర్గి, ముటుకూరు పిహెచ్‌సి వైద్యులు 263 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.



వీరిలో 21 మందిని మెరుగైన చికిత్సకు రిఫరల్ చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత ్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజలందరూ ఆరోగ ్యంగా ఉండాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను నిర్వహిస్తుం దన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యశిబిరాన్ని జిల్లా మలేరియా అధికారి, జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేకాధికారి డాక్టర్ రవీంద్ర సందర్శించారు. సుమారు 3 గంటల సమయంలో శిబిరానికి వచ్చిన ప్రత్యేకాధికారికి వైద్యులు అందుబాటులో లేకపోవటాన్ని గుర్తించారు. మధ్యాహ్నం భోజనానికి వెళ్ళిన వైద్యులు ఆ సమయానికి తిరిగి రాలేదు. అధికారి వచ్చిన సమాచారం తెలుసుకున్న వైద్యులు హుటాహుటిన శిబిరానికి చేరుకున్నారు. వైద్యులకు పలు సూచనలు చేశారు. . కార్యక్రమంలో ఎంపిడిఒ సమతావాణి, తహశీల్దారు రమేష్‌కుమార్, డాక్టర్ సతీష్, గ్రామ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి సభ్యులు, యంసివో బెంజిమెన్, ఆరోగ్య, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

– పట్టణాధ్యక్షుడు ఎంఎ మహమూద్

పొన్నూరు, అక్టోబర్ 5,ప్రభాతవార్త: వైకాపా బలోపేతానికి శక్తివంచన లేకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యను గెలిపించే విధంగా ఐకమత్యంతో ముందుకు సాగాలని వైకాపా పట్టణాధ్యక్షుడు ఎంఎ మహమూద్ కోరారు. పార్టీ కార్యాలయంలో మహమూద్‌ను పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్భంగా కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి మహమూద్ మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి తీసుకెళ్ళి రానున్న రోజుల్లో పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ఆరేటి మదుసూధనరావు, షేక్ వలిబాషా తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం



కారంపూడి, అక్టోబర్ 5 ప్రభాతవార్తః ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్‌లు అన్నారు. గురువారం స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో వైద్యాధికారులు బత్తుల దుర్గారావు, విజయనాయక్, ఎముకుల వైద్య నిపుణుడు బొట్ల రఘుప్రసాద్, జనరల్ సర్జన్ నాగేంద్ర, గైనకాలజిస్ట్ శ్రావణి, కంటి వైద్య నిపుణుడు పాల్గొని వైద్య సేవలందించారు. 678 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఒక్కరికీ కార్పోరేట్ వైద్యం అందిస్తున్నట్లు వైద్యాధికారి దుర్గారావు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్, జడ్పీటీసీ షఫి, డిప్యూటి తహసీల్దార్ కీర్తి సుధా స్రవంతి, పంచాయతీ ఈవో కసిన్యానాయక్, సీహెచ్‌వో మల్లయ్య, వైద్య సిబ్బంది లాలునాయక్, వెంకటమణి, ఎంఎల్‌పీహెచ్‌లు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో జట్టుకు ఎంపికైన విద్యార్థులు



కారంపూడి, అక్టోబర్ 5 ప్రభాతవార్తః రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు కారంపూడి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు స్వర్ణరాజు, శ్రీనివాసరావులు గురువారం తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యాన అక్టోబరు ఒకటో తేదీన నరసరావుపేటలోని శంకరభారతీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్-18 బాలబాలికల జిల్లా జట్టు ఎంపికలు జరిగాయని తెలిపారు. అందులో కారంపూడి జడ్పీస్కూల్ పదో తరగతి విద్యార్థినులు షేక్ షారుక్, సీహెచ్ నగవర్ధన్, కామాక్షి, అనూష, 9వ తరగతి విద్యార్థినులు షాన్వాజ్, 8వ తరగతి విద్యార్థిని ఏసమ్మలు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు. విద్యార్థినులు ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు చిత్తూరు జిల్లా యాదమరి గ్రామంలో జరుగు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన సభలో రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థినులను ప్రధానోపాధ్యాయుడు అనంత శివ, ఉపాధ్యాయులు అభినందించారు.

## స్వచ్ఛత అందరి బాధ్యతః ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి

కారంపూడి, అక్టోబర్ 5 ప్రభాతవార్తః గ్రామాలను స్వచ్ఛతగా ఉంచాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో స్వచ్ఛ సంకల్ప సప్తహంలో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని గ్రామ పంచాయతీల్లో అధికారులు, గ్రామస్థులు విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మానవహారాలు ఏర్పాటు చేశారు. కారంపూడిలోని జడ్పీహైస్కూల్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులు విద్యార్థులతో కలిసి మానవ హారం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఈవోపీఆర్డీ సత్యప్రసాద్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ కూరాకుల సుబ్బారావు, వైద్యాధికారులు దుర్గారావు, రమ్య, ఆంజనేయులు నాయక్, పంచాయతీ ఈవో కసిన్యానాయక్, విద్యార్థినులు పాల్గొన్నారు.



## గృహనిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి



బాపట్ల,ఆక్టోబర్ 5,ప్రభాతవార్త : జిల్లాలో గృహనిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అధికారులను అదేశించారు.స్దానిక కలెక్టర్ కార్యాలయం నుంచి తహశీల్దార్‌లు,ఎంపిడివోలతో గురువారం గృహ నిర్మాణాలు,గడప గడపకు మన ప్రభుత్వం తదితర అంశాలపై విడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణాల పనుల పురోగతిలో నిర ్లక్ష్యం చేసే అధికారుల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎంపిడిఓలు,గృహ నిర్మాణశాఖ అధికారులు ప్రతి రోజూ జగనన్న లే ఔట్ కాలనీలో తిరగాలన్నారు.జిల్లాలో అన్ని జగనన్న కాలనీ లే ఔట్‌లో గృహనిర్మానం జరగాలన్నారు. జిల్లాలో యద్దనపూడి,మార్టురు గృహనిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌లకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని అధికారులను అదేశించారు.కొల్లూరు,అమృతలూరు మండలాల్లో గ్రామీణ గృహనిర్మాణాల్లో వెనుకబడి ఉన్నారన్నారు. జిల్లాలో గృహనిర్మాణాలకు ,ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు ,గడప గడపకు మన ప్రభుత్వం పనులకు నిధుల కోరత లేదని అన్ని పనులకు బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జెసి సిహెచ శ్రీధర్,గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్,డిఆర్‌డిఏ పిడి ఆర్జున్,సిపివో భరత్ కుమార్,గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఈ విద్యాసాగర్,పంచాయితి రాజ్ ఎస్ఈ హారినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు త్వరితగతిన పూర్తి చేయాలి

బాపట్ల,ఆక్టోబర్ 05,ప్రభాతవార్త : జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు ఈనెల చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర పి.రంజిత్‌బాష తెలిపారు. స్ధానిక కలెక్టర్ చాంబర్‌లో గురువారం ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పురోగతి పై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు ఎందుకు అలస్యంగా జరుగుతున్నాయన్నారు. వాటిపై అధికారులు సరైన కారణాలు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు మంజూరు చేసి మూడు సంవత్సరాలు అయినప్పటికి పనులు పురోగతిలో పంచాయితి రాజ్ ఇంజనీర్‌లు నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. పనులు పురోగతి చూపని ఇంజినీర్‌ల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పంచాయితిరాజ్ ఎస్ఈ హారినారాయణ,గృహనిర్మాణ శాఖ పిడి ప్రసాద్,ద్వామా పిడి శంకర్‌నాయక్,పంచాయిత్‌రాజ్ ఇంజనీర్లు,తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో శంకరన్ విగ్రహం

బాపట్ల,ఆక్టోబర్ 5,ప్రభాతవార్త : పాలనా వ్యవస్థలను ప్రజల వద్దకు పరుగులు పెట్టించిన ఐఎఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ విగ్రహాన్ని కలెక్టర్ ప్రాంగణంలో నెలకోల్పనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. స్దానిక కలెక్టర్ కార్యాలయంలో గురువారం శంకరన్ విగ్రహావిష్కరణ కరపత్రాలను అవిష్కరించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ వృత్తికే వన్నె తెచ్చిన శంకరన్ 13వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని శనివారం కలెక్టర్ కార్యాలయంలో అవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎపి మానవ వనరుల అభివృద్ధి సంస్ధ వ్యవస్థాపక డైరెక ్టర్ జనరల్ డి.చక్రపాణి ముఖ్య అదితిగా పాల్గొంటారన్నారు,ధళిత గిరిజన అట్టడుగు వర్గాల సముద్దరణకు శంకరణ్ విశేషంగా పాటు పడ్డారన్నారు. వెట్టి చాకిరి విధానం ,సఫాయి కార్మికుల వ్యవస్థల నిర్మూలణకు ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరంఫర్ బెటర్ కార్యదర్శి పి.సి సాయిబాబు,చెర్చ్ కార్యదర్శి సిహెచ్ పార్ధసారధి,తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లలో డమ్మీగన్ కలకలం

బాపట్ల,ఆక్టోబర్ 5,ప్రభాతవార్త : బాపట్లలో డమ్మీ గన్ వ్యవహారం గురువారం కలకలం రేపింది.విద్యాకేంద్రంగా ఉన్న బాపట్ల లో ఇటివల గొడలు పెరిగాయి,అంతటితో అగకుండా గతంలో ఎన్నడూ లేని విధంగా స్టీల్ గన్‌తో బెదిరింపులకు పాల్పడటం పట్ల బాపట్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఈ పరిణామాలు ఏ విధంగా దారి తీస్తాయో ఆర్ధం కావడం లేదని వాపోతున్నారు. బాపట్లకు విద్యాకేంద్రంగా మంచి గుర్తింపు ఉంది.ఎటువంటి గొడవలు,బెదిరింపులు లేకుండా ఉండటంతో దూర ప్రాంతాలనుంచి అనేక మంది విద్యార్థులు విద్యనబ్యసించడానికి వస్తుంటారు.గత కొంతకాలం క్రితం యువత కత్తులతో హాల్‌చల్ చేసిన సంఘటన విధితమే అయితే ప్రస్తుతం కత్తులు పోయి స్టీల్ డమ్మీగన్‌లతో బెదిరింపులకు పాల్పడుతున్నారు. వివరాల్లోకి వెలితే బాపట్ల అంబేద్కర్ విగ్రహం ప్రాంతంలో న్యూ షరాఫ్ బజార్ వద్ద ఒక వ్యక్తిని ముగ్గురు యువకులు స్టీల్ డమ్మీ గన్ చూపించి బెదిరించి అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను లాకున్నారు. సదరు వ్యక్తి న్యూ షరాప్ బజార్‌లోని బంగారు దుకాణాలకు ఆర్డర్‌ల పై గుంటూరులో బంగారు నగలు తయారు చేసి ఇస్తుంటాడని సమాచారం అయితే అ వ్యక్తి వద్ద ఉన్న బంగారంకోసమా,లేక కేవలం సెల్‌ఫోన్ కోసమా గన్‌తో బెదిరించింది అనే వివరాలు తెలియాల్సి ఉంది. ఎది ఎమైనా ఈ సంఘటన జరగానికి పోలీసుల వైఫల్యమే నని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఆయన చాలా తెలివైన వ్యక్తి

## ప్రధాని మోడీకి పుతిన్ ప్రశంసలు



**మాస్కో, అక్టోబరు 5:** ప్రధాని మోడీపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసల జల్లు కురిపించారు. మోడీ చాలా తెలివైన వ్యక్తి అని అభినందించారు. ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరంలో పాల్గొన్న పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్ సాధించిన విజయాల గురించి ఆయన ఈ సమావేశంలో ప్రస్తావించారు. దేశీయంగా తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు 2014లో భారత ప్రధాని ప్రారంభించిన 'మేక్ ఇన్ ఇండియా'ను పుతిన్ మెచ్చుకొన్నారు. దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించడంలో భారత్ అనుసరిస్తున్న విధానం నుంచి రష్యా ఎంతో నేర్చుకోవాలన్నారు.' ప్రధాని నరేంద్ర మోడీతో నాకు చాలా మంచి రాజకీయ సంబంధాలున్నాయి. ఆయన తెలివైన వ్యక్తి. మోడీ నాయత్వంలో భారత్ గొప్ప ప్రగతిని సాధిస్తోంది. ఇదే అజెండాతో భారత్-రష్యా కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాయి. స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించేందుకు భారత్ వంటి మిత్ర దేశాలు అనుసరిస్తున్న విధానాలను రష్యా కూడా అనుసరించాలనుకుంటోంది' అని పుతిన్ తెలిపారు. జి20 సదస్సులో భాగంగా ఢిల్లీ డిక్లరేషన్‌ను రష్యా ఓ కీలక మైలురాయిగా అభివర్ణించింది. ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలో రష్యా గురించి ప్రస్తావించకుండా శాంతి అంశాన్ని భారత్ నొక్కి చెప్పడం వంటి చర్యలు ఇరు దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేశాయి.

# భయంతో పనిచేస్తున్నాం



## సిజెఐకి మీడియా సంస్థల లేఖ

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** దేశంలోని దర్యాప్తు సంస్థలు జర్నలిస్టులను విచారించేందుకు, వారి నుంచి పత్రాలు, హార్డ్‌డిస్కులు, ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లు వంటివి స్వాధీనం చేసుకునేందుకు ప్రత్యేక విధివిధానాలను రూపొందించాలని కోరుతూ 15 మీడియా సంస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్‌కే లేఖ రాశాయి. జర్నలిస్టులపై ప్రతీకార దాడులు జరగకుండా వారు నిజాలు మాట్లాడగలిగినంత కాలం దేశంలో స్వేచ్ఛ సురక్షితంగా ఉంటుందని పాత్రికేయ సంస్థలు దీనిలో పేర్కొన్నాయి. కొద్దిరోజుల క్రితం న్యూస్‌క్లిక్ ఆన్‌లైన్ పోర్టల్‌లో పనిచేసే 46 మంది ఉద్యోగుల ఇళ్లలో ఢిల్లీ పోలీసులు సోదాలు చేశారు. ఈ సందర్భంగా పోర్టల్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థను అరెస్టు చేసిన అంశాన్ని లేఖలో ప్రస్తావించాయి. దేశంలోని దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ, తమపై ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారని ఈ సందర్భంగా వివిధ మీడియా సంస్థలు ఆరోపించాయి. 'దేశంలో చాలా మంది పాత్రికేయులు ప్రతీకార దాడులు జరుగుతాయనే భయంతో పనిచేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలకు సంబంధించి కొంతమంది జర్నలిస్టులు రాసే వార్తలను ప్రభుత్వం అంగీకరించడం లేదు. వారిని కట్టడి చేసేందుకు సోదాల పేరిట ప్రతీకార దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తోంది. పాత్రికేయులు చట్టానికి అతీతులు కారు. అలా ఉండాలని మేము కోరుకోవడం లేదు. కానీ పత్రికా స్వేచ్ఛను అడ్డుకుంటే సమాజంలో ప్రజాస్వామ్య పునాదులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. జర్నలిస్టులుగా ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం' అని సిజెఐకి రాసిన లేఖలో ఆయా సంస్థలు పేర్కొన్నాయి.



# బైడెన్ శునకానికి.. వైట్‌హౌస్ బై బై!

**వాషింగ్టన్, అక్టోబరు 5:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పెంపుడు శునకం 'కమాండర్' వైట్‌హౌస్‌లో భద్రతా సిబ్బందిపై వరుస దాడులతో బెంబేలెత్తించిన విషయం విదితమే. జర్మన్ షెపర్డ్ జాతికి చెందిన ఈ శునకం ఇటీవలే మరో అధికారిని కరిచి, వార్తల్లో నిలిచింది. ఇది 11వ సారి కావడం విశేషం. ఈ క్రమంలోనే దాన్ని తాజాగా శ్వేతసౌధం నుంచి వేరే చోటికి తరలించినట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్ ప్రతినిధతి ఈ మేరకు ఓ ప్రకటన చేశారు. ప్రస్తుతం దాన్ని గుర్తుతెలియని ప్రదేశానికి తరలించినట్లు చెప్పారు.' వైట్‌హౌస్‌లో విధులు నిర్వహించి సిబ్బంది భద్రత విషయంలో అమెరికా అధ్యక్షుడు, ప్రథమ మహిళ చాలా శ్రద్ధ వహిస్తారు' అని జోబైడెన్ సతీమణి జిల్ బైడెన్ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ ఎలిజబెత్ అలెగ్జాండర్ తెలిపారు. కమాండర్ విషయంలో అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది చూపించిన సహనం, అందించిన మద్దతు విషయంలో కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. కమాండర్ ప్రస్తుతం వైట్‌హౌస్ క్యాంపస్‌లో లేదన్నారు. అయితే ఆ శునకాన్ని ఎక్కడికి పంపించేశారు? శాశ్వతంగా తరలించారా? తదితర వివరాలు తెలియరాలేదు. కమాండర్ చివరిసారిగా సెప్టెంబరు 30న వైట్‌హౌస్‌లో కనిపించింది. 2021లో జో బైడెన్ దాన్ని వైట్‌హౌస్‌కు తీసుకొచ్చారు. ఇది 2022 అక్టోబరు నుంచి 2023 సెప్టెంబరు మధ్య కనీసం 11 సార్లు సీక్రెట్ సర్వీస్ అధికారులను కరిచింది. వాస్తవానికి ఈ సంఖ్య ఎక్కువే ఉంటుందని పేర్కొన్నాయి. అంతకుముందు మేజర్ అనే శునకం బైడెన్ వద్ద ఉండేది. అది కొంత మంది సీక్రెట్ సర్వీస్ అధికారుల్ని, శ్వేతసౌధం సిబ్బందిని కరుస్తుండడంతో డెలావర్‌లోని తన మిత్రుల వద్దకు ఆయన పంపించేశారు.

# రూ.100 లంచం తీసుకుంటూ దొరికిన ప్రభుత్వ అధికారి

## 16 యేళ్ల తర్వాత తీర్పు ఇచ్చిన హైకోర్టు!

**ముంబయి, అక్టోబరు5:** లంచం తీసుకోవడం చట్టరీత్యా నేరం. లంచాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు అవినీతి నిరోధక సంస్థలను ఏర్పాటు చేసి ప్రజల నుంచి ప్రభుత్వ అధికారులు డబ్బులు తీసుకోకుండా చర్యలు తీసుకుంటారు. అయితే ఓ వ్యక్తి వద్ద ఓ ప్రభుత్వ అధికారి రూ.100 లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. అయితే కేసు నమోదు చేసిన యాంటీ కరెప్షన్ బ్యూరో ఎసిబి స్పెషల్ కోర్టులో ప్రవేశపెట్టింది. అయితే ఈ కేసులో విచారణ జరిపిన కోర్టు నిందితుడిని నిర్దోషిగా విడుదల చేస్తూ తీర్పును ప్రకటించింది. అయితే ఈ తీర్పును సవాల్ చేస్తూ ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లగా 16 ఏళ్ల తర్వాత కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. 2007లో చోటు చేసుకున్న అవినీతి సంఘటనకు సంబంధించి తాజాగా బాంబే హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఓ వ్యక్తి నుంచి ఒక ప్రభుత్వ వైద్య అధికారి రూ.100 లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయిన ఘటనలో నిందితుడిని బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 2007లో లంచంగా రూ.100 తీసుకోవడం చాలా చిన్న విషయమని, ప్రభుత్వ వైద్య అధికారిని నిర్దోషిగా విడుదల చేస్తూ కీలక తీర్పు చెప్పింది. గతంలో ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించిన జస్టిస్ జితేంద్ర జైన్‌తో కూడిన సింగిల్ బెంచ్ ఈ తీర్పును వెలువరించింది. ఈ తీర్పు సందర్భంగా 16 ఏళ్ల తర్వాత కింది కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేయడంపై కోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. కేసు వివరాల్లోకి వెళితే మహారాష్ట్ర పుణె జిల్లాలోని ఫౌడ్ గ్రామంలో ఉన్న గ్రామీణ ఆసుపత్రిలో వైద్యాధికారిగా డాక్టర్ అనిల్ షిండే పనిచేసేవారు. అదే గ్రామానికి చెందిన ఎల్టీ పింగళే అనే వ్యక్తి తన మేనల్లుడు చేసిన గాయాలను ధృవీకరించడానికి డాక్టర్ సర్టిఫికెట్ కోసం డాక్టర్ అనిల్ షిండే దగ్గరికి వెళ్లాడు. అయితే ఆ సర్టిఫికెట్ఇచ్చేందుకు డాక్టర్ అనిల్ షిండే రూ.100 లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఎల్టీ పింగళే ఆరోపించాడు. అయితే ఈ విషయంపై ఎసిబి అధికారులకు ఎల్టీ పింగళే ఫిర్యాదు చేయగా డాక్టర్ అనిల్ షిండే డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దీంతో కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసులో విచారణ జరిపిన ట్రయల్ కోర్టు 2012లో డాక్టర్ అనిల్ షిండేను నిర్దోషిగా విడుదల చేస్తూ తీర్పును ఇచ్చింది. అయితే ఈ కేసులో ఎలాంటి మెరిట్ లేదని తేల్చిన బాంబే హైకోర్టు నిందితుడిగా ఉన్న డాక్టర్ అనిల్ షిండే నిర్దోషి అని తేల్చింది. దీంతో ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ తీర్పు వెలువరించింది. అయితే ఈ ఘటన 2007లో జరిగితే ట్రయల్ కోర్టు 2012లో తీర్పు వెలువరించింది. అయితే ఇన్ని సంవత్సరాల తర్వాత 2023లో తీర్పును సవాల్ చేయడాన్ని బాంబే హైకోర్టు తప్పు పట్టింది. ఈ సందర్భంగా అవినీతి నిరోధక చట్టంలోని కొన్ని నిబంధనలను కోర్టు గుర్తు చేసింది. సంతృప్తి కోసం ఇచ్చిన లంచం చిన్నదైతే సదరు ప్రభుత్వ అధికారిని అవినీతిపరుడిగా భావించడానికి కోర్టు నిరాకరించవచ్చని తెలిపింది.

# సిక్కింలో కొనసాగుతున్న వరదలు

## 14 మంది మృతి, 100 మందికిపైగా అదృశ్యం



**గ్యాంగ్‌టక్, అక్టోబరు 5:** సిక్కింలో క్లౌడ్ బరస్ట్ వల్ల భారీ విధ్వంసం సంభవించింది. సౌత్‌లొనాక్ సరస్సుకి వరదలు పోటెత్తడంతో తీస్తా నది నీటి మట్టం పెరిగింది. దీంతో తీవ్ర ఆస్తి, ప్రాణ నష్టం జరిగింది. అయితే భారీ వర్షాలు కురిస్తే లొనాక్ సరస్సు ప్రమాదకరంగా మారుతుందని గతంలోనే ఓ నివేదిక వెల్లడించింది. జియోమార్ఫాలజీ జర్నల్ 2021లో ప్రచురించిన ఓ అధ్యయనం ప్రకారం ఆ సరస్సుపై భారీ వర్షాలు కురిస్తే తీర ప్రాంత ప్రజలకు పెను ముప్పు పొంచి ఉంటుంది. అక్టోబర్ 3,4 దక్షిణ లొనాక్ సరస్సుపై భారీ వర్షం కురిసింది. దీంతో తీర ప్రాంతంలోవరదలు సంభవించాయి. వరదల ధాటికి 14 మంది మరణించారు. 22 మంది సైనిక సిబ్బందితో సహా 102 మంది గల్లంతయ్యారు. ఈ ఘటన సిక్కింలో అతిపెద్ద జలవిద్యుత్ ప్రాజెక్టు అయిన చుంగ్తాంగ్ డ్యామ్‌కు డ్యామేజ్ చేసింది.

వరదల ప్రభావం పొరుగునే ఉన్న వెస్ట్ బెంగాల్ రాష్ట్రాన్ని తాకింది. తీస్తా నదికి దిగువనున్న ప్రాంతాలకు భారీగా వరద వచ్చి చేరింది.

బెంగాల్‌లోని కాళింపాంగ్ జిల్లా తీస్తా బజార్‌లో ఇళ్లలోకి వరదల నీరు చేరింది. కొన్ని ఇళ్లు కొట్టుకుపోగా మరికొన్ని ఇళ్లల్లో పూర్తిగా ధ్వంసమయ్యాయి. సిక్కింలో మొత్తంగా 11 వంతెనలు కొట్టుకుపోయియి. వేలాదిగా నిరాశ్రయులయ్యారు. దీంతో ప్రభుత్వం సహాయక చర్యలు ముమ్మరం చేసింది.

# గ్రేటర్ నోయిడాలోఘోరం.. ఉపాధ్యా యురాలిపై అత్యాచారం

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** ఉపాధ్యాయురాలిపై పాఠశాల యజమాని అత్యాచారానికి పాల్పడిన ఘటన గ్రేటర్ నోయిడా పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకరి వెళితే గ్రేటర్ నోయిడా పరిధిలోని సెక్టార్ సిగ్మా-2లో ఓ మహిళ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తుంది. ఈ క్రమంలో ఆమెపై పాఠశాల యజమాని కన్నేశాడు. దీంతో ఓ రోజు పని ఉందంటూ సదరు వ్యక్తి ఉపాధ్యాయురాలిని పాఠశాలకు పిలిపించాడు. ఒంటరిగా ఉన్న తనపై ఆ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డారు. అయితే ఇటీవలే ఆ ఉపాధ్యాయురాలు తనకు జరిగిన అన్యాయాన్ని తన భర్తకు తెలిపింది. దీంతో భార్యభర్తలు ఇద్దరూ పోలీసులను ఆశ్రయించారు. విచారణలో భాగంగా స్కూల్ యజమానిని తనను అత్యాచారం చేశాడని, ఆ తతంగాన్ని విడియో రూపంలో రికార్డ్ చేశాడని ఆరోపించింది. అలా చాలా సార్లు ఆ విడియోను చూపించి తనను బ్లాక్‌మెయిల్ చేసి తనపై పలు మార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని పోలీసులకు వెల్లడించింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడిపై ఐపిసి 376, 507 సెక్షన్ల కింద సెప్టెంబరు 29న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు సెక్టార్ బీటా-2 పోలీసులు నిందితుడిని మంగళవారం చుహద్‌పూర్ అండర్‌పాస్ సమీపంలో అడ్డగించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని స్థానిక కోర్టులో హాజరుపరచగా జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# మణిపూర్‌లో మళ్లీ హింస.. ఇళ్లు తగులబెట్టిన దుండగులు



**ఇంఫాల్, అక్టోబరు 5:** మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు చల్లారడంలేదు. నిత్యం ఏదో ఓ ప్రాంతంలో నిరసనకారులు ఆందోళనలు చేస్తున్నారు. తద్వారా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. తాజాగా రాష్ట్ర రాజధాని ఇంఫాల్‌లో గుర్తుతెలియని దుండగులు ఇళ్లకు నిప్పు పెట్టారు. బుధవారం రాత్రి 10 గంటలకు ఈ ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇంఫాల్ పశ్చిమ జిల్లా పట్సోయి పోలీసు పరిధి న్యూ కెయిథెల్ మన్బిలో రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులకు తెగబడ్డారు. ఆ తర్వాత రెండు ఇళ్లకు నిప్పు పెట్టి అక్కడి నుంచి పారిపోయారు. భద్రతా బలగాలు మంటలను అదుపులోకి తెచ్చారు. మణిపూర్‌లో కుకేయి, మైతేయి తెగల మధ్య రిజర్వేషన్ అంశంలో చెలరేగిన వివాదం చినికి చినికి గాలివానలా మారింది. ఇరు వర్గాలు ఘర్షణలతో రాష్ట్రం అట్టుడుకింది. తర్వాత జరిగిన హింసాత్మక ఘర్షణల్లో 175 మంది మృత్యువాత పడ్డారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. అదే సమయంలో ఓ వర్గం మహిళలపై లైంగిక దాడులు జరిగిన విడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ విడియోలు దేశ ప్రజల్ని దిగ్భ్రాంతికి గురి చేశాయి. హింసను ఆపడంలో విఫలం అవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు మందలించింది.

# ఇరాన్ అక్రమ ఆయుధాలు ఉక్రెయిన్‌కు

## అమెరికా కీలక నిర్ణయం



**వాషింగ్టన్, అక్టోబరు 5:** ఇరాన్ నుంచి గతేడాది స్వాధీనం చేసుకొన్న ఆయుధాలు, మందుగుండును ఉక్రెయిన్‌కు పంపించాలని అమెరికా నిర్ణయించింది. గతేడాది డిసెంబర్‌లో ఎటువంటి దేశ ఫ్లాగ్ లేకుండా మార్వాన్-1 అనే నౌక అనుమానాస్పద స్థితిలో యెమన్‌కు వెళుతుండగా, అమెరికాకు చెందిన సెంట్రల్ కమాండ్ దళాలు తనిఖీలు చేశాయి. ఆ సమయంలో 7.62 క్యాలిబర్ రకానికి చెందిన దాదాపు 11 లక్షల తూటాలు దొరికాయి. వీటితో పాటు వేలకొద్ది రైఫిల్స్‌ను కూడా స్వాధీనం చేసుకొంది. ఇక్కడ దొరికిన తూటాలను సోవియట్ కాలం నాటి తుపాకులు, లైట్ మెషీన్‌గన్స్‌లో ఉపయోగిస్తారు. అంతేకాకుండా ఫ్రాన్స్ దళాలు మరో 3వేల తుపాకులు, 23 యాంటీ ట్యాంక్ గైడెడ్ క్షిపణులను కూడా స్వాధీనం చేసుకొనేందుకు అమెరికా సాయం చేసింది. అమెరికా ప్రభుత్వం ఈ మందుగుండుపై ఇరాన్‌కు చెందిన రివల్యూషనరీ గార్డ్స్‌కు వ్యతిరేకంగా పౌర సంపత్తి జప్తు విధానంలో యాజమాన్య హక్కులను సంపాదించింది. ఈ మందుగుండు యెమన్‌లో ఇరాన్ మద్దతుతో పోరాడుతున్న హూతి రెబల్స్‌కు పంపిస్తున్నట్లు అనుమానిస్తున్నారు. దీనిపై అమెరికా సెంట్‌కామ్ స్పందిస్తూ' ఈ ప్రాంతంలో ఇరాన్ పంపే ఆయుధ సాయాన్ని మా సహచరులు, భాగస్వాములతో కలిసి చట్టపరమైన పద్ధతిలో అడ్డుకొంటాము' అని పేర్కొంది. మరోవైపు గతేడాది ద్వితీయార్థం నుంచి ఇరాన్ కూడా రష్యాకు సాయుధ సాయం చేస్తోందనే ఆరోపణలు ఎదుర్కొంటోంది. ఫలితంగా నాటోలో ఆయుధ కొరత ఏర్పడే పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని నాటో మిలటరీ కమిటీ ఛైర్మన్ ఆడమ్ రాబ్ బ్యూరో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బైడెన్ కార్యవర్గం స్వాధీనం చేసుకొన్న ఆయుధాలను ఉక్రెయిన్‌కు అందించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో భాగంగా ఇప్పటికే సోమవారం 10 లక్షల తూటాలను ఉక్రెయిన్‌కు అందించింది. ఈ విషయాన్ని బుధవారం ప్రకటించింది. దీంతో ఆయుధాల కోంస ఉక్రెయిన్ నుంచి వస్తున్న ఒత్తిడి కొంత తగ్గుతుందని భావిస్తున్నారు.

# నీ ఛానల్ మూసేయ్ - యూట్యూబర్‌పై మద్రాసు హైకోర్టు ఆగ్రహం

**చెన్నై, అక్టోబరు 5:** రోడ్లపై బైక్‌తో స్టంట్‌లు చేసి ప్రమాదానికి గురైన కేసులో అరెస్టయిన ఓ యూట్యూబర్‌కు బెయిల్ ఇచ్చేందుకు మద్రాసు హైకోర్టు నిరాకరించింది. ర్యాష్ డ్రైవింగ్‌పై యువతను ప్రేరేపిసేత్తున్న అతడు గుణపాఠం నేర్చుకోవాల్సిందేనని న్యాయస్థానం ఆగ్రహించింది. అతడు తన యూట్యూబ్ ఛానల్‌ను మూసివేయాలని ఆదేశించింది. అసలేం జరిగిందంటే..తమిళనాడు చెందిన టిటిఎఫ్ వాసన్ యూట్యూబ్‌లో చాలా పాపులర్. బైక్ స్టంట్లు, రోడ్ ట్రిప్పులపై విడియోలు చేసి పోస్ట్ చేస్తుంటాడు. అతడి ఛానల్‌కు లక్షల మంది ఫాలోవర్లున్నారు. సెప్టెంబరు 17న అతడు ఓ రోడ్ ట్రిప్‌లో భాగంగా చెన్నైక్న-వేలూరు హైవేపై ప్రయాణిస్తూ ప్రమాదానికి గురయ్యాడు. దమాల్ సమీపంలో బైక్‌పై స్టంట్స్ చేస్తుండగా అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లాడు. అయితే ఆ సమయంలో అతడు హెల్మెంట్, రేస్ సూట్ వేసుకుని ఉండడంతో పెను



ప్రమాదం తప్పింది. అతడి చేతికి ఫ్రాక్చర్ అయింది. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్నారు. సెప్టెంబరు 26న అతడి బెయిల్ పిటిషన్‌ను కాంచిపురం సెషన్స్ కోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలోనే అతడు మద్రాసు హైకోర్టును ఆశ్రయించాడు. వాసన్ పిటిషన్‌పై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదిస్తూ' వాసన్‌కు యూట్యూబ్‌లో 45 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. అతడు రూ.20 లక్షల ఖరీదు చేసే బైక్‌పై రూ.3 లక్షల రేస్ సూట్ ధరించి ప్రమాదకర ర్యాష్ డ్రైవింగ్ వైపు ప్రేరేపిస్తున్న అతడి బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తున్నాం. ఇది అతడికో గుణపాఠం కావాలి. ఇక ఆ యూట్యూబర్ తన ఛానల్‌ను తక్షణమే మూసివేయాలి' అని కోర్టు ఆదేశించింది. ఈ తర్వాతే కోర్టును ఆశ్రయించాలని వాసన్‌కు సూచించింది. అయితే ప్రమాదంలో గాయపడ్డ అతడికి అవసరమైన చికిత్సను అందించాలని జైలు అధికారులను న్యాయస్థానం ఆదేశించింది.

# దేశంలో కరోనా తాజా కేసులు -38

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 38 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,954కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,524 మంది కోలుకోగా 396మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,034కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,641కి చేరగా,80,22,954 మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,319కి చేరింది.అందులో 68,35,254మంది కోలు కున్నారు.72,043 మంది మరణించారు.

# పేదవారికి ఆరోగ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## బాబు చేయలేని పని జగన్ చేశారు మంత్రి రోజా

**పుత్తూరు, అక్టోబరు 5 ప్రభాతవార్త :** పేదల ఆరోగ్యానికి సంబంధించి రాష్ట్రంలో 40 ఏళ్ల అనుభవం అని చెప్పుకునే చంద్రబాబునాయుడు అమలు చేయలేని పలు పథకాలను కేవలం నాలుగేళ్లలోనే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అమలు చేశారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, క్రీడల శాఖ మంత్రి ఆర్.కె.రోజా తెలిపారు. ప్రతి పేదవానికి ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. గురువారం గేట్‌పుత్తూరులో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను వివరించారు. ఆరోగ్యం కోసం పేదవాడు అప్పుల పాలవకూడదని దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ తీసుకువస్తే... జగన్మోహనరెడ్డి



దాదాపు 3300 వ్యాధులు, పరీక్షలను ఆరోగ్యశ్రీ కిందకు తీసుకువచ్చారని తెలిపారు. గత నాలుగేళ్లలో 1.40 కోట్ల కుటుంబాల ఆరోగ్యం కోసం రూ. 8,865 కోట్లను ఖర్చు పెట్టారన్నారు. శస్త్ర చికిత్స చేసుకున్న తర్వాత జీవనోపాధి కోల్పోయిన వారికి ఆరోగ్య ఆసరా ద్వారా రూ. 5,000 వేల చొప్పున 16.19 లక్షల మందికి రూ. 1,004 కోట్లను అందించారని తెలిపారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద బాలింతలు, పిల్లల పౌష్టికాహారం కోసం 35 లక్షల మందికి సుమారు రూ. 6,687 కోట్లు ఇచ్చారని, వైఎస్సార్ కంటి వెలుగు కింద రూ.113 కోట్లతో కంటి ఆపరేషన్లు చేయించారని తెలిపారు. మొత్తం 7,668 అత్యవసర అంబులెన్స్‌లు, 910 మొబైల్ క్లినిక్ అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. ఒక్క ఫోన్ కాల్‌తోనే 108, 104 సర్వీసులు ప్రజలకు సేవ చేస్తున్నాయని తెలిపారు. మునిసిపల్ కమిషనర్ కె.ఎల్.ఎన్.రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష ద్వారా పుత్తూరు మునిసి పాలిటీలోని పల్లూరు, రాచపాలెం, సత్యనారాయణకాలనీ, దాసరిగుంట వీధి, గోవిందపాలెం, అంబేద్కర్ సర్కిల్, పిళ్లారిపట్టు సచివాలయాల పరిధిలో 7716 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు.

# బ్యాంకుల చుట్టూ తిరగక్కర లేకుండా రైతుల రుణం కోసం కేంద్రం వెబ్ పోర్టల్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు, వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరిగే శ్రమ లేకుండా రైతులకు పంట రుణాల మంజూరును సులభతరం చేస్తూ కేంద్రం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా వెబ్ పోర్టల్‌ను రైతులకు అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటి వరకూ అన్నదాతలకు రుణాలు మంజూరు చేసేందుకు ఎలాంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్ అందుబాటులో లేదు. తాజాగా తీసుకొచ్చిన ఈ కొత్త వెబ్ పోర్టల్ ద్వారా రైతులు వ్యవసాయ రుణాలు తీసుకునే వెసులు బాటును కల్పించింది. అన్నదాతలకు తక్కువ వడ్డీకి రుణాలు అందించేందుకు పీఎం కిసాన్ రిన్ పోర్టల్ అనే ఒక వెబ్ సైట్‌ను తాజాగా కేంద్ర ఆర్థిక శాఖ, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రులు నిర్మలాసీతారామన్, నరేంద్రసింగ్ తోమర్‌లు ప్రారంభించారు. రైతులకు కేంద్రం అందిస్తున్న అన్ని రకాల పథకాలతో పాటు, రుణాలు, వాటి వడ్డీ రేట్లతో సహా పూర్తి వివరాలను కిసాన్ రిన్ పోర్టల్ ద్వారా అందించడం జరుగుతుంది. ఈ పోర్టల్‌లో రైతుల పూర్తి డేటా, రుణాల మజూరు, వడ్డీ రాయితీ, వాటిని క్లెయిమ్ చేసుకోవడం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఈ పోర్టల్‌లో 97 కమర్షియల్ బ్యాంకులు, 58 రీజనల్ రూరల్ బ్యాకులు, 512 సహకార బ్యాంకులు అందుబాటులో ఉండి రైతులుకు రుణాలు మంజూరు చేస్తాయి.

# చిన్నారులపై లైంగిక వేధింపులు, కేర్‌టేకర్‌కు 690 యేళ్ల జైలు శిక్ష

**వాషింగ్టన్, అక్టోబరు 5:** బేబీ కేర్‌టేకర్‌గా పనిచేస్తూనే చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడ్డాడు ఓ దుర్మార్గుడు. ఈ క్రమంలో వారిని మానసిక, శారీరక వేధింపులకు గురిచేశాడు. ఆ తర్వాత విషయం బయటపడడంతో అతడికి న్యాయస్థానం 690 యేళ్ల జైలు శిక్షను విధించింది. ఈ ఘటన అమెరికాలోని దక్షిణ కాలిఫోర్నియాలో చోటు చేసుకుంది. మాథ్యూ జక్రిజెవ్‌స్కీ అనే 34యేళ్ల వ్యక్తి బాలుర కేర్‌టేకర్‌గా వ్యవహరిస్తున్నాడు. అతడు బేబీకేర్ సెంటర్ నిర్వహించడంతోపాటు చిన్నారులను చూసుకునేందుకు వారి ఇళ్లకు కూడా వెళ్లేవాడు. ఈ క్రమంలోనే ఆ వ్యక్తి పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఇలా ఎంతో మంది చిన్నారులను వేధించాడు. ఈ క్రమంలోనే ఒక రోజు లగునా బీచ్‌కు చెందిన దంపతులు తమ చిన్నారిని మాథ్యూ వద్ద విడిచి వెళ్లారు. వారు తిరిగి అక్కడికి వచ్చిన సమయంలో అతడి అసభ్యకర ప్రవర్తనను గమనించారు. దీంతో అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘోరం వెలుగులోకి వచ్చింది. 2014 నుంచి 2019 వరకు మాథ్యూ ఎంతో మంది పిల్లలతో ఇలానే ప్రవర్తించినట్లు గుర్తించారు. మొత్తం 16 మంది చిన్నారులు అతడి బారినపడినట్లు విచారణలో తేలింది. సదరు వ్యక్తిని అరెస్టు చేసి స్థానిక కోర్టులో హాజరుపర్చగా బాధిత బాలురు అతడికి వ్యతిరేకంగా తేలింది. అరెస్టు చేసి స్థానిక కోర్టులో హాజరుపర్చగా, బాధిత బాలురు అతడికి వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పారు. నిందితుడు కాలిఫోర్నియాలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోని చిన్నారులపై కూడా లైంగిక దాడికి పాల్పడినట్లు తేలింది.



# పార్లమెంట్ సాక్షిగా ట్రూడో చిల్లర చేష్టలు

**ఒట్టావా, అక్టోబర్5:** కెనడా పార్లమెంట్ సాక్షిగా ప్రధాని జస్టిన్ ట్రూడో చేష్టలపై నెటిజన్లు ఫైరవుతున్నారు. దేశ ప్రధాని స్థానంలో ఉన్న వ్యక్తి ప్రదర్శించాల్సిన తీరు కాదని విమర్శలు గుప్పిస్తున్నారు. కెనడా పార్లమెంట్‌లో నూతన స్పీకర్ కొలువుదీరిన నేపథ్యంలో జస్టిన్ ట్రూడో నాలుకతో సంజ్ఞలు చేస్తూ కన్నుగీటారు. ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. కెనడా పార్లమెంట్‌లో నూతన స్పీకర్ గ్రెగ్ ఫెర్గస్ ప్రధాని జస్టిన్ ట్రూడోను సభకు పరిచయం చేస్తూ గౌరవనీయులైన ప్రధాని అని సంబోధించారు. ఇంతలోనే ట్రూడో మధ్యలో కలగ చేసుకుని చాలా గౌరవనీయులైన ప్రధాని అని సరిచేశారు. ఈ క్రమంలోనే స్పీకర్ గ్రెగ్ వైపు చూస్తూ నాలుకతో సంజ్ఞలు చేస్తూ కన్నుగీటారు. ప్రధాని స్థానంలో ఉండి ట్రూడో వైఖరి చిన్నపిల్లల వలె ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కన్ను గీటడం, నాలుకతో సంజ్ఞలు సాధారణ పౌరులకే ఇబ్బందికరంగా ఉంటాయి. అలాంటిది పార్లమెంట్ సాక్షిగా ఇలా ప్రవర్తించడం దారుణమని కామెంట్లు పెట్టారు. ఈ వ్యవహారంపై ప్రతిపక్ష నాయకులు విమర్శలు సంధించారు. నాజీ సైన్యంలో పనిచేసిన ప్రముఖునికి పార్ల మెంట్‌లో గౌరవ సన్మానం చేసిన వ్యవ హారంలో మాజీ స్పీకర్ ఆంటోనీ రోటా తన పదవికి రాజీనామా చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ పర్యటన సందర్భంగా ఈ ఘటన జరిగింది. యూదులను ఊచకోత కోసిన హిట్లర్ తరఫున యుద్ధంలో పాల్గొన్న వ్యక్తికి సన్మానం చేయడం వివాదాస్పదంగా మారింది. దీంతో మాజీ స్పీకర్ రాజీనామా చేయడంతో కొత్త స్పీకర్‌ను నియమించాల్సిన అవసరం ఏర్పడింది.

# లోకేష్‌కు ఘనస్వాగతం

## - పెద్దఎత్తున తరలివచ్చిన టిడిపి శ్రేణులు -నేతలు, కార్యకర్తల నినాదాలతో హోరెత్తిన ఎయిర్‌పోర్ట్ ప్రాంగణం



**అమరావతి, అక్టోబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్‌కు గురువారం రాత్రి గన్నవరం ఎయిర్‌పోర్టులో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు, చంద్రబాబు అరెస్టు, తదితర పరిణామాల అనంతరం న్యూఢిల్లీలో న్యాయనిపుణులతో బిజీగా గడిపిన నారా లోకేష్ దాదాపు మూడు వారాల తర్వాత తిరిగి మళ్లీ విజయవాడకు రావటంతో అభిమానులు ఒక్కసారిగా గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు.. ఈసందర్భంగా లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు.. పార్టీ ముఖ్యనేతలతోపాటు పలువురు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, లోకేష్ రాజమహేంద్రవరంలో జైలులో ఉన్న తన తండ్రి పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుతో శుక్రవారం జైలులో ములాఖత్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి ఢిల్లీ నుంచి గన్నవరంకు విచ్చేసిన లోకేష్‌కు పార్టీ రాష్ట్రనాయకులు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున చంద్రబాబుకు సంఘీభావం తెలపటంతోపాటు జై తెదేపా అంటూచేసిన నినాదాలతో ఎయిర్‌పోర్టు పరిసరాలు హోరెత్తాయి.

# షిరిడిసాయికి ప్రత్యేకపూజలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 5 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతిగాంచిన శ్రీకాళహస్తి లో గురువారం గురుదక్షిణామూర్తికి విశేష హోమాలు నిర్వహించారు. అలాగే పుణ్యక్షేత్రంలోని కర్నాల వీది, మద్రాసురోడ్డులోని సాయిబాబా ఆలయాల్లో గురువారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణా మూర్తి ఆలయంలో పూజలకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరు కాగా ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, ఉప కార్యనిర్వాహణాధికి జె.వెంకట సుబ్బయ్య, ఇఇ నూకా రత్నం తదితరులు హాజరయ్యారు. పుణ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మికతతో పునీతమౌతుంది.



గురుదక్షిణామూర్తికి అభిషేకాలు నిర్వహిస్తున్న కరుణాకర్ గురుకుల్

**గురువుకు దండాలు: అభిషేకాలు:** చదువుల గురువు గురుదక్షిణా మూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణా మూర్తికి నిత్యపూజలు, అభిషేకాలకు అలరారుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**ఆకట్టుకున్న అలంకరణలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయం గురుదక్షిణామూర్తికి అభిషేకాలు నిర్వహిస్తున్న కరుణాకర్ గురుకుల్ క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేద పండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, ఎపిఆర్ఓ వెంకటస్వామి, నాగభూషణం నాయక్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు, అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# వరసిద్ధునికి మహానందీశ్వరుని పట్టువస్త్రాల సమర్పణ



**కాణిపాకం, అక్టోబర్ 5 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి సిద్ధి, బుద్ధి సమేత వరసిద్దునికి శ్రీమహానందీశ్వర స్వామివారి దేవస్థానం తరపున నూతన పట్టువస్త్రాలను సమర్పించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పలు ప్రముఖ ఆలయాల నుండి స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలనుసమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు శ్రీమహానందీశ్వర స్వామి దేవస్థానం తరపున చైర్మన్ మహేశ్వరరెడ్డి దంపతులు, ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి దంపతులు, ఆలయ అర్చకులు, అధికారులు శుక్రవారం కాణిపాకం చేరుకుని పట్టువస్త్రాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. వారికి ఆలయ ఈఓ వెంకటేశు, తాజా మాజీ చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, అర్చకులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నూతన పట్టువస్త్రాలను స్వామివారి ఎదుట వుంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీమహానంది ఆలయ ఛైర్మన్, ఈఓలు స్వామివారి సేవలో పాల్గొనా న్నరు, వారికి వేదమండపంలో వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థ,ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీధర్‌బాబు, శ్రీమహానంది ఆలయ సూపరెండెంట్ వెంకటేశ్వర్లు, సిబ్బంది, అర్చకులు, వేదపండితులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# విజయవాడ- కోదాడ - సూర్యాపేట హైద్రాబాద్ రైల్వేలైను చేపట్టాలి

**విజయవాడ, అక్టోబరు 5, ప్రభాతువార్త' :** సికింద్రాబాద్ రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో గురువారం సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు జీఎమ్ కమ్ చైర్మన్ అరుణ్‌కుమార్ జైన్ అధ్యక్షతన జరిగిన దక్షిణ మధ్య రైల్వే 75వ బోర్డు మీటింగ్‌లో బోర్డు మెంబర్ పృద్వీరాజ్ నాయక్ ప్రధానంగా కోదాడ సూర్యాపేట మీదుగా హైదరాబాద్-విజయవాడ లైను గురించి పట్టుబట్టారు. ఈ లైనుకి సంబంధించి కావాల్సిన చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను కోరారు. ఈ లైన్ ద్వారా తెలుగు రాష్ట్రాల ప్రయాణీకులకు మేలు జరుగుతుందని సూచించారు. అలాగే విజయవాడ సికింద్రాబాద్ నుంచి అరుణాచలం (తిరువన్నామలై)కు రెగ్యులర్ రైలు నడపాలని కోరారు. అయ్యప్ప స్వాములు శబరిమలై దర్శన నిమిత్తం రైళ్ళ రద్దీతో ఇబ్బందులకు గురవుతున్నారని వారికోసం అయ్యప్ప సీజన్లో రెగ్యులర్ ప్రత్యేక రైళ్లను నడపాలని బోర్డు దృష్టికి తీసుకెళ్ళారు. తాను ప్రతిపాధించిన అంశాలపైన తగు చర్యలు చేపడతామని బోర్డు జీఎం హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే పోలీస్ కమీషనర్ అరోమా సింగ్ ఠాకూర్, జీఎం అరుణ్‌కుమార్ జైన్, డిప్యూటీ జీఎమ్ ముత్యాలనాయుడు, బోర్డు సభ్యులు ఇతర ఉన్నత రైల్వే అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పృద్వీరాజ్ నాయక్

# సుపరిపాలన దిశగా ప్రభుత్వం కృషి

## - రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని



**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 5, ప్రభాతవార్త :** వైఎస్సార్ ఇంటిలిక్యువల్ ఫోరం సి. రాఘవాచారి మీడియా అకాడమీ ఆంధ్రప్రదేశ్ వారిచే ం సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ రూపాంతరయి అనే కార్యక్రమం స్థానిక సెంట్రల్ బ్యాంక్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమ్మినేని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సుపరిపాలన అందించాలనే ధ్యేయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సారథ్యంలో ఎన్నికల మేనిఫెస్టో నవరత్నాలు అమలులో భాగంగా సంక్షేమ కార్యక్రమాలు చారిత్మాత్మకమని, ప్రజల అవసరతను గుర్తించిన ప్రభుత్వం బాధ్యత నెరిగి కార్యక్రమాలు రూపొందించడం ప్రజల్లో ఎనలేని గుర్తింపును తీసుకు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ ఆకుల వీర్రాజు, కుడిపూడి శైలజ, ముని కుమారి, వంగా గిరిజ కుమారి, షేక్ ఖాదర్, సంసాని నాని, ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వమే భరోసా

## - మార్కెట్‌లేక నష్టపోయామనే మాట రైతుల నోట రాకూడదు - వ్యవసాయ మార్కెటింగ్ శాఖ పూర్తిగా రైతులకు అండగా ఉండాలి - రైతుల ఉత్పత్తులకు డిమాండ్ తీసుకురావడం,అమ్మకాలు జరిపించడం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ బాధ్యత : సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి

**విజయవాడ.అక్టోబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ ఉత్పత్తుల్లో అత్యధిక భాగం ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు ప్రత్యేక కార్యచరణను చేపట్టింది.ఇప్పటికే ధాన్యం ఏ స్దితిలో ఉన్నా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్న ప్రభుత్వం చిరు ధాన్యాలు,ఉద్యాన పంటలను కొనుగోలును చేపట్టింది.మిల్లెట్స్ బోర్డును ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు అండగా నిల్వనున్నది.రైతులు తమ ఉత్పత్తులు మార్కెట్‌లేక నష్టపోయామనే మాట రాకూడదని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించిన నేపథ్యంలో ఆ దిశలో అధికార యంత్రాంగం పూర్తి స్దాయిలో నిమగ్నమై చర్యలు చేపట్టింది.రాష్ట్ర సమాచార శాఖ అధికారుల ద్వారా లభించిన బట్టి సీఎం జగన్ వ్యవసాయరంగంపై పూర్తి దృష్టిని కేంద్రీకరించారు. వ్యవసాయధరలకు గిట్టుబాటు ధర కల్పన విషయంపై అధికారులను శ్రద్ద పెట్టాలని సూచిస్తున్నారు.రైతులకు వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెట్ కల్పిస్తోందని వారికి అవగాహన కల్పించాలని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టీకరించారు.రైతుల ఉత్పత్తులలో స్దానిక మార్కెట్లు,30శాతం విక్రయాలు జరగాలని సీఎం జగన్ అన్నారు.మిగిలిన 70శాతం పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్‌శాఖ కృషి చేయాలన్నారు.రైతుల ఉత్పత్తులకు డిమాండ్ తీసుకురావడం వాటి కొనుగోలు జరిగేలా చేయడం ఆ శాఖ బాధ్యత అని ఆయన స్పష్టం చేసారు.దేశ వ్యాప్తంగా ఏయే పంటలకు ఎక్కడెక్కడ డిమాండ్ ఉంది అన్న వివరాలతో పాటు,అన్ని చోట్ల వ్యాపారులకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాలన్నారు,. ఆ మేరకు డేటా బేస్ రూపొందించాలని సీఎం జగన్ సూచించారు.రైతులు తమ ఉత్పత్తుల వివరాలను ఆర్‌బికెల్లో అందివ్వగానే అది మెయిన్ సర్వరుకు చేరుతుందన్నారు.ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్దను చూపించాలన్నారు.మనం ముందే అనుకున్నట్లు రైతులకు పంటలకు ఎక్కడెక్కడ ఎంత ధర పలుకుతుందన్న విషయంలో అధికారులు రైతులకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు. వ్యాపారుల వివరాలు కుడా రైతులకు వెంటనే తెలుగు భాషలో తెలియజేసేలా సదుపాయం కల్పించాలన్నారు. ఆర్‌బికెలను అందుకు అనుగుణంగా రూపొందించాలన్నారు. వీటన్నింటి వల్ల రైతుల ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు, ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్దితి ఉండ కూడదని సీఎం వైఎస్ జగన్ అన్నారు.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు,వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతా దృక ్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రైతుకు అవసరమైన సమయంలో సాయం అందాలని విత్తనం నుంచి పంట అమ్మకం వరకు అడుగడుగునా తోడుగా ఉంటామన్నారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్దీకృతంగా సిద్దం కావాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు 70శాతం మార్కెట్ కల్పనతో పాటు 30శాతం పంట విక్రయాలు స్దానికంగా చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టా మన్నారు. రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక శీతలగిడ్డంగి (కోల్డుస్టోరేజీ) నిర్మిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రైతులు ఆర్దికంగా నిలద్రొక్కునేందుకు ప్రభుత్వం ఎంత ఖరు ్చకైనా వెనుకంజ వేయదని స్పష్టం చేసారు.రాష్ట్రంలో అతిపెద్ద ఆదాయ వనరుగా వున ్న వ్యవసాయాన్ని అభివృద్ది చేయడమే తమ ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు., రైతులకు ఉద్యానపంటలతో పాటు అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటుధరను అవసరమైతే ప్రభుత్వమే అందిస్తుందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్దను బలోపేతం చేసేందుకు రూ.4వేల కోట్లు వ్యయం చేస్తున్నామన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ గోదాములు,శీతల గిడ్డంగుల నిర్మాణం,రైతు భరోసా కేంద్రాల.పనుల పురోగతిపై సీఎం జగన్ అధికారుల నివేదికలు వాస్తవికతకు దగ్గరగా ఉండాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా,మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు.వచ్చే సీజన్‌నాటికి రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.సరిగ్గా మార్కెటింగ్ జరుగక,గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు, ఎనిమిది రకాల పంటను గుర్తించి,వాటి ప్రాసెసింగ్‌తో పాటు,వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం చేపుకోవాలన్నారు.పంటలు అమ్ముడు పోవడం లేదని,వచ్చే తొమ్మిది నెలలు కాలంలో రైతులు ఆందోళన పడకూడదన్నారు. వీటన్నింటికి సంబంధించి ఎక్కడెక్కడ ఏమీ చేస్తున్నారో దానిపై నివేదిక సిద్దం చేయాలన్నారు..ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్,మండల ,నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచనాలు తయారు చేయాలన్నారు. టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు.టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా,ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు.

# చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 23వ రోజు కొనసాగిన టిడిపి దీక్షలు



**అమరావతి, అక్టోబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ, తెదేపా శ్రేణుల ఆందోళనలు 23వ రోజు కొనసాగాయి.. చంద్రబాబును వెంటనే విడుదల కావాలని కోరుకుంటూ విశాఖ తూర్పు నియోజకవర్గంలో మరలా జగన్ లాంటి సైకోకు రాష్ట్రాన్ని అప్పగిస్తే ప్రజలు అడుక్కుని బతకాల్సిందే అని రోడ్డుపై వాహనదారులను భిక్షాటన చేసూనత వినూత్నంగా నిరసనలు తెలిపారు..ఎమ్మిగనూరు నియోజకవరగనంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గోనెగండ్ల గ్రామంలో దశమి సందర్భంగా శ్రీ చింతలముని నల్లారెడ్డిస్వామిని దర్శించుకుని నారా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు రావాలని కోరుకున్నారు.. టిడిపి, జనసేన నాయకులు 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదోని నియోజకవర్గంలో ఇన్‌చార్జి మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో ఈడిగ గౌడ కులస్థులు దీక్షలు కూర్చునానరు. గౌడ కులస్తులు కల్లుముంతలు,ఈత చెట్టు కొమ్మలతో ముంతలకు బాబు కోసం మేము సైతం' అంటూ అక్షరాల రూపంలో రాసుకుని బాబుకు మద్దతుగా వినూత్నంగా నిరసన తెలిపారు.. నెల్లిమర్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు ఆధ్వరనయంలో పూసపాటిరేగ మండల బర్రెపేట గ్రామం బర్రెపేట సముద్రంలో పడవల మీద నిలబడి టిడిపి నాయకులు నినూత్నంగా నిరసన తెలిపారు.. కొత్తపేట నియోజకరవ్గంలో ఇన్‌చార్జి బండారు సత్యానందరావు ఆధ్వరనయంలో 23వ రోజు రావుపాలెంలో రిలేదీక్షలు చేపట్టారు.. రైతులు కూరగాయలతో,చిరువ్యాపాఉలు పూతరేకులతో ఐ యామ్ విత్ సిబిఎన్' అని చంద్రబాకు మద్దతు తెలిపారు.. ఉదయగిరి మండల కన్వీనర్ బయ్యన్న యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు.. గిద్దలూరులోని క్లబ్‌రోడ్డులో కొనసాగతున్న రిలే నిరాహారదీక్షలు 23వ రోజుకు చేరుకునానయి. అర్ధవీడు మండలానికి చెందిన తెదేపా శ్రేణులు వినూత్నంగా అర్ధనగ్న ప్రదర్శనతో , నోటికి నల్ల బ్యాడ్జీలను కట్టుకుని మేము సైతం బాబుకోసం' అంటూ జగన్ సర్కార్‌కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.. సంతనూతలపాడు నియోజకవర్గంలో మాజీఎంపిపి వీరయ్య చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు.. చదలవాడలో దీక్ష చేస్తున్న వీరయ్యను పోలీసులు బలవంతంగా ఆసుపత్రికి తరలించారు.. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా వీరయ్య 4 రోజులుగా దీక్ష చేపట్టారు.. అద్దంకి నియోజకవర్గం రావినూతలలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవి సైకిల్ ర్యాలీ చేపట్టారు. రావినూతల నుంచి రాచపూడి వరకు 10 కిలోమీటర్లు మేర సైకిల్ యాత్ర చేపట్టగా భారీగా తెదేపా శ్రేణులు , కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయా నిరసన కార్యక్రమాల్లో పొలిట్ బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చియ్యచౌదరి, బొండా ఉమామహేశ్వరరావు, రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, పీతాని సత్యనారాయణ, కొల్లు రవీంద్ర, పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్, పల్లా శ్రీనివాసరావు, బుద్దా నాగజగదీశ్వరరావు, నెట్టెం రఘురామ్,తెనాలి శ్రావణ్‌కుమార్, జీవి ఆంజనేయులు, ఏలూరి శేషగిరిరావు, బికె పార్ధసారధి,. మల్లెల లింగారెడ్డి, గొల్లా నరసింహయాదవ్, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, వెలగపూడి రామకృష్ణబాబు, గంటా శ్రీనివాసరావు, పీజీవీఆర్ నాయుడు, (గణబాబు), నిమ్మకాయల చినరాజప్ప, వేగుళ్ల జోగేశ్వరరావు, నిమ్మల రామానాయుడు, మంతెన రామరాజు, గద్దె రామ్మోహనరావు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలా వీరాంజయనేయస్వామి, మాజీ మంత్రులు దేవినేని ఉమా, కొండ్రుమురళి, గొల్లపల్లి సూర్యారావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనంద్‌బాబు, పరిటాల సునీత, పల్లె రఘునాధరెడ్డి, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిలు, రాష్ట్ర,మండల పార్టీ నాయకులు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై జరిగిన దాడులకు నిరసనగా భాగ్యనగరంలో భారీగా ప్రదర్శన

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 5, ప్రభాతవార్త:** ఢిల్లీలో న్యూస్ క్లిక్ పోర్టల్ కార్యాలయంపైన, జర్నలిస్టులపైన పోలీసులు జరిపిన దాడిని ఖండిస్తూ టియూడబ్ల్యూజే, హెచ్‌యుజె ఆధ్వర్యంలో ఆనేక మంది జర్నలిస్టులు, వివిధ ప్రజా సంఘాల నేతలు, మేధావులు, గురువారం నగరంలో భారీగా నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో ప్లకార్డులు చేబూని, మూతికి నల్ల రిబ్బన్‌లు ధరించి పాల్గొన్నారు. ఈ నిరసన ప్రదర్శన బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్ నుంచి ప్రారంభమై లిబర్టీ మీదగా ట్యాంక్‌బండ్ వద్దగల డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఐజెయు జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌రెడ్డి, ప్రముఖ పాత్రికేయులు కె. రామచంద్రమూర్తి, రామారావు, కె.శ్రీనివాస్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ జడ్జి బి.చంద్రకుమార్, ప్రొఫెసర్ జి.హరగోపాల్, తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆకునూరి మురళీ, టియూడబూ ్ల్యజె అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శేఖర్, విరాహత్‌అలీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలను, అధికార పార్టీ భావజాలాన్ని విమర్శిస్తూ వార్తలు, కథనాలను రాసే వారిని లక్ష్యంగా పెట్టుకుని దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. పోర్టల్ సంస్థలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ళలోకి వెళ్ళి సోదాలు చేయడం, వేధించడం దారుణమన్నారు. పోర్టర్ సంస్థకు చైనా నుంచి పెట్టుబడులు వస్తున్నాయని ప్రభుత్వం ఈ విధంగా దాడులు చేయడం సమంజసం కాదని, పోర్టల్ సంస్థపై విషం కక్కడం న్యాయం కాదన్నారు. ఈ దాడులను సమైక్యంగా ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చారు. అసలు దేశంలో భావ స్వేచ్ఛా ప్రకటనకు, ప్రజాస్వామ్యం రోజురోజుకు దెబ్బతింటుందన్నదన్నారు. ఇందులో భాగంగానే న్యూస్‌క్లిక్ పోర్టల్‌లో పనిచేస్తున్న జర్నలిస్టులను ప్రశ్నించి కొందరిని అరెస్టు చేయడం దేశంలోని జర్నలిస్టులకు విస్మయం కలిగిస్తున్నదన్నారు. స్వేచ్ఛాను కాపాడుకునేందుకు ఐక్యంగా అందరం ఉద్యమిద్దామన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో వివిధ సంఘాల నేతలు ఎన్.వేణుగోపాల్, ఎన్.నరేందర్‌రెడ్డి, మాజీద్, వి.సంధ్య, సజయ, పశ్యపద్మ తదితరులు పాల్గొన్నారు.




నిరసన ప్రదర్శన చేస్తున్న ప్రముఖ పాత్రికేయులు, ప్రజా సంఘాల నేతలు

## సింగరేణి కార్మికులకు రూ.711 కోట్ల దసరా బోనస్

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త :** సింగరేణి కార్మికులకు దసరా సందర్భంగా లాభాల్లో వాటాగా 711.18 కోట్ల రూపాయల మేర బోనస్‌ను సంస్థ యాజమాన్యం ప్రకటించింది. ఈ మేరకు గురువారం సంస్థ ఎండి శ్రీధర్ ఒక ప్రకటనలో ఈ విషయాన్ని తెలిపారు. గత ఏడాది సింగరేణికి 2,222.46 కోట్ల రూపాయలు లాభం వచ్చిందన్నారు. ఆ ఏడాది 46,326 మంది ఉద్యోగులు పనిచేశారని పేర్కొన్నారు. సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నిర్ణయం మేరకు వీరికి లాభంలో 32 శాతం చొప్పున బోనసును ఈ నెల 16వ తేదీన చెల్లించనున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో సగటున ఒక్కో ఉద్యోగికి 1.52 లక్షల రూపాయల మేర బోనస్ అందనుందన్నారు.

# వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను అమ్మాలనేది బిజెపి విధానం సీతారాం ఏచూరి

**విశాఖపట్నం, అక్టోబర్ 5, ప్రభాతవార్త** :కేంద్రంలోని బిజెపి సర్కారుపై సిపిఎం పార్టీ అఖిల భారత ప్రధానకర్యదర్శి సీతారాం ఏచూరి విమర్శలు గుప్పించారు. వైజాగ్‌స్టల్‌ప్లాంట్‌ను అమ్మాలనే బిజెపి విధానం. అమ్మడాన్ని ఉపసంహరించే వరకుమేము పోరాడుతాం. గంగవరం పోర్టును ప్రైవేటీరణ చేసారు. మోదీసర్కారు వచ్చినప్పటి నుంచి ప్రైవేటీరణలను చేస్తుంది. రాష్ట్ర విభజన జరుగుతున్న సమయంలోఎపికి ప్రత్యేక హోదా.ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని మేము కోరాం. మాప్రభుత్వం వస్తే... ఐదేళ్లకాదు, 10ఏళ్ళు ప్రత్యేక హోదా ఇస్తామని నాడు వెంకయ్య నాయుడు అన్నారని వివరించారు.ఏమైందో అందరికి తెల్సు నన్నారు.ప్రైవేట్‌వ్యక్తులకు రునాలుమాఫీ చేసారు. స్టీల్‌ప్లాంట్‌కి ఎందుకు అలా రుణాలను మాఫీ చేయలేదని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్ లాభాల బాట పట్టించవచ్చు..కనీ బిజెపి అలా చేయడం లేదు. విశాఖ స్టీల్‌పాలంట్ ఉద్యమానికిమేము సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. ప్రభుత్వరంగ సంస్థలకుయజమానులు ప్రలు..పాలకులు, ఉద్యోగస్తులు, యజమానులు ఇబ్బందులు కల్గితే..ఉద్యోగాలుపోతాయని నేటి పాలకులు గుర్తు పెట్టుకోవాలి అన్నారు. మన దేశాన్ని మోదీ తాకట్టుపెడుతున్నారు. దేశంలో ధరలు, నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతున్నాయి.ప్రస్తుతం చెడ్డవారి చేతుల్లో అమృతం ఉంది. దానిని మంచివారు తీసుకోవాలి.చెడ్డ వారిని గద్దెదించి దేశాన్ని కాపాడుకోవాలి స్టీల్‌ప్లాంట్ అమర వీరులకు జోహర్లు అర్పిస్తునా ్నమన్నారు.

# నేడు ఘట్‌కేసర్‌లో బిజెపి నేతల కీలక సమావేశం

## హాజరుకానున్న పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

**హైదరాబాద్, అక్టోబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపి గెలుపే లక్ష్యంగా కీలక చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగానే గురువారం వేరువేరుగా 14 కమిటీలు ప్రకటించగా, మరోవైపు జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఘట్‌కేసర్‌లో శుక్రవారం కీలక సమావేశం నిర్వహించనున్నారు. దాదాపు 1000 సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ఢీ కొట్టేందుకు ఈ కీలక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిసిందే. ఇప్పటికే బిజెపి నేతలు పలు సర్వేలు నిర్వహించారు. ఈ సర్వేల ఆధారంగా ముందుకు పోతున్నారు. అందులో భాగంగానే సర్వేల ద్వారా అందించిన సమాచారం మేరకు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న ప్రాంతాలపై దృష్టి సారించి, ఆ ప్రాంతాలలో కాంగ్రెస్‌ను ఓడించడంతో పాటు బిఆర్ఎస్‌ను ధీటుగా ఎదుర్కోవాలని అధిష్టానం భావిస్తుంది. అందులో భాగంగానే ప్రధానమంత్రి నరేంద్రమోడి ఇప్పటికే రెండు బహిరంగ సభలలో పాల్గొనగా, మరో రెండు సభలకు ప్లాన్ చేస్తున్నారు. అంతేకాకుండా హోంమంత్రి అమిత్‌షా ఈనెల 10వ తేదిన రాష్ట్రానికి వస్తున్నారు. ఈ ఎన్నికలను ధీటుగా ఎదుర్కొనేందుకు, ఎన్నికల వ్యూహాలపై చర్చించేందుకు శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించ నున్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన పదాధికారుల సమావేశంలో చర్చించిన పలు అంశాలపై శుక్రవారం నిర్వహించే సమావేశంలో ఆమోద ముద్ర వేయనున్నారు. శుక్రవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఘట్‌కేసర్‌లోని విబిఐటి కళాశాలలో కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి జాతీయ స్థాయి నేతలతో పాటు రాష్ట్రస్థాయి నేతలు సైతం హాజరు అవుతున్నారు. ఏదిఏమైనా రాష్ట్రంలో కాంగ్రెస్‌కు, బిఆర్ఎస్‌ను ఎదుర్కొనేందుకు బిజెపి నేతలు తీవ్ర స్థాయిలో కసరత్తును ప్రారంభించారు.

# ‘800’ కోసం మధుర్ మిట్టల్ నుంచి ముత్తయ్య మురళీధరన్‌గా..




లెజండరీ క్రికెటర్ ముత్తయ్య మురళీధరన్ జీవితం ఆధారంగా రూపొందిన బయోపిక్ ‘800’.. ఎంఎస్ శ్రీపతి దర్శకత్వం వహించారు. శ్రీదేవిమూవీస్ అధినేత శివ లెంక కృష్ణప్రసాద్ సమ ర్పణలో అక్టోబర్ 6న థియేటర్లలో విడుదల కానుం ది.. ముత్తయ్య మురళీధరన్ పాత్రలో ‘స్లమ్‌డాగ్ మిలియనీర్’ ఫేమ్ మధుర్ మిట్టల్ నటించారు. మురళీధరన్ భార్య మధుమలర్ పాత్రలోమహిమా నంబియార్ నటించారు.. ఈ చిత్రం కోసం ముత్తయ్య మురళీ ధరన్ పాత్ర కోసం మధుర్ మిట్టల్ ఏ విధంగా రెడీ అయి నది మేకింగ్ వీడియో విడుదల చేశారు.. ముత్తయ్యగా మారటం కోసం తాను ఏం చేసినదీ మధుర్ మిట్టల్ వివరించారు.. మేకప్ కోసమే ప్రతిరోజు రెండు, మూడు గంటలు పట్టే దని, మధుర్ మిట్టల్ తెలిపారు. హెయిర్ స్టైల్ నుంచి స్కిన్ టోన్ వరకు ప్రతివిషయంలో ఎంఎస్ శ్రీపతిసార్ చాలా కేర్ తీసుకున్నారని, మా మేకప్ బృందానికి కూడ నేను థాంక్స్ చెప్పాలన్నారు. చాలా ఓపిగ్గా రెండు,మూడు గంటలు మేకప్ చేశారని అన్నారు.. ముత్తయ్య మురళీధరన్ బాడీ లాంగ్వేజ్, ఆయన బౌలింగ్ స్టైల్ పట్టు కోవటం కోసం ఇంటర్‌నెట్‌లో అందుబాటులో ఉన్న వీడియోలు చూసినట్టు తెలిపారు. ఆన్‌లైన్‌లో మురళీధరన్ గారి వీడియోలు ఎన్ని అయితే ఉన్నాయో అన్నీచూశానన్నారు. ఒక బౌలింగ్ కోచ్ ఉన్నారని, ఆయన దగ్గర కొన్ని రోజుల శిక్షణ తీసుకున్నానని తెలిపారు. 800 స్టార్ట్ చేయటానికి ముందు నేను వేరే సినిమా చేస్తున్నానని, ఆ షూటింగ్అయ్యాక ప్రతిరోజూ రెండు మూడు గంటలు బౌలింగ్ ప్రాక్టీస్ చేశాన న్నారు.. కొన్నాళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ కావటంతో నా ఎల్బోకూడ కొంచెం ఆయనలా ఉంటుందని అని మిట్టల్ వివరించారు.

**కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి జంటగా నటించిన మచ్ అవైటెడ్ మూవీ రూల్స్‌రంజన్.. సుప్రసిద్ధ నిర్మాత ఏఎం రత్నం తనయుడు రత్నం కృష్ణ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. స్టార్‌లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై మురళీకృష్ణవేమూరి, దివ్యాంగ్ లావానియా నిర్మించారు. పూర్తి వినోదాత్మకంగా రూపొందిన ఈసినిమా అక్టోబర్ 6న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో గురువారం దర్శకుడు రత్నం కృష్ణ మీడియాతో మాట్లాడారు.**



## ఆద్యంతం వినోదాత్మకం

**దర్శకుడిగా మీరు ఇంతింత గ్యాప్‌తో తక్కువ సినిమాలు చేయటానికి కారణం?**
నేను తీసిన సినిమాలకు దర్శకుడిగా మంచిపేరే వచ్చింది.. కానీ వాళ్ల నాన్నకే సొంతంగా పెద్ద ప్రొడక్షన్స్ హౌస్ ఉంది.. ఇతను బయట వాళ్లకి సినిమాలుచేస్తాడా? అని మిగతావాళ్లు అనుకోవటం వల్ల నాకు పెద్దగా అవకాశాలు రాలేదు.. కొందరు హీరోలకు కథలు విన్పించినా కూడ మీ ఓన్ ప్రొడక్షన్ హౌస్‌లో అయితే చేద్దాం అనేవాళ్లు... అలాగే మధ్య లో నాన్నగారు నిర్మించిన పలుసినిమాల ప్రొడక్షన్ బాధ్య తలు చూసుకున్నాను.. ఇలా పలు కారణాల వల్ల దర్శకుడిగా ఎక్కువ సినిమాలు చేయలేకపోయాను.

**ఆక్సిజన్ సినిమా మిస్ ఫైర్ అవటానికి కారణం?**
ఆక్సిజన్ మంచి సినిమా..ఆలస్యంగా అప్పటికపుడు విడుదల చేయటం వల్ల తెలుగు ప్రేక్షకులకు కావాల్సినంత చేరువకాలేదు.. అయితే తెలుగు సినిమా అయినప్పటికీ విడుదల రోజు చెన్నై నుంచి దాదాపు 50 ఫోన్లు వచ్చాయి.. సినిమా బాగుందని ఆ తర్వాత తమిళ్‌లో డబ్‌చేసి విడుదల చేస్తే మంచి స్పందన వచ్చింది.. వాళ్లకి గోపీచంద్ గురించి, ఆయన ఇమేజ్ గురించి తెలీదు.. కథని కథలాగా చూశారు.. వాళ్లకి నచ్చింది.. తెలుగులోకూడ తర్వాత టీవీలోల చూసి ఆక్సిజన్ సినిమా బాగుంది అంటూ ఎందరోఫోన్లు చేసి చెప్పారు.

**రూల్స్‌రంజన్‌కి కామెడీ జానర్‌ను ఎంచుకోవటాఇకి కారణం?**
ఆక్సిజనన సినిమానే కారణం... ఆసినిమాప్రివ్యూ వేసినపుడు మీడియా పర్సన్స్ అందులోఉన్న కామెడీ సన్నివేశాలకు నవ్వుకున్నారు. .కానీ సీరియస్ సన్నివేశాలను పట్టించుకోవటం లేదు.. ఎంటర్టైన్‌మెంట్ సెల్లింగ్ పాయింట్ అని అపుడే అర్థమైంది.. ప్రేక్షకులు కూడ వినోదమే కోరుకుంటున్నారు.. అందుకే ఇపుడు రూల్స్ రంజన్‌తోఅవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ చేశాను.. సినిమా ఆద్యంతం వినోదభరితంగా హాయిగా నవ్వుకునేలా ఉంటుంది.

**మీ నాన్నగారు సినిమా చూశారా?**
రఫ్ కట్ చూశారు.. అంతకంటే ముందే కిరణ్ ఫ్రెండ్స్, నా ఫ్రెండ్స్ అందరం కలిసి రష్ వెర్షన్ చూశాం.. రష్ వెర్షన్ అయినప్పటికీ ఫ్రెండ్స్ అంతా సినిమాచూస్తూ నవ్వుతూనే ఉన్నారు. అందరికీ సినిమా నచ్చింది..



# ‘భగవంత్ కేసరి’ ట్రైలర్ విశేషాలు

రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న కొద్దీ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ భగవంత్ కేసరి మేకర్స్ ప్రమోషన్స్‌తో జోరు పెంచారు. టీజర్ నుంచి పాటల వరకు సినిమా ప్రమోషన్ ఎలిమెంట్స్ మ్యాసివ్ బజ్ సృష్టింనచాయి.. ఇపుడు సినిమా ట్రైలర్‌కు సమయం ఆసన్నమైంది.. అక్టోబర్ 8న ఈచిత్రం ట్రైలర్ విడుదల కానుంది.. ఈమేరకు పోస్టర్ ద్వారా మేకర్స్ తెలిపారు.. పోస్టర్‌లో బాలకృష్ణ చేతిలో కర్రతో కూర్చున్న విజువల్ కన్పించింది.. ఆయన ఇంటెన్స్‌లుక్‌గా చూస్తుండగా, ఆయన వెనుక పోలీసు అధికారులునిలబడి ఉన్నారు. మాస్, యాక్షన్ అంశాలతో పాటు, సినిమాలోహృదయానికి హత్తుకునే భావోద్వేగాలు కూడ ఉంటాయి. షైన్ స్క్రీన్స్ పతాకంపై ప్రతిష్టాత్మకంగా రూపొందుతుననన ఈచిత్రంలో బాలకృష్ణను మునుపెన్నడూ చూడని అవతార్‌లో చూపించేందుకు దర్శకుడు అనిల్ రావిపూడి చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. సాహుగారపాటి, హరీష్ పెద్ది ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. కాజల్‌అగర్వాల్ హీరోయిన్‌గా, శ్రీలీల కీలకపాత్రలో కన్పించనున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.దసరాకానుకగా అక్టోబర్ 19న ఈచిత్రం విడుదల కానుంది.

# సంక్రాంతికి ‘సైంధవ్’ రిలీజ్



విక్టరీ వెంకటేష్ ల్యాండ్ మార్క్ 75వ చిత్రం సైంధవ్... శైలేష్ కొలను దర్శక త్వంలో నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. ఈచిత్రం సంక్రాంతికి ప్రేక్షకుల ముందకు రాబో తోంది.. యూనిక్ యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను విడుదల చేయటానికి పండుగ సీజన్ బెస్ట్‌చాయిస్ అయింది.. వచ్చే ఏడా ది జనవరి 13న పండుగకు ఒక రోజు ముందు సైంధవ్ రాబో తోంది.. ఈమేరకు తాజాగా పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులోవెంకటేష్ బేబీ సారాతో కన్పించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో నవా జుదీన్ సిద్ధిక్, ఆర్య, శ్రద్ధా శ్రీనాద్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమి యా, సారా, జయప్రకాష్‌రెడ్డి డిఫరెంట్ పోస్టర్లతోపరిచయం అయ్యారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది..

# ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ మూవీ

మేన్ ఆప్ మాసెస్‌ఎన్టీఆర్, ప్రపంచ వ్యాప్తంగా తిరుగులేని అభిమానాన్ని క్రేజ్‌ను సంపాదించుకున్న హీరోన.. ఆయన హీరోగా ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో సినిమాచేయబోతున్నారు..



ఈమూవీకి సంబంధించిన అధికారిక ప్రకటన విడుదలైంది.. ప్రస్తుతం ఎన్టీఆర్ దేవర మూవీ షూటింగ్ పనిలో బిజీగా ఉన్నారు.. శరవేగంగా చిత్రీకరణ జరుగుతోంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కబోతున్న భారీ బడ్జెట్‌మూవీ ఇది.. ఏప్రిల్ 2024 నుంచి ప్రారంభం కానుంది.. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని రూపొందిం చనున్నాయి.

# ‘మ్యాడ్’ చిత్రం మ్యాడ్ బ్లాక్‌బస్టర్ అవుతుంది: దుల్కర్ సల్మాన్

ప్రముఖ నిర్మాత సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) కుమార్తె హారిక సూర్యదేవర నిర్మాతగా పరిచయం అవుతున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ మ్యాడ్.. సూర్యదేవర నాగవంశీ సమర్పిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌పై సాయి సౌజన్య నిర్మాతగా వ్యవహరి స్తున్నారు.. ఈచిత్రంతో కళ్యాణ్ శంకర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ వినోదాత్మ చిత్రంలో సంగీత్ శోభన్, నార్నే నితిన్, శ్రీగౌరీ ప్రియారెడ్డి అవంతిక సనీల్‌కుమార్ , గోపికా ఉద్యాన్ ప్రధాన పాత్రలు పోషించారు.. ఈ సినిమా అక్టోబర్6న థియేటర్లలోవిడుదల కానుంది. .ఈనేపథ్యంలో




ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. దుల్కర్ సల్మాన్, సిద్ధు జొన్నగలడ్డ, శ్రీలీల, దర్శకుడు వెంకీ అట్లూరి, దర్శకుడు అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.. దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ, ఈచిత్రం ట్రైలర్ నిజంగానే మ్యాడ్‌గా, చాలా ఫన్నీగా ఉందన్నారు. నటీనటులు ఎవర కొత్తవాళ్లలాగా లేరన్నారు. చాలా బాగా చేశారన్నారు. బీమ్స్ సంగీతం బాగుందన్నారు.. ఈసినిమా మ్యాడ్ బ్లాక్ బస్టర్ అవుతుందని ఆశిస్తున్నానని తెలిపారు. సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, సితార సినిమా అంటే నా సినిమా లాంటిదన్నారు.. కళ్యాణ్‌నుచూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు.. నితిన్ రామ, సంగీత్, గౌరీ ,అవంతిక గోషిక, అందరూ సితార బ్యానర్‌నిర్మించిన సినిమాలో భాగం కావటం లక్కీ అన్నారు. శ్రీలీల మాట్లాడుతూ, ఈ వెంట్‌కు రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. చిత్ర దర్శకుడు కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ,ముందుగా చినబాబుగారికి థాంక్స్ అన్నారు. ఒక చిన్న సినిమా ఐడియా చెబుదామా వద్దా అనే డౌట్‌తో మీ దగ్గరకు వచ్చానని, కానీ కథ వినగానే మీరు సినిమా చేయటానికి అంగీకరించినందుకు థాంక్స్ అన్నారు. వంశీ అన్న ఎపుడూ వెనకఉండి ప్రోత్సహిస్తూ ఉంటారన్నారు. మాతోపాటే హారికగారు నిర్మాతగా పరిచయం అవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు అనుదీప్, వెంకీ అట్లూరి,సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ తదితరులు మాట్లాడారు.










# అజహరుద్దీన్‌పై అనర్హత వేటు

## హెచ్‌సిఏ ఎన్నికల్లో పోటీ చేయకుండా కమిటీ నిర్ణయం

**హైదరాబాద్,అక్టోబరు 5,ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) ఎన్నికల్లో పోటీ చేయకుండా మహ్మద్ అజరుద్దీన్‌పై అనర్హత వేటుపడింది. జస్టిస్ లావు నాగేశ్వర్ రావు కమిటీ ఈనిర్ణయం తీసుకుంది.. గతంలో ఏకకాలంలో హెచ్‌సిఏ, డెక్కన్ బ్లూస్ కన్లబ్ అధ్యక్షుడిగా అజహరుద్దీన్ వ్యవరహించారు. హెచ్‌సిఏ అధ్యక్షుడిగా ఉండి నిబంధనలు ఉల్లంఘించినందుకు కమిటీ ఈఅనర్హత వేటు వేసింది. ఈమేరకు హెచ్‌సిఏ ఓటరు జాబితా నుంచి అజహరుద్దీన్ పేరును తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగాఅజహరుద్దీన్ ,ఇతర కార్యవర్గ సభ్యుల మధ్య విభేదాల నేపథ్యంలో హెచ్‌సిఏకు సంబంధించి పలు కేసులు కోర్టుల్లో ఉన్న విషయం తెలిసిందే. దీనిపై పలుమార్లు



విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు .ఈగందరగోళాన్ని తొలగించేందుకు ఎన్నికలు నిర్వహించడమే సరైన మార్గమమని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈనేపథ్యంలోనే నోటిఫికేషన్ జారీ చేసినట్లు సమాచారం. గతేడాది ఆగస్టు 22న హెచ్‌సిఏ పర్యవేక్షణ కోసం జస్టిస్ కక్రూ నేతృత్వంలో కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేయగా ..ఆకమిటీ సభ్యుల్లోనూ విభేదాలు తలెత్తాయి. దీంతో ఆకమిటీని రద్దు చేసిన సుప్రీంకోర్టు ..హెచ్‌సిఏ రోజువారీ కార్యకలాపాల నిర్వాహణ, ఎన్నికల పర్యవేక్షణ బాధ్యతలను ..మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వర్‌రావుకు అప్పగించింది.

**అక్టోబర్ 20న ఎన్నికలు ..**

కాగా హెచ్‌సిఏ ఎన్నికలకు గత నెల 30న నోటిఫికేషన్ విడుదదలైంది. హెచ్‌సిఏ ఎన్నికల అధికారి విఎస్ సంపత్ నోటిఫికేషన్ జారీ చేశారు. హెచ్ సిఏ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి,సహాయ కార్యదర్శి,కోశాధికారి,ఈసీ పోస్టులకు అక్టోబర్ 11 నుంచి 13వరకు నామినేషన్ల స్వీకరించనున్నారు. 14న నామినేషన్లను పరిశీలన, 16వ తేదీలోపు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించారు. 20న పోలింగ్ నిర్వహించి అదేరోజు సాయంత్రం ఫలితాలు వెల్లడించనున్నారు.




# వరల్డ్‌కప్‌లో బోణీ కొట్టిన న్యూజిలాండ్

## డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌పై అదిరిపోయే విక్టరీ

## 9 వికెట్ల తేడాతో ఘనవిజయం..

## సెంచరీలతో అదరగొట్టిన డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర

**అహ్మదాబాద్:** వన్డేప్రపంచకప్ ప్రారంభ మ్యాచ్‌లో న్యూజిలాండ్ దుమ్మురేపింది. ఢిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌పై అదిరిపోయే విక్టరీ సొంతం చేసుకుంది. అహ్మదాబాద్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 9వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 283 పరుగుల లక్ష్యాన్ని కేవలం ఒక్కవికెట్ మాత్రమే కోల్పోయి 36.2 ఓవర్లలోనే లక్ష్యం ఛేదించింది. ఓపెనర్ డెవాన్ కాన్వే భారీ సెంచరీ చేశాడు. 121 బాల్స్‌లో 19ఫోర్లు 3సిక్సర్లతో 152 పరుగులు సాదించాడు. మరో ఓపెనర్ విల్ యంగ్ డకౌన్ అయినా ..రచిన్ రవీంద్ర కూడా సెంచరీతో తనసత్తా చాటడంతో న్యూజిలాండ్ స్కోర్ వేగంగా పరుగుల తీసింది. రచిన్ రవీంద్ర 96బాల్స్‌లో 11ఫోర్లు ,5సిక్సర్లతో 123 పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లు దారుణంగా విఫలమయ్యారు. శామ్ కరణ్ ఒక్కడే వికెట్ సాధించాడు. క్రిస్ వోక్స్, మార్క్‌వుడ్ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. అంతకుముందు టాస్‌గెలిచిన న్యూజిలాండ్ ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 282 పరుగులు చేసింది. జో రూట్ పరిణితి చెందిన ఇన్నింగ్స్ ఆడాడు. 86 బాల్స్‌లో 4ఫోర్లు, ఒక సిక్సర్‌తో 77 పరుగులు చేశాడు. అయితే మిగతావాళ్లంతా నిలకడగా ఆడలేకపోయారు. న్యూజిలాండ్ బౌలర్లు సమిష్టిగా రాణించారు. మ్యాట్ హెన్రీ 3వికెట్లు, మిచెల్ శాంట్నర్ 2వికెట్లతో ఇంగ్లండ్ పరుగులు ప్రవాహాన్ని అడ్డుకున్నాడు.

# ఆసియా క్రీడల్లో అదరగొట్టిన భారత్ ఆర్చర్లు

## స్వర్ణ పతకం సాధించిన మహిళలు, పురుషుల జట్లు

## స్క్వాష్ మిక్స్‌డ్ డబుల్స్‌లో దీపిక పల్లికట్ జంటకు పసిడి

## పురుషుల సింగిల్స్‌లో సౌరభ్ ఘోషల్‌కు రజతం

**హాంగ్‌జౌ:** ఆసియా క్రీడలోన్ల భారత అర్చర్లు అదరగొడుతున్నారు. గురువారం ఉదయం జరిగిన మహిళల కాంపౌండ్ అర్చరీ టీం విభాగంలో భారత అర్చర్లు జ్యోతి వెన్నం, అదితి స్వామి, పర్ణీత్ కౌర్ బృందం స్వర్ణ పతకం గెలుచుకోగా.. ఇదే విభాగానికి చెందిన పురుషుల టీమ్ కూడా పసిడి పతకం సాధించింది. ప్రవీణ్ బజాస్ ,అభిషేక్ వర్మ ప్రథమేస్ సమాధాన్, జావ్‌కర్ బృందం దక్షిణ కొరియా జట్టుని 235-230 తేడాతో ఓడించడంతో భారత్ ఖాతాలో 21స్వర్ణ పతకం చేరింది. అంతకుముందు జరిగిన సెమీస్‌లో భారత బృందం చైనీస్ తైపీ జట్టుపై 234-224 తేడాతో గెలుపొంది ఫైనల్‌కు చేరింది. సీనియర్ స్క్వాస్ ప్లేయర్ సైరబ్ ఘోషల్ పురుషుల సింగిల్స్‌లో రజత పతకం సాధించాడు. 37ఏళ్ల సౌరబ్ ,తర్వాత పట్టుతప్పి వరుసగా మూడు గేముల్లో ఓటమిపాలై రజతంతో సరిపెట్టుకున్నాడు. స్క్వాష్ మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్స్‌లో హరీందర్‌పాల్,దీపిక పల్లికల్ జంట మలేషియాపై 11-10, 11-10, తేడాతో గెలిచి పసిడి పతకాన్ని అందుకుంది.

**రెజ్లింగ్‌లో వరో కాంస్యం..**

రెజ్లింగ్‌లో భారత్ మరోకాంస్య పతకం చేరింది. మహిళల 53కిలోల విభాగంలో 19 ఏళ్ల అంతిమ్ పాంగల్



సంచలన విజయం సాధించింది. ఒలింపిక్ మెడలిస్ట్ అయిన బ్యాట్ -ఓచిర్ బోలోర్టుయా (మంగోలియా )ను 3-1 తేడాతో ఉడిచింది. ఈ ఆసియా క్రీడలోన్ల మహిళల రెజ్లింగ్‌లో భారత్‌కి ఇదే తొలిపతకం కావడం విశేషం. మరో కాంస్య పతక పోరులో భారత్‌కు నిరాశే ఎదురైంది. మహిళల 50కేజీల విభాగంలో పుజా గెహ్లోట్ 2-9 తేడాతో అక్టెంగే కెయునిమ్జేవా (ఉజ్బెకిస్తాన్ )చేతిలో ఓటమిపాలైంది. పురుషుల రెజ్లింగ్ కాంస్య పతక పోరులో నవీన్ కూడా పరాజయం పాలయ్యాడు. గ్రీకో రోమన్ (జీఆర్ 130 కేజీలు) విభాగంలో కిమ్ మిన్‌సోక్ (దక్షిణకొరియా )చేతిలో 1-5 తేడాతో ఓటమి చవిచూశాడు.

**సెమీస్‌లో భారత్,పాక్**

భారత మహిళల హాకీ జట్టు సెమీస్‌లో చైనా చేతిలో ఓటమి పాలైంది. భారత్ 0-4 తేడాతో ఘోర పరాజం చవిచూసింది. ఇక మనజట్టు అక్టోబర్ 7న జరిగే కాంస్య పతక పోరులో జపాన్ లేదా దక్షిణ కొరియాతో తలపడనుంది. మరోవైపు పురుషుల కబడ్డీ జట్టు జైత్రయాత్ర కొనసాగుతుంది. గ్రూప్‌దశలోని నాలుగు మ్యాచ్‌లలో విజయం సాధించి సెమీస్‌కు దూసుకెళ్ళింది. జపాన్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో భారత్ 56-30 తేడాతో విజయం సాధించింది. శుక్రవారం సెమీఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది.

# ప్రపంచకప్ వన్డే మ్యాచ్‌లకు పటిష్ట భద్రత : సిపి డిఎస్ చౌహాన్



ఉప్పల్ స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న సిపి డిఎస్ చౌహాన్, ఇతర అధికారులు

**హైదరాబాద్ (ఉప్పల్), అక్టోబరు 5 ప్రభాతవార్త:** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే ఐసిసి ప్రపంచకప్ -2023 క్రికెట్ మ్యాచ్‌లకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి చౌహాన్ మాట్లాడుతూ ఉప్పల్ స్టేడియంలో ఈనెల6వ తేది నుంచి పదో తేది వరకు క్రికెట్ క్రీడలు జరుగుతున్నాయని, స్టేడియంలో సుమారు 39వేల కెపాసిటి ఉందని తెలిపారు. అందుకు అనుగుణంగా 1200 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మ్యాచ్‌లు సజావుగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, ప్రేక్షకుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. స్థానిక పోలీసులతోపాటు, ట్రాఫిక్, టిఎస్ఎస్‌పి, ఎఆర్ పోర్స్, ఎస్‌ఓటి, సిసిఎస్, షీటీమ్, మౌంటెడ్ పోలీసులు బందోబస్తులో ఉంటారని తెలిపారు. వీరితో పాటు ఫైర్‌సేఫ్టీ, ఇతర అధికారులు కూడా ఉంటారని తెలిపారు. స్టేడియం చుట్టూ ప్రక్కల వాహన తనిఖీ కేంద్రాలు ఉంటాయని, పార్కింగ్ స్థలాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ నుంచి నిఘా ఉంటుందని, స్టేడియంలో ప్రతి ఒక్కరిని గమనిస్తామని తెలిపారు.బిడి టీమ్‌ల సహాయంతో గస్తీ ఉంటుందని, తణక్షమే స్పందించేందుకు కమ్యూనికేషన్ సదుపాయం ఉందన్నారు. స్టేడియం ఎంట్రీ పాయింట్‌ల వద్ద ప్రత్యేకంగా తనిఖీలు చేస్తామని, అసాంఘిక శక్తుల కదలికలు గమనిస్తామని తెలిపారు.ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారిపై నిఘా ఉంచుతామని, మధ్యాహ్నం 12 గంటల నుంచే ప్రేక్షకులకు స్టేడియంలోకి అనుమతిస్తామని తెలిపారు. క్రికెట్ స్టేడియంలోకి ల్యాప్‌టాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిల్స్, కెమెరాలు, సిగరేట్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు,అగ్గిపెట్టెలు, లైటర్లు, పదునైన వస్తువులు, ప్లాస్టిక్ వస్తువులు, బైనాక్యులర్లు, నాణేలు, పెన్నులు, బ్యాటరీలు, హెల్మెట్లు పరిమళ ద్రవ్యాలు, తినుబండరాలు అనుమతి లేదని తెలిపారు. సెల్‌ఫోన్‌లు మాత్రమే అనుమతి ఇస్తామని, ప్రేక్షకులు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. స్టేడియంలో ఉచితంగా మంచినీరు అందిస్తారని, తినుబండరాలు అధిక రేట్లకు విక్రయించకుండా నిఘా పెట్టినట్లు తెలిపారు. విక్రయదారులు కూడా ఎక్కడపడితే అక్కడ తిరుగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మ్యాచ్ జరిగే రోజుల్లో భారీ వాహనాలను దారి వాహనాలను దారి మళ్లిస్తామని సిపి చౌహాన్ తెలిపారు. మ్యాచ్ జరిగే రోజుల్లో సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి వరకు భారీ వాహనాలను దారి మళ్లిస్తామని తెలిపారు. ఉప్పల్‌కు వచ్చే అన్ని రహదారుల ప్రయాణికులు ఈనెల 6 నుంచి పదో తేది వరకు పోలీసులు సూచనలు పాటించాలని కోరారు.

# న్యూజైసా టెక్నాలజీస్ లిస్టింగ్ ర్యాలీ

**ముంబై, అక్టోబరు 5:** న్యూజైసా టెక్నాలజీస్ ఐపిఒ గురువారం మార్కెట్లో అడుగు పెట్టింది. ఇష్యూ ధర కంటే 51శాతం అధిక ప్రీమియం రేటు రూ.71 వద్ద లిస్టింగ్ జరిగింది. కంపెనీ ఐపిఒ కోసం షేర్ ప్రైస్ బ్యాండ్ రూ.44-47గా నిర్ణయించిన సంగతి విదితమే. కంపెనీ ఐపిఒ కోసం లాట్ పరిమాణం 3వేలు ఈక్విటీ షేర్లను విక్రయించింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కంపెనీ ఐపిఒను సెప్టెంబరు 25 నుంచి సెప్టెంబరు 27 వరకు గతంలో తెరచి ఉంచింది. విశేష్ హండా, ముకుంద్ రాఘవేంద్ర కంపెనీకి ప్రమోటర్లుగా ఉన్నారు. సెప్టెంబరు 16, 2023 నాటికి ప్రమోటర్లు సమిష్టిగా 1,78,56,000 ఈక్విటీ షేర్లను కలిగి ఉన్నారు. ఇది కంపెనీ పోస్ట్-ఇష్యూ సబ్‌స్క్రైబ్డ్, బ్రాండింగ్ వంటి వ్యాపార అవసరాలతో పాటు కార్పొరేట్ ఖర్చులు, వర్కింగ్ కేపిటల్ అవసరాల కోసం




వినియోగించాలని నిర్ణయించింది. 2020లో ప్రారంభించబడిన కంపెనీ రిఫర్బిష్డ్ ఎలక్ట్రానిక్ పరికరాల విక్రయ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఈ కంపెనీ ల్యాప్‌టాప్‌లు, డెస్క్‌టాప్‌లు, పెరిఫెరల్స్ వంటి ఉపయోగించిన గాడ్జెట్‌లను సేకరించి, వాటిని పునరుద్ధరించి, తుది వినియోగ కస్టమర్ల వ్యాపారాలు లేదా రిటైల్‌కు నేరుగా విక్రయిస్తుంది. ఐటి ఉత్పత్తుల ప్రత్యక్ష విక్రయాలలో నిమగ్నమై ఉంది. న్యూజైసా టెక్నాలజీస్ ఇ-కామర్స్, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా విద్యార్థులు, గృహ వినియోగదారులు, ఎస్ఎంఇలు, పని చేసే నిపుణులతో కూడిన పాన్ ఇండియా కస్టమర్ బేస్‌ను కలిగి ఉంది.

# తొమ్మిదేళ్ల గరిష్టానికి సేవల రంగం వృద్ధి

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** ఈ యేడాది సెప్టెంబర్‌లో భారత సేవల రంగ కార్యకలాపాలు పుంజుకున్నాయి. కొత్త వ్యాపారంలో సానుకూల డిమాండ్, ఉత్పత్తి కారణంగా సేవల రంగ వృద్ధి గత నెలలో




61 పాయింట్లతో తొమ్మిదేళ్ల గరిష్టానికి చేరాయి. గురువారం విడుదలైన గణాంకాల ప్రకారం, అంతకుముందు ఆగస్టులో ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ సూచి 60.1 పాయింట్లుగా ఉన్న విషయం విదితమే. గతేడాది సెప్టెంబర్‌లో సేవల పిఎంఐ 56.7 పాయింట్లు నమోదైంది. ద్రవ్యోల్బణ ఒత్తిడి పెరిగినప్పటికీ, సేవల రంగంలో కార్యకలాపాలు మెరుగ్గా కొనసాగుతున్నాయి. డిమాండ్ బలంగా కొనసాగడం, కొత్త వ్యాపారం 13 యేళ్లలోనే అత్యంత మెరుగ్గా ఉండడంతో భారత సేవా రంగం పెరిగింది. దేశీయంగానే కాకుండా విదేశీ డిమాండ్ సానుకూలంగా ఉందని ఎస్అండ్‌పి గ్లోబల్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా అన్నారు. రానున్న సంవత్సరాల్లో సేవా రంగ వ్యాపారం ఆశాజనకంగా ఉంది. వ్యాపారం మెరుగుపడడం ద్వారా ఉద్యోగాల కల్పన నిలకడగా ఉంటుందని డి లిమా పేర్కొన్నారు.

# ఏఐ ఎతిహాడ్ పేమెంట్స్‌తో ఎన్‌పిసిఐ డీల్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ) అనుబంధ సంస్థ అయిన ఎన్‌పిసిఐఇంటర్నేషనల్ పేమెంట్స్, ఏఐఎతిహాడ్ పేమెంట్స్ తో ఒప్పందం చేసుకోనుంది. కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఆధ్వర్యంలోని బృందం ఈ నెల 5,6 తేదీల్లో అబుదాబిలో పర్యటించనుంది. ఈ సందర్భంగా ఈ ఒప్పందంపై ఇరువైపులా సంతకాలు చేయనున్నారు. ఈ ఒప్పందంతో సీమాంతర చెల్లింపులకు వీలు కలుగనుంది. పెట్టుబడులకు సంబంధించిన భారత్- యుఎఇ 11వ అత్యున్నత స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశానికి మంత్రి పీయూష్ గోయల్ సహాధ్యక్షత వహించనున్నారు. అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ ఎండి షేక్ హమీద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ కూడా సహాధ్యక్షత వహిస్తారు. ముబ దాలా ఎండి, సిఇఒ ఖల్దూన్ అల్ ముబారక్‌తో మంత్రి గోయల్ ద్వైపాక్షిక చర్చలు నిర్వహించనున్నారు. యుఎఇ ఇండియా బిజినెస్ కౌన్సిల్, ఇరు దేశాలకు చెందిన వ్యాపార వేత్తల తోనూ సమావేశం కానున్నారు. ఇరు దేశాల్లో మరో దేశం పెట్టుబడులకు సంబంధించి ఎదురయ్యే సవాళ్లు, ఇతర అంశాలపై రెండు దేశాలు చర్చించనున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఇప్పటి వరకు జాయింట్ టాస్క్‌ఫోర్స్ రూపంలో సాధించిన మంత్రి పీయూష్ గోయల్ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ద్వైపాక్షిక వాణిజ్యం ప్రోత్సాహానికి వీలుగా రెండు దేశాల మధ్య 2013లో జాయింట్ టార్క్‌ఫోర్స్ ఏర్పాటు కావడం విశేషం.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, అక్టోబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాలకు బ్రేక్ పడింది. గురువారం లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ చివరికి 406 పాయింట్లు పుంజుకొని 65,632 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 108 పాయింట్లు పెరిగి 19,544 పాయింట్ల వద్ద నిలిచింది. రెండు రోజుల నష్టాల పరంపరను అధిగమించిన నిఫ్టీ 19,550పైన స్థిరపడింది. ఆటో, బ్యాంకు, ఐటి కేపిటల్ గూడ్స్ లాభపడగా, ఫార్మా, పవర్, పిఎస్‌యు బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాలు కనిపించాయి. నిఫ్టీలో బజాజ్ ఆటో, లార్సెన్ అండ్ టూబ్రో, టైటాన్ కంపెనీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టిసిఎస్ వంటి షేర్లు టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హిండాల్కో, సిప్లా,



ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియడంతో, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.6శాతం పెరిగింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.25 వద్ద నిలిచింది.

# ఎల్ఐసికి రూ.84 కోట్ల పెనాల్టీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** ఎల్ఐసి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఇండియా ద్వారా కోట్లాది మంది బీమా పాలసీలను పొందుతుంటారు. ప్రజల కోసం ఈ ఎల్ఐసి కంపెనీ రకరకాల పాలసీలను రూపొందిస్తోంది. ఈ నేపథ్యంలో ఆదాయపు పన్ను శాఖ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) కి షాకిచ్చింది. పన్నుకు సంబంధించిన నోటీసులు జారీచేసింది. ఇది మూడు అసెస్‌మెంట్ సంవత్సరాలలో లైఫ్ ఇనూరెన్స్ కార్పొరేషన్ చెల్లించని పన్ను మొత్తం గత వారం ఐటి నోటీసు అమల్లోకి వచ్చింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఎల్ఐసి కోర్టును ఆశ్రయించాలని నిర్ణయించింది. ఎల్ఐసి రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. 2012-13, 2018-19, అలాగే 2019-20 అసెస్‌మెంట్ సంవత్సరాలలో పన్ను చెల్లించనందుకు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఇండియా (ఎల్ఐసి)కి జరిమానా విధించబడింది. 2012-13 అసెస్‌మెంట్ సంవత్సరానికి, అంటే 2011-12 ఆర్థిక సంవత్సరంలో రూ.12.61 కోట్ల జరిమానా విధించారు.



2018-19 అసెస్‌మెంట్ సంవత్సరానికి రూ.3382 కోట్లు, 2019-20 ఆర్థిక సంవత్సరానికి రూ.37.58 కోట్ల జరిమానా విధించబడింది. ఐటి చట్టం 1961లోని సెక్షన్ 271(1)(సి), 270 ఏ నిబంధనలను ఎల్ఐసి ఉల్లంఘించిందని, జరిమానా విధించినట్లు సెప్టెంబరు 29న దాఖలు చేసిన నోటీసులో ఆదాయపు పన్ను శాఖ పేర్కొంది.

# లండన్ ఆధారిత రెస్టారెంట్ చైన్‌తో రిలయన్స్ జత

**ముంబై, అక్టోబరు 5:** దేశంలో ఈస్తటిక్ కేఫ్‌లు, స్వదేశీ కాఫీ చెయిన్‌లకు డిమాండ్ పెరుగుతున్న వేళ, రిలయన్స్ (బ్రాండ్స్) ఇప్పుడు భారతదేశానికి లండన్ ఆధారిత రెస్టారెంట్ చైన్‌తో జతకట్టింది. 'మోస్ట్ ఇన్‌స్టాగ్రామబుల్ కేఫ్స్' తీసుకొచ్చేందుకు భారీ కసరత్తును మొదలు పెట్టింది. రిలయన్స్ బ్రాండ్ లండన్‌కు చెందిన ఇఎల్అండ్ఎన్ కేఫ్ చైన్‌ను ఇండియాలో ప్రారంభించాలని నిర్ణయించినట్లు ఈ యేడాది జరిగిన త్రైమాసిక సమావేశంలో వెల్లడించింది. ఇఎల్అండ్ఎన్ కేఫ్స్ యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్న ప్రత్యేకమైన ఆహార పానీయాల రిటైల్ బ్రాండ్ ఇప్పటికే ఇది ప్రపంచవ్యాప్తంగా ఫ్రాన్స్, ఇటలీ, లండన్, సౌదీ అరేబియా, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాల్లో తన మార్కెట్‌ను విస్తరించింది. ప్రపంచవ్యాప్తంగా 27కిపైగా సంస్థలను కలిగి ఉంది. ఇఎల్అండ్ఎన్ ఫ్రెంచ్, అరేబియన్-నేపథ్య ఇంటీరియర్స్, యూత్-సెంట్రిక్ వాతావరణంతో అత్యంత సుందరమైన, సౌందర్య కేఫ్‌లను కలిగి ఉన్న బ్రాండ్‌గా గుర్తింపును కలిగి ఉంది. దీనికి ముందు రిలయన్స్ రిటైల్ ప్రముఖ యుకే శాండ్‌విచ్అండ్ కాఫీ చైన్ ప్రెట్ ఎ మాంగర్‌తో జతకట్టింది. దేశంలో తొలి అవుట్‌లెట్‌ను ముంబైలో ప్రారంభించింది. అంబానీల కొత్త కాఫీ చెయిన్ టాటా గ్రూప్‌కు చెందిన స్టార్‌బక్స్‌కు గట్టి పోటీనిస్తుంది. 2024 తొలి నెలల్లో ముఖేష్ అంబానీ దేశంలో మొదటి ఇఎల్అండ్ఎన్ కేఫ్ ప్రారంభం కావొచ్చని తెలుస్తోంది.




# వాణిజ్యం

## జిందాల్ చేతికి ఎంజి మోటార్స్

**ముంబై, అక్టోబరు 5:** దేశీయ కంపెనీలు ప్రస్తుతం ఆటో రంగంలో సంచలనాలకు తెరతీస్తున్నాయి. ప్రపంచ స్థాయి కంపెనీలను చేజిక్కించుకుంటూ ముందుకు సాగుతున్నాయి. తాజాగా జెఎస్ డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్, షాంఘైకి చెందిన సేక్ మోటార్ కార్ప్ మధ్య నెలల తరబడి చర్చలు ముగిశాయి. ఈ క్రమంలో ఎండి మోటార్ ఇండియాను నడిపేందుకు ఒక మహా కూటమి కోసం నిబంధనలను ఖరారు చేసుకున్నాయి. దీపావళి నాటికి దీనిపై అధికారికంగా కంపెనీ వర్గాలు ప్రకటన చేసే అవకాశం ఉంది. కాగా ఈ డీల్ కారణంగా ఎంజి మోటార్ ఇండియా విలువ ఒక బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని తెలుస్తోంది. కొత్తగా ఏర్పడిన కూటమి జనవరి 2024 నాటికి ఎలక్ట్రిక్ కార్లను విడుదల చేస్తుంది. ఈ ఒప్పందం అనేక దశల్లో అమలు చేయబడుతుందని, దీని ముగింపులో ఎంజి మోటార్ చైనా కంపెనీగా నిలిచిపోతుందని పేర్కొంది. మొదటిదశలో జిందాల్ కంపెనీ 32-35శాతం వాటాలను కలిగి ఉండనుంది. అలాగే మెజారిటీ 51 శాతం వాటాలను సేక్ హోల్డ్ చేస్తుంది. మిగిలిన వాటాలను భారతీయ ఆర్థిక సంస్థ కలిగి ఉండనుందని తెలిసింది. ఇదే క్రమంలో ఎంజి భారతీయ డీలర్లు, స్థానిక ఉద్యోగులు 6-7శాతం కలిగి ఉండనున్నారు. దీనికి అనుగుణంగా ఎంజి మోటార్ ఇండియా తన ఐపిఒను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో ప్రారంభించనుంది. దీనిలో సేక్ తన స్టాక్‌ను విక్రయించి చైనా యాజమాన్యాన్ని 38-40శాతానికి తగ్గించింది.

## డీజిల్‌పై రూ.20 పెంచిన షెల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 5:** షెల్ ఇండియా డీజిల్ ధరలను కేవలం వారు వ్యవధిలో లీటరుకు రూ.20 పెంచింది. అయితే ఆధిపత్య ప్రభుత్వ రంగ ఇంధన రిటైలర్లు వరుసగా 18వ నెలలో రేట్లను ఫ్రీజ్ చేశారు. అంతర్జాతీయ చమురు ధరలు బ్యారెల్‌కు యుఎస్‌డి 90కి చేరుకోవడంతో, ప్రపంచంలో రెండో అతిపెద్ద చమురు, గ్యాస్‌కంపెనీ యొక్క భారతదేశ యూనిట్ గత వారం ఇంధన ధరలను లీటరుకు రూ.4 చొప్పున ప్రతిరోజూ పెంచడం ప్రారంభించిందని కంపెనీ డీలర్లు, పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ఫలితంగా షెల్ ఇండియా, దీని 346 పెట్రోల్ పంపులు ఎక్కువగా దక్షిణ మరియు పశ్చిమ రాష్ట్రాల్లో మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం ముంబైలో లీటరు డీజిల్‌ను రూ.130, చెన్నైలో రూ.129గా విక్రయిస్తోంది. షెల్ బంకుల్లో పెట్రోల్ లీటరు రూ.117-118గా ఉంది. అదేవిధంగా ముంబైలోని ప్రభుత్వ రంగ కంపెనీ పెట్రోల్ పంపులలో లీటరు పెట్రోల్ ధర రూ.106.31, చెన్నైలో రూ.102.63లుగా ఉంది. పిఎస్‌యూ పంపుల్లో డీజిల్ ధర ముంబైలో రూ.94.27గా ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14